WWW.VAARTHA.COM
epaper.vaartha.com
fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం
31-12-2024 మంగళవారం
సంపుటి: 30 సంచిక: 333
పేజీలు: 10+4 వెల: 6.50


## అంతరిక్షంలో మరో అద్భుతం



# పిఎస్ఎల్వి-60 సూపర్ సక్సెస్

### కక్ష్యలోకి స్పాడెక్స్ జంట ఉపగ్రహాలు


### రోదసి పరిశోధనలో కొత్త పుంతలు

### ఒకే రాకెట్‌తో నింగిలోకి ఎగిరిన 26 నానో శాటిలైట్లు

### ఇక అమెరికా, రష్యా, చైనా సరసన భారత్

### టార్గెట్, ఛేజర్ ఉపగ్రహాల బరువు 440 కిలోలు

### ఇస్రోలో శాస్త్రవేత్తల సంబరాలు



**శ్రీహరికోట (తడ), డిసెంబరు 30, ప్రభాతవార్త:** అంతరిక్షంలో మరో అద్భుత ఘట్టానికి ఇస్రో శాస్త్ర వేత్తలు శ్రీకారంచుట్టారు. డాకింగ్ పరిశోధనల కోసం రెండు ఉపగ్రహాలను వేర్వేరు కక్ష్యలో ప్రవేశపెట్టారు. ఇవి ఒక్క చోటికి చేరి అనుసంధానం కావడానికి పరిశోధనలు మొదలుపెట్టారు. సోమవారం రాత్రి 10 గంటల 15 సెకన్లకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్ఎల్వి-సి60 రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగికి ఎగిరింది. రాత్రిపూట కావడంతో ఈ ప్రయోగం షార్‌తో పాటు సమీప గ్రామాల్లో కూడా స్పష్టంగా కనిపించింది. వీక్షకుల గ్యాలరీ నుంచి కేరింతలతో రాకెట్ ప్రయోగాన్ని తిలకించారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రతిష్టాత్మకంగా స్పేడెక్స్ మిషన్ ప్రయోగం చేపట్టింది. నింగిలోకి దూసుకెళ్లిన పిఎస్ఎల్వి-సి60 రాకెట్ సుమారు 15 నిమిషాల >>2



### 2025లో ప్రతిష్టాత్మక రాకెట్ ప్రయోగాలు: ఇస్రో చైర్మన్ సోమనాథ్ 5లో

# కొత్తగా 9 ప్రాజెక్టులు



సోమవారం సచివాలయంలో జరిగిన ఎస్ఐపిబి సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

### వాటిద్వారా 1.82 లక్షల కోట్లు పెట్టుబడులు

### 2,63,411 మందికి ఉపాధి అవకాశాలు

### క్లీన్ ఎనర్జీ పాలసీతో క్యూకడుతున్న సంస్థలు

### ఎస్ఐపిబి సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద ఎత్తున వస్తున్న సంస్థలకు భూకేటాయింపులతో సహా మౌలిక వసతులను శరవేగంగా కల్పించాలని, సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు ఒప్పందం ప్రకారం నిర్దిష్ట సమయంలోనే ప్రాజెక్టులు పూర్తయ్యేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి ఇస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలద్వారా మరింతగా పెట్టుబడులను ఆకర్షించాలని సూచించారు. సోమవారం సచివాలయంలో జరిగిన ఎస్ఐపిబి సమావేశంలో రాష్ట్రంలో వివిధ సంస్థలు ఏర్పాటు చేయదలిచిన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. మొత్తం 9 ప్రాజెక్టులు రాష్ట్రానికి కొత్తగా వస్తున్నాయని, వీటి ద్వారా రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులు రావడంతో పాటు రూ. 2,63,411 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**బిపిసిఎల్‌తో సహా ప్రతిష్టాత్మక సంస్థల రాక**

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్) నెల్లూరు జిల్లా రామయ్యపట్నంలో 6 వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో భారీ రిఫైనరీ ఏర్పాటు చేయనుందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీంతో 2,400 మందికి ఉపాధి కలుగనుందని చెప్పారు.

మొత్తం 9 మిలి యన్ మెట్రిక్ టన్నులు సామర్థంతో ఐదు బ్లాకుల్లో రానున్న ఈ ప్రాజెక్టులో టౌన్‌షిప్, లెర్నింగ్ సెంటర్, రిఫైనరీ, పెట్రో కెమికల్స్ యూనిట్స్, క్రూడ్ ఆయిల్ టెర్మినల్, గ్రీన్ హెచ్2, అడ్మిని స్ట్రేషన్ బ్లాకులు నిర్మిస్తారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వచ్చే 20 ఏళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి రూ. 88,747 కోట్ల ఆదాయం రానుందని తెలిపారు. అయితే 2029లోగా మొత్తం ప్రాజెక్టు పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

**టిసిఎస్**

విశాఖ పట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) రూ. 80 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీంతో 2 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. >>2

# అర్జున్ ఒక్కడినే దోషిగా మార్చారు..

### అది సరికాదు.., గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చారు..

### చిరంజీవి ఒక్కరే ముసుగుతో థియేటర్‌కు వెళ్లేవారు

### రేవంత్ చాలా గొప్పనాయకుడు.. అట్టడుగు నుంచి పైకి ఎదిగారు

### - మీడియాతో చిట్‌చాట్‌లో డిప్యూటీ సిఎం పవన్



**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** హీరో అల్లు అర్జున్ వ్యవహారంపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో పవన్ మాట్లాడుతూ.. గోటితో పోయే దానిని గొడ్డలి వరకు తెచ్చారనేది తన అభిప్రాయమన్నారు. రేవంత్ రెడ్డి చాలా గొప్ప నాయకుడని.. కిందనుంచి ఎదిగారన్నారు. వైకాంగ్రెస్ పార్టీ విధానాల తరహాలో అక్కడ వ్యవహరించలేదని తెలిపారు. అక్కడ బెన్‌ఫిట్ షోలు, టిక్కెట్లు ధర పెంపుకు అవకాశం ఇచ్చారన్నారు. ప్రజలు సినిమా హీరోల పట్ల ప్రేమ, ఆదరణ చూపుతారన్నారు. హీరో వస్తున్నారంటే అభిమానులు ఎగబడతారన్నారు. అర్జున్ విషయంలో ముందూ, వెనుక ఏం జరిగిందో తనకు తెలియదన్నారు. కళాకారులకు ఒక పొగడ్త, అవార్డు అనేది వెలకట్టలేమన్నారు. మేము సినిమా థియేటర్‌కు వెళ్లడం ఎప్పుడో మానేశాము.

ఇటువంటి ఘటనల్లో పోలీసులను నేను ఎందుకు తప్పు పట్టను అంటే వారు ముందు భద్రత గురించి ఆలోచన చేస్తారు. విజయనగరంలో నన్ను కూడా ముందు వద్దనే చెప్పారు. చిరంజీవి ముసుగు వేసుకుని ఒక్కరే థియేటర్‌కు వెళ్లేవారు. నేనూ అలాగే వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. ఈ విషయంలో స్టాఫ్ అర్జున్‌కు ముందు చెప్పి ఉండాల్సింది. ఆయన వెళ్లి కూర్చున్నాక.. >>2

### గోదావరి-బనకచర్ల అనుసంధానం పూర్తయితే

# తెలుగుతల్లికి జలహారతి

> కరవును అధిగమించడానికి అదే మార్గం
> మూడేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేస్తాం
> రూ. 80 వేల కోట్లతో నిర్మిస్తున్నాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** నదుల అనుసంధానం పూర్తయితేనే రాయలసీమతో సహా నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో కరువును అధిగమించవచ్చునని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. గోదావరి బనకచర్ల అనుసంధానం పూర్తయితే తెలుగుతల్లికి జలహారతి ఇచ్చినట్లేనని అన్నారు. బనకచర్లకు నీటిని తీసుకెళ్లగలిగితే రిజర్వాయర్ల అనుసంధానం కూడా పూర్తవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన దాదాపు రాష్ట్రమంతా అనుసంధానమై అదనపు ఆయకట్టు వస్తుందని తెలిపారు.. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు.

**ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తే రాష్ట్రానికి ఎంతో ఆదాయం:** మూడు దశల్లో ప్రాజెక్టు పూర్తికి ప్రణాళికలు చేపట్టామని తెలిపారు. పోలవరం నుంచి కృష్ణానదికి గోదావరి వరద నీరు మళ్లించటం మొదటి దశ అన్న సిఎం, రెండో దశలో బొల్లాపల్లి జలాశయం నిర్మించి అక్కడికి నీళ్ల తరలిస్తామని వెల్లడించారు. మూడోదశలో బొల్లాపల్లి నుంచి బనకచర్ల రెగ్యులేటర్‌కు నీటిని మళ్లిస్తామన్నారు. బనకచర్ల రాయలసీమకు గేట్ వే కానుందని తెలిపారు. ఈ బృహత్తర ప్రాజెక్టు ద్వారా రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ప్రయోజనం ఉంటుందన్నారు. దాదాపు 80 వేల కోట్లతో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తే రాష్ట్రానికి ఎంతో ఆదాయం వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ నీళ్ల విషయంలో ఎంతో ముందు చూపుతో వ్యవహరించారు. వెలుగొండను నేనే ప్రారంభించి పూర్తి చేశా. అనంతపురం తలసరి ఆదాయంలో ముందు వరుసకు వచ్చింది. రాయలసీమకు నీరు వస్తే డెల్టాతో పోటీపడుతుంది. కృష్ణానదిలో పైనుంచి నీరురావడం లేదు, పట్టిసీమ వచ్చాక సరైన సమయంలో పంట వేయగలుగుతున్నాం.

గోదావరి, కృష్ణాలో నీళ్లతగ్గినా గోదావరిలో నీరు వస్తోంది. రాష్ట్రంలో కరవును సమర్థంగా ఎదుర్కొంటేతప్ప అభివృద్ధి సాధ్యం కాదు. 2 టీఎంసీల నీటిని బనకచర్లకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకుంటాం. ఓవరాల్‌గా చూస్తే 50 ఏళ్ల సరాసరిలో 3000 టీఎంసీలు గోదావరి నీళ్ల సముద్రంలో కలుస్తున్నాయి. ఈసారి నీళ్ల రిజర్వాయర్‌లకు పంపాం. ఈరోజు టోటల్ రిజర్వాయర్ కెపాసిటీతో ఉంది. సమర్థంగా నదులు అనుసంధానం చేసి రిజర్వాయర్‌లు కట్టుకుంటే నీటి సమస్య పరిష్కారమవుతుంది. ఏపీకి కరవు, తుఫాను వల్ల ఇబ్బందులు ఉన్నాయి. వంశధారనాగావళిగోదావరికృష్ణ వరకూ కలిపే అవకాశం ఉంటుంది. తుంగభద్ర శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రకాశం బ్యారేజి, చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ వస్తే నాగార్జున సాగర్ లెఫ్ట్ మెయిన్ కెనాల్ పూర్తి అవుతుంద్ది అని సీఎం చంద్రబాబు తెలిపారు. సాగర్ నుంచి వెలుగొండ ఆయకట్టును కవర్ చేసి బనకచర్ల నుంచి నల్లమల టన్నెల్ ద్వారా నీరు తీసుకెళ్లవచ్చు. దీనికి నదులు, రిజర్వాయర్‌లు అనుసంధానం చేయొచ్చు. ఈ ప్రాజెక్టువల్ల 80 లక్షల మందికి తాగునీరు, 7.5లక్షలఎకరాలు కొత్త ఆయకట్టు వస్తుంది. అందుకే ఈప్రాజెక్టును తెలుగు >>2



# ఉచిత బస్సు ఉగాది నుంచి!

### మంత్రి రాంప్రసాద్, ఆర్టీసి ఎండి, డిజిపితో చర్చలు జరిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తెచ్చే దిశగా టిడిపి నేతృత్వంలోని జనసేన,బిజెపి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డిజిపి, ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు, ఇతర ఉన్నతాధికారులతో సిఎం చంద్రబాబు ఉచిత బస్సు ప్రయాణంపై కీలకచర్చలు జరిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణం అమలుపై శాఖాపరంగా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని సిఎం అడిగి తెలుసుకున్నారు. ఈ విధానం అమల్లో ఉన్న కర్ణాటక, ఢిల్లీ, తెలంగాణరాష్ట్రాల్లో ఫీల్డ్ విజిట్స్ >>2



# లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి

### -మంత్రి పార్థసారధి

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తిచేశామని, మార్చి నాటికి మరొక 50వేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయటానికి లక్ష్యాలను నిర్దేశించాలని రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార పౌరసంబందాల శాఖ మంత్రి కొలుసు.పార్థసారధి అధికారులను ఆదేశించారు..రాష్ట్రంలో అమలు అవుతున్న గృహనిర్మాణలపై మంత్రి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పూర్తి అయిన లక్ష ఇళ్ల నిర్మాణాలకు త్వరలో ప్రారంభించి లబ్ధిదారులుకు ఇంటి తాళాలు అందించే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని మంత్రి ఆదేశించేరు.రాష్ట్రంలో ఒక జిల్లాలో నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారని, మిగిలిన జిల్లాలలో మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని లబ్ధిదారులకు ఇంటితాళాలు అందిస్తారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించేరు. ఇళ్ళ నిర్మాణాలు జరిగిన కాలనీలకు మౌలిక సదుపాయాలు కలిగించటానికి చర్యలు చేపట్టాలని, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, పంచాయితీ రాజ్, విద్యుత్ తదితర అధికారులతో >>2

### ఫిబ్రవరి 1 నుంచి

# కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు





సోమవారం రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖపై తాడేపల్లి ఐజీ కార్యాలయంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

### ప్రభుత్వం కీలక నిర్ణయం

### కొన్ని ప్రాంతాల్లో భూమి విలువ తగ్గింపు: మంత్రి సత్యప్రసాద్

**విజయవాడ, డిసెంబరు30, ప్రభాతవార్తప్రతినిధి:** చరిత్రలో మొదటిసారిగా కొన్ని ప్రాంతాల్లో భూమి రిజిస్ట్రేషన్ విలువలను తగ్గించబోతున్నామన్న రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పెంపుదల గానీ, తగ్గింపు కానీ ఉండదని స్పష్టం చేశారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో కాకుండా ఇష్టానుసారం రిజిస్ట్రేషన్ విలువలను పెంచిందని.. వాటన్నింటినీ సరి చేస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖపై తాడేపల్లి ఐజీ కార్యాలయంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాహితపాలన కొనసాగుతుందని తెలిపారు. లక్ష 82 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టామని చెప్పారు. రెవెన్యూ సదస్సులకు మంచి రెస్పాన్స్ వస్తోందని అన్నారు. గడిచిన ఐదేళ్ల రెవెన్యూ సమస్యలు గాలికి వదలివేశారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం చేసిన తప్పులు ఇప్పుడు సరిచేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రోత్ సెంటర్స్ ఆధారంగా చార్జీలు పెరుగుతాయని అన్నారు. మొట్టమొదటిసారిగా రిజిస్ట్రేషన్ చార్జీలు ఎక్కువగా ఉన్నచోట తగ్గిస్తున్నామని చెప్పారు. మొత్తం మీద 0 నుంచి 20శాతం రిజిస్ట్రేషన్ చార్జీలు తిరుగుదల ఉంటుందన్నారు. కొన్ని ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ చార్జీలు 0శాతం మాత్రమే ఉన్నాయన్నారు. రూ. 9,500 కోట్లు టార్గెట్ రీచ్ అవుతామని తెలిపారు. గత నెలతో పోల్చితే ఈ నెల రెవెన్యూ పెరిగిందని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.రూ. 1.30 వేల కోట్లు విద్యుత్ చార్జీల భారం వైసీపీ ప్రభుత్వం పెంచిందని చెప్పారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి భూమి రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతున్నట్లు >>2

## తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులకు తిరుమలేశుని దర్శనాలు 2లో

### విశాఖ సెంట్రల్ జైలులో

# అసలేంజరిగింది?

### 37 మంది సిబ్బంది బదలీకి కారణాలు?

### వాస్తవాలు వెల్లడించిన జైలు సూపరింటెండెంట్

**విశాఖపట్నం, డిసెంబరు 30, ప్రభాతవార్త:** రెండు రోజుల కిందట విశాఖ సెంట్రల్ జైల్లో సిబ్బంది ఆకస్మికంగా ఆందోళనకు దిగడమే కాకుండా, వారి కుటుంబ సభ్యులు కూడా జైలు వద్ద ధర్నాలు చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీన్ని ఆధారంగా చేసుకుని రాష్ట్రంలోని జైళ్ల పరిస్థితిపై ప్రసారమాధ్యమాలు భిన్నకోణాల్లో ప్రసారం చేశాయి. ఈ వ్యవహారం చిలికి చిలికి గాలివానగా మారి విశాఖ సెంట్రల్ జైల్లోని 37 మంది సిబ్బందిని రాష్ట్రంలోని ఇతర జైళ్లకు బదిలీ చేయడం మరింత చర్చనీయాంసమైంది. అయితే విశాఖ సెంట్రల్ జైల్లో అసలు ఏం జరిగిందన్న విషయం పూర్తిస్థాయిలో వెలుగులోకి రాలేదు. ఈ వివరాలు తెలుసుకునేందుకు విశాఖ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ మహేష్ బాబును 'ప్రభాతవార్త' సంప్రదించగా గత మూడు రోజులుగా జరుగుతున్న పరిస్థితుల గురించి వివరించారు.

**914మంది ఉండాల్సిన జైల్లో 2076 మంది ఖైదీలా?**

విశాఖ సెంట్రల్ జైల్లో ఖైదీల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ జైల్లో 914 మందిఖైదీలు ఉండే సదుపాయంఉంది. కానీ ఈ జైల్లో ఇప్పుడు 2076 మంది ఖైదీలు ఉంటున్నారు. వీరిలో 1150 మంది గంజాయి స్మగ్లర్లు, 80 నుంచి 90 మంది రౌడీ షీటర్లు ఉన్నారు. ఇక ఖైదీల ఆరోగ్యాన్ని పర్యవేక్షించేందుకు సరిపడిన సిబ్బంది లేకపోవడం గమనార్హం. ఖైదీలకు మెడిసిన్ అందించేందుకు అవసరమైన ఎంఎన్ఓ కూడా లేకపోవడం శోచనీయం. తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈవిషయాన్ని జిల్లా కలెక్టర్, ఆర్.డి.జి.కి దృష్టికి తీసుకువెళ్లాలని మహేష్ బాబు వెల్లడించారు. సెంట్రల్ జైల్లో ఉన్న సిబ్బంది రోజుకు ఆరు గంటలు మాత్రమే పని చేసేవారు. ప్రభుత్వఉద్యోగి కనీసం రోజుకుఎనిమిది గంటలు పని చేయాలి.గతంలో ఉన్న మూడు షిఫ్ట్ లను రెండు షిఫ్ట్ లకు కుదించామని ఇందులో కూడా సిబ్బంది తగిన విశ్రాంతి లభించేలా చర్యలు తీసుకుంటున్నామని మహేష్ బాబు వివరించారు.

**తనిఖీలు కట్టుదిట్టం... ఇదే ఆందోళనకు కారణం**

సెంట్రల్‌జైల్లో కొంతమంది సిబ్బంది క్యారేజీలలో ఆహారంతోపాటు, గంజాయి >>2




మహాకుంభ్ జరిగే ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుంటున్న యాత్రికులు

# కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు

>> మంత్రి అనగాని తెలిపారు. గ్రోత్ సెంటర్ల ఆధారంగానే రిజిస్ట్రేషన్ విలువలు పెంచుతున్నట్లు చెప్పారు. సగటున 15 శాతం నుంచి 20 శాతం వరకు రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. జనవరి 15 నాటికి నివేదిక ఇవ్వాలని అధికారులకు మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. చరిత్రలో మొదటిసారిగా కొన్ని ప్రాంతాల్లో భూమి రిజిస్ట్రేషన్ విలువలను తగ్గించబోతున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో పెంపుదల, తగ్గింపు కానీ ఉండదని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో కాకుండా ఇష్టానుసారం రిజిస్ట్రేషన్ విలువలను పెంచిందని.. వాటన్నింటినీ సరి చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రెవెన్యూ గ్రీవెన్సులలో వచ్చిన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టమని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. నరసరావుపేటలో రూ. 12లక్షలు ఉన్న ల్యాండు ఇవాళ రూ.1.8 కోట్లకు వచ్చింది.. దీనిపై మాట్లాడామన్నారు. గ్రోత్ కారిడార్ల ఆధారంగా ఏం చేయాలనే దానిపై దృష్టి పెట్టామన్నారు. జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా భూములను గుర్తిస్తామని తెలిపారు. పది జిల్లాల్లో 50 నుంచి 60 అభ్యంతరాలు వచ్చాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.కమిటీ సిఫారసులు, గ్రోత్ కారిడార్ల అధ్యయనం ద్వారా రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు ఉంటుందని తెలిపారు. 200 మంది దాకా డిజిటల్ అసిస్టెంట్‌లను రిజిస్ట్రేషన్ విధానంలో వినియోగిస్తామని అన్నారు. ఫ్రెండ్లీ రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రతీ చోటా ఉండేలా చూస్తామని చెప్పారు. ఇప్పటికే రూ.6200 కోట్లు రెవెన్యూ శాఖలో ఆదాయం ఉందని.. మార్చి నాటికి రూ. 10వేల కోట్లు దాటే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికీ రూ.120 కోట్ల వరకూ రిజిస్ట్రేషన్ ఆదాయం పెరిగిందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పు వల్లే కరెంటు ఛార్జీలు పెరగడం అని చెప్పారు. 22.4 మిలియన్ యూనిట్ల మిగులును నాశనం చేశారని మండిపడ్డారు. సెప్టెంబర్ నెల తప్ప మిగిలిన నెలల్లో ఎక్కువగానే రిజిస్ట్రేషన్‌లు జరిగాయని చెప్పారు. రీసర్వే వల్ల వచ్చిన నష్టాలపైన కూడా చర్యలు తీసుకుంటామన్నారు. రూ. 198 కోట్లు రీసర్వే ఇన్సెంటివ్ వచ్చింది.. సబ్ రిజిస్ట్రార్, ఎమ్మార్వో కార్యాలయాల పునరుద్ధరణకు వినియోగిస్తామని తెలిపారు. 596 జీఓతో డీవియేషన్‌లు కొట్టేస్తామని అన్నారు. అధికారి ఎవరు ఏ స్థాయిలో భూ సమస్యల్లో ఇన్వాల్వ్ అయినట్టు తెలిసినా సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు.1.70 లక్షలు గ్రీవెన్సులు వస్తే 11,340 సమస్యలు పరిష్కరించామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సమావేశంలో రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, స్టాంపులు రిజిస్ట్రేషన్స్ శాఖ కమిషనర్ శేషగిరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా 9 ప్రాజెక్టులు

>> **అజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్**

శ్రీ సత్యసాయి జిల్లా గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ 70.71 ఎకరాల్లో మూడు దశల్లో వచ్చే ఆరేళ్లలో పూర్తయ్యేలా ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల గ్రీన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం ఈ సంస్థ రూ. 1,046 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 2,381 మందికి ఉపాధి కలుగుతుంది. ఇంకా బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్, క్లిక్ అయిన క్లీన్ ఎనర్జీ పాలసీ, ఏఎం గ్రీన్ అమ్మోనియా(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, జాన్ కోకిరిల్ గ్రీన్‌కో హైడ్రోజన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ, క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ త్రీ ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రానున్నాయి.

# తెలుగుతల్లికి జలహారతి

>> తల్లికి జలహారతి అంటున్నాం. గోదావరి నుంచి కృష్ణ నాగార్జున సాగర్ రైట్ మెయిన్ కెనాల్ బోల్లాపల్లి అక్కడి నుంచి బనకచర్ల పోలవరం డ్యాం నుంచి ప్రకాశం బ్యారేజ్ రైట్ మెయిన్ కెనాల్, తాటిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ వరకు తీసుకెళ్తాం. 4వేల నుంచి 10 వేల క్యూసెక్కులు పేరలల్ కెనాల్‌గా ఇస్తాం అది కాస్ట్ ఎఫెక్టివ్‌తో ఉంటుంది. ఇది చేస్తే కృష్ణా తూర్పు, పశ్చిమ డెల్టాలతో అనుసంధానమై 2 టీఎంసీలు తీసుకెళ్లగలుగుతాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్రానికి గేమ్ ఛేంజర్:**

గోదావరి బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. సమగ్ర నదుల అనుసంధానంతోనే రాష్ట్రంలో కరవు, ఇతర విపత్తులు ఎదుర్కోగలమని తెలిపారు. ప్రభుత్వం సక్రమంగా పనిచేసి నీటిని ఒడిసిపట్టుకోవటంతో 729 టీఎంసీల నీరు నిల్వచేసుకోగలిగామన్నారు. సమగ్ర నదుల అనుసంధానం చేస్తే భవిష్యత్తులో నీటి సమస్యలు ఉండవని సీఎం స్పష్టం చేశారు. ఖరీఫ్ తర్వాత ఇంతపెద్ద మొత్తంలో నీటిని నిల్వ చేయటం చరిత్రలో ఇదే ప్రథమమని అన్నారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌లో నీటి పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని వెల్లడించారు.

**చరిత్ర తిరగరాయబోయే ప్రాజెక్టు**

ఈ ప్రాజెక్టు వల్ల 80 లక్షల మందికి తాగునీరు అందుతుందని తెలిపారు. 7.5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు వస్తుందని వ్యాఖ్యానించారు. దాదాపు 48 వేల ఎకరాల భూ సేకరణ అవసరమని వివరించారు. అటవీ భూమి 17 వేల ఎకరాల అవసరం అవుతుందన్నారు. చరిత్ర తిరగరాయబోయే ఈ ప్రాజెక్టును ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు. రాబోయే తరాలకు నీటి సమస్య లేకుండా చేసే ఈ ప్రాజెక్టుపై ప్రజల్లో కూడా చర్చ జరగాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

హైబ్రీడ్ విధానంలో పూర్తిచేసే ఆలోచన: గోదావరి బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును హైబ్రీడ్ విధానంలో పూర్తిచేసే ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ప్రైవేటు సంస్థలు ప్రాజెక్టు చేపడితే తర్వాత ప్రభుత్వం వాటికి చెల్లింపులు చేసే హైబ్రీడ్ విధానం రాజస్థాన్‌లో చేశారని గుర్తు చేశారు. రహదారులు నిర్మాణం ఎలా జరుగుతోందో, ప్రాజెక్టులు నిర్మాణం కూడా ప్రైవేటు సంస్థలు చేపట్టి నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని సూచించారు.

# అసలేంజరిగింది?

>> ప్రత్యేకమైన సెల్ ఫోన్లు తీసుకువెళ్లి ఖైదీలకు అందించే వారిని తాను వచ్చిన తర్వాత దీనిని పూర్తిస్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకున్నానని సూపరింటెండెంట్ మహేష్ బాబు వివరించారు. తమను ఖైదీల ముందు తనిఖీల పేరుతో వేధిస్తున్నారంటూ కొంతమంది సిబ్బంది ఆరోపించడంలో ఏమాత్రం వాస్తవం లేదని, నాలుగు గోడల మధ్య ఈ తనిఖీ జరుగుతోందని సూపరింటెండెంట్ వివరణ ఇచ్చారు. ఇందులో ఒక ఉద్యోగి ఉన్నతాధికారులపై దురుసుగా మాట్లాడాడని అందుకే ఆ ఉద్యోగిని సస్పెండ్ చేయాల్సి వచ్చిందని చెప్పారు ఉద్యోగిని సస్పెండ్ చేయడం, తనిఖీలు కట్టుదిట్టం చేయడాన్ని కొంతమంది సిబ్బంది వ్యతిరేకించి తన ముందు అర్ధ నగ్నంగా నిలబడ్డారని చెప్పారు. ఉద్యోగిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని అంశంతో పాటు మరికొన్ని డిమాండ్లతో సిబ్బంది ఆందోళనకు దిగారు. పరిస్థితి చేయి దాటడంతో విషయాన్ని డీఐజీ దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన శనివారం అర్ధరాత్రి విశాఖకు వచ్చి విషయం పూర్తిగా తెలుసుకొని 37 మందిని ఇక్కడి నుంచి బదిలీ చేశారని మహేష్ బాబు పేర్కొన్నారు. జైళ్ళ శాఖ నిబంధన ప్రకారం తను నడుచుకుంటున్నాను తప్ప, సిబ్బందిని వేధించాలన్న ఉద్దేశం తనకు లేదని చెప్పారు.

# లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి

>> సమావేశలు నిర్వహించి ప్రణాళికలు రూపొందించాలని,మంత్రి ఆదేశించేరు.అవసరమైతే పంచాయితీరాజ్,రహదారులు,భవనాలు,పురపాలక శాఖ మంత్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి నిధులు విడుదలకు మంత్రుల స్థాయిలో సమావేశాలు నిర్వహిద్దామని మంత్రి పార్ధ సారధి వివరించేరు.ప్రతీ రోజు జిల్లా అధికారులుతో సమావేశాలు నిర్వహించాలని,ఇళ్లనిర్మాణాలలో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించేరు.రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె..రాజబాబు రాష్ట్రంలో లక్ష ఇళ్ల ప్రారంభోత్సవాలకు తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ చీఫ్ ఇంజినీర్ జ్రీ.వీ.ప్రసాద్, సూపండెంట్ ఇంజినీర్లు జయరామాచారి, నాగభూషణం ఇతర అధికారులు పాల్గొన్నారు.



అమృత్‌సర్‌లోని గోల్డెన్ గేట్ సమీపంలో సోమవారం భారీగా ఆందోళన జరుపుతున్న రైతులు

# పిఎస్ఎల్‌వి సి-60 సూపర్ సక్సెస్

>> వ్యవధిలో స్పేడెక్స్-బి ఉపగ్రహాన్ని భూమికి 470 కిలోమీటర్ల వృత్తాకార కక్ష్యలో 55 డిగ్రీల కోణంలో ప్రవేశపెట్టింది. అనంతరం మూడు సెకన్ల వ్యవధిలోనే స్పేడెక్స్-ఎ ఉపగ్రహం కక్ష్యలోకి చేరింది. ప్రయోగ సమయంలో ఛేజర్ మరియు టార్గెట్ ఉపగ్రహాల మధ్య తక్కువ దూరం ఉంచి అనంతరం శాస్త్రవేత్తల పరిశోధనలు ఈ ఉపగ్రహాల కదలికల ద్వారా చివరికి ఒక్కచోటకు చేర్చడం ఈ ప్రక్రియలో భాగమవుతుంది. 10 నుంచి 20 కిలోమీటర్ల దూరంలో మొదలై దశలవారీగా రెండు ఉపగ్రహాలు ఒక దానికొకటి దగ్గరగా వచ్చి అనుసంధానం అయ్యేందుకు ఇస్రో భూకేంద్రాల నుంచి పరిశోధనలు చేస్తారు. ఈ అనుసంధానం తర్వాత విద్యుత్ ప్రసారాన్ని కొనసాగించి మళ్లీ విడిపోయి, మళ్లీ కలుసుకోవడం అనేది ఇంకో ప్రక్రియ అందుకనే ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఈ పరిశోధన గురించి మాట్లాడుతూ ఒకటి లేదా అంతకుమించిన సార్లు అంతరిక్షంలో ఉపగ్రహాలు అనుసంధానం చేస్తామని ప్రకటించారు. ఈ డాకింగ్ ప్రక్రియ ప్రపంచంలో ఇంతకుముందు అమెరికా, రష్యా, చైనా దేశాలకు మాత్రమే అందుబాటులో ఉంది. వీటి సరసన భారత సగర్వంగా చేరింది. ఇది భారత అంతరిక్ష పరిశోధనలో అత్యంత సాంకేతిక వ్యవస్థకు ఒక నిదర్శనంగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇదిలావుంటే స్పేడెక్స్ ఉపగ్రహాల ప్రయోగం విజయవంతం కాగానే, శ్రీహరికోట లోని మిషన్ కంట్రోల్ సెంటర్లో శాస్త్రవేత్తలు ఒకరినొకరు అభినందించుకున్నారు.



సోమవారం షార్‌లో రాకెట్ ప్రయోగాన్ని వీక్షిస్తున్న సందర్శకులు

**పిఓఇఎం ద్వారా 24 పేలోడ్లు కక్ష్యలోకి..**

పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్‌లోని నాలుగవ దశలో అమర్చిన 24 పేలోడ్లు అంతరిక్షంలో వివిధ కక్ష్యలలోకి ప్రవేశించాయి. దీనికి కొంత సమయం పట్టింది. షార్ నుంచి పిఎస్ఎల్‌వి-సి60 ప్రయోగం 99వది కాగా, ఈ ఒక్క రాకెట్ ద్వారా రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలు 24 పేలోడ్లను విజయవంతంగా ప్రయోగించారు. ఈ 24లో 14 కీలకమైన ఉపకరణాలు ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించగా, వివిధ విశ్వవిద్యాలయాలు, స్టార్టప్ సంస్థలు రూపొందించారు.ప్రైవేట్, ప్రభుత్వ సంస్థలకుచెందిన ఇన్నిఉపగ్రహాలను ఒకే రాకెట్ మోసుకెళ్లింది.

**పిఎస్ఎల్‌వి అంటేనే సక్సెస్**

పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో సోమవారం జరిగిన రాకెట్ ప్రయోగం 62వది. ఇందులో ఇప్పటికి 29 ప్రయోగాలు విజయవంతం అయ్యాయి. కేవలం రెండు మాత్రమే అపజయం పొందగా, ఒకటి పాక్షిక విజయం సాధించింది. భారత అంతరిక్ష పరిశోధనలో పిఎస్ఎల్‌వి రాకెట్‌కు ఉన్న ప్రత్యేకత అంతా ఇంతా కాదు. అతి త్వరలో జరగనున్న 100వ రాకెట్ ప్రయోగానికి ముందు సోమవారం అద్వితీయ విజయంతో శాస్త్రవేత్తలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతరిక్షంలోనే ఉపగ్రహాల అనుసంధానం అనే కీలక పరిశోధన విజయవంతమైతే ఇతర దేశాలకు తాము ఏమాత్రం తక్కువ కాదని నిరూపించు కున్నట్లవుతుంది. అమెరికా, రష్యా, చైనా దేశాల డాకింగ్ సామర్థ్యానికి మన సామర్థ్యం కూడా తోడయింది. ఈ ప్రయోగంతో భవిష్యత్‌లో ఇస్రో అంతరిక్షంలో ఏర్పాటు చేసే స్పేస్ స్టేషన్ నిర్మాణానికి ఉపగ్రహాల సమూహాన్ని ఒకచోటికి చేర్చేందుకు ఎంతో ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 30/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 270485
2nd Prize Rs.7000/- 39368
3rd Prize Rs.3500/-
09861 25452 40567 40604 44052
50433 56703 56820 72639 87994
4th Prize Rs.200/-
1289 1541 2109 2261 4195
4309 5338 6732 7355 9885
5th Prize Rs.100/-
0810 1206 1238 1944 7289
7364 8537 8591 8723 9331
6th Prize Rs.50/-
0018 1236 2522 4349 5743 7826
0130 1279 2928 4383 5764 8131
0150 1381 2938 4485 5832 8323
0169 1441 2980 4512 5884 8418
0300 1525 3054 4643 6320 8536
0332 1609 3121 4687 6540 8619
0438 1678 3131 4693 6635 8768
0443 1713 3228 4776 6697 8923
0479 1760 3286 4873 6709 9003
0651 1805 3325 4902 6782 9324
0714 1908 3453 4920 6897 9377
0751 1961 3725 5129 7077 9401
0838 2125 3740 5441 7088 9471
0865 2179 3822 5523 7164 9538
0898 2255 4019 5530 7443 9591
1186 2429 4284 5616 7496
1226 2486 4296 5729 7799

KUIL SERIES Dr No:27
1st Prize Rs.100000/- 531506
2nd Prize Rs.7000/- 86873
3rd Prize Rs.3500/-
01325 07723 07817 12425 14638
20064 47061 47078 61328 87282
4th Prize Rs.200/-
0224 1191 2556 4326 4433
4775 5839 7066 8827 9882
5th Prize Rs.100/-
0098 1712 2042 3400 3749
5680 6825 7365 7982 8863
6th Prize Rs.50/-
0242 1657 3024 4535 6224 7855
0286 1774 3111 4537 6378 8003
0430 1838 3118 4662 6586 8444
0495 1851 3163 4773 6674 8575
0497 2140 3206 4821 6690 8606
0624 2152 3275 5080 6735 8744
0649 2177 3366 5083 6749 8797
0658 2190 3412 5135 6800 8906
0704 2365 3495 5359 6867 9065
0799 2409 3812 5497 7019 9188
0810 2447 3845 5537 7170 9268
0990 2578 4070 5743 7194 9296
1186 2786 4185 5751 7426 9463
1254 2859 4212 5971 7466 9594
1388 2870 4253 6011 7538 9974
1538 2889 4363 6195 7690
1592 2969 4521 6211 7825

DEAR SERIES Dr No:27
1st Prize Rs.100000/- 886644
2nd Prize Rs.7000/- 68633
3rd Prize Rs.3500/-
16838 18651 32017 35012 42014
50351 81366 86236 90949 95704
4th Prize Rs.200/-
0997 1981 2274 3296 4615
4785 4937 6253 8301 9780
5th Prize Rs.100/-
0344 1600 1865 1945 3961
5882 6008 6056 8751 9850
6th Prize Rs.50/-
0271 1685 3355 4920 6578 8241
0276 1731 3369 5047 6581 8393
0390 1793 3433 5218 6624 8414
0407 1839 3439 5263 6635 8582
0516 1924 3472 5389 6662 8847
0566 1955 3558 5507 6708 9049
0674 1976 3772 5801 6761 9088
0750 2013 3942 5859 6942 9109
0906 2071 4004 5924 7104 9190
0915 2216 4308 6004 7546 9422
1020 2230 4455 6090 7704 9504
1076 2318 4550 6200 7767 9719
1301 2555 4605 6267 7798 9754
1334 2556 4630 6453 7923 9941
1385 2653 4640 6470 7982 9992
1388 3096 4839 6527 8015
1677 3329 4910 6569 8136

SINGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 082375
2nd Prize Rs.7000/- 62873
3rd Prize Rs.3500/-
07216 10770 30351 43650 63381
74405 77745 83547 84858 97887
4th Prize Rs.200/-
1432 1541 2282 2546 3493
4755 5740 6856 7200 8777
5th Prize Rs.100/-
0309 1148 3451 3874 4472
5446 7010 8669 9061 9085
6th Prize Rs.50/-
0222 1900 3109 5317 7257 8694
0242 2180 3317 5351 7335 8716
0431 2229 3470 5457 7339 8746
0437 2265 3883 5468 7657 8779
0485 2364 3985 5785 7726 9022
0868 2401 4115 6090 7869 9069
0894 2527 4303 6144 7901 9117
0897 2545 4390 6200 7902 9279
0963 2656 4418 6435 7989 9455
1025 2661 4584 6472 7999 9480
1081 2681 4730 6481 8002 9607
1086 2759 4928 6519 8019 9611
1314 2898 4946 6748 8109 9614
1552 3032 5026 6845 8129 9623
1762 3050 5039 7014 8354 9822
1773 3079 5232 7047 8384
1896 3099 5286 7077 8446

ROSA SERIES Dr No:27
1st Prize Rs.100000/- 123789
2nd Prize Rs.7000/- 08043
3rd Prize Rs.3500/-
03937 06732 08260 51300 53998
60926 72885 95487 96031 98271
4th Prize Rs.200/-
0903 0968 4145 4967 5845
7097 7375 8339 8565 9461
5th Prize Rs.100/-
0748 0871 0875 4869 5737
6147 6265 6440 9164 9375
6th Prize Rs.50/-
0017 1293 2902 4532 6764 8326
0018 1746 2946 4855 7108 8357
0053 1814 3090 4916 7115 8816
0056 1852 3125 5068 7138 8886
0087 1853 3511 5311 7235 9149
0167 1964 3533 5565 7332 9204
0255 2221 3558 5712 7443 9256
0280 2226 3863 5839 7453 9314
0387 2380 3881 5920 7608 9460
0397 2381 4003 6069 7709 9732
0412 2408 4050 6115 7858 9758
0459 2498 4105 6152 7874 9871
0551 2519 4129 6215 7990 9884
0690 2553 4253 6426 7997 9940
0837 2861 4335 6533 8033 9966
1080 2871 4423 6616 8258
1140 2873 4464 6750 8309

THANGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 236537
2nd Prize Rs.7000/- 55618
3rd Prize Rs.3500/-
04910 12939 19072 24405 39540
63312 65919 75344 84343 96745
4th Prize Rs.200/-
0367 1846 2558 2628 3723
5464 5553 6089 6326 7982
5th Prize Rs.100/-
1154 2352 3181 4953 5371
7013 7032 7595 7903 8223
6th Prize Rs.50/-
0033 2305 4216 6614 8020 8915
0127 2540 4315 6619 8095 9065
0366 2875 4498 6742 8203 9191
0617 2953 4530 7063 8207 9252
0694 3217 4579 7086 8236 9280
0766 3251 4945 7100 8288 9299
0817 3257 5374 7216 8313 9320
0876 3620 5516 7275 8315 9429
1139 3763 5744 7360 8367 9435
1191 3796 5989 7432 8400 9501
1248 3894 6003 7451 8472 9542
1330 3900 6073 7494 8548 9902
1499 3918 6126 7544 8551 9917
1641 3923 6178 7655 8622 9937
1915 3960 6432 7738 8653 9975
2014 4056 6438 7826 8663
2038 4210 6541 7998 8778

THE GOVERNMENT OF BODOLAND
Results of 30/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 373428
2nd Prize Rs.7000/- 63633
3rd Prize Rs.3500/-
25708 34910 44355 50756 59554
61232 65667 66484 76800 82916
4th Prize Rs.200/-
0556 0800 1591 3161 3291
3425 6008 9231 9438 9587
5th Prize Rs.100/-
0000 0121 0306 2310 3656
4187 5270 7439 9729 9987
6th Prize Rs.50/-
0047 1793 3650 5843 7186 8538
0565 2098 3662 5874 7255 8656
0578 2250 3777 6029 7347 8848
0589 2365 4081 6050 7504 8983
0609 2410 4103 6055 7622 9191
0742 2473 4226 6109 7624 9445
0942 2560 4265 6268 7657 9490
0984 2581 4610 6352 7684 9653
1064 2608 4657 6408 7811 9697
1221 2826 4711 6519 7989 9741
1303 3162 4763 6719 8046 9756
1438 3250 4969 6760 8075 9874
1615 3293 5256 6818 8294 9914
1702 3412 5453 6845 8297 9930
1716 3486 5592 6897 8431 9961
1738 3508 5690 6941 8444
1742 3542 5781 7170 8493

KUMARAN SERIES Dr No:27
1st Prize Rs.100000/- 166432
2nd Prize Rs.7000/- 56309
3rd Prize Rs.3500/-
03950 09958 34325 48169 63348
65537 82276 87854 89419 96790
4th Prize Rs.200/-
0357 0965 1569 3340 6090
6350 8093 8513 8584 8988
5th Prize Rs.100/-
0146 4028 4277 4780 5728
6019 6248 7318 7555 7585
6th Prize Rs.50/-
0001 2489 4008 5498 6788 8145
0081 2518 4252 5509 6876 8150
0180 2535 4557 5555 6926 8344
0243 2845 4596 5564 7204 8696
0291 2865 4750 5565 7299 8751
0292 2889 4889 5580 7406 8771
0430 2947 4920 5681 7509 8796
0433 3066 4936 5695 7570 8864
0570 3088 4951 5776 7630 8918
0609 3278 4961 5905 7726 9124
0611 3460 5001 6105 7774 9126
0619 3525 5095 6237 7799 9253
0779 3548 5101 6333 7964 9703
0877 3704 5248 6544 7969 9792
1560 3719 5333 6566 7993 9991
2211 3759 5335 6570 8116
2459 3878 5455 6692 8123

SWARNALAXMI SERIES Dr No:27
1st Prize Rs.100000/- 913709
2nd Prize Rs.7000/- 68332
3rd Prize Rs.3500/-
13871 24439 35636 46448 57437
57619 68575 81110 92263 92425
4th Prize Rs.200/-
0143 0687 1088 2686 3763
4413 5929 6883 7331 9314
5th Prize Rs.100/-
1459 1708 1847 3621 3869
5757 6293 8440 9176 9957
6th Prize Rs.50/-
0273 2064 3238 4556 6398 8347
0287 2088 3271 4596 6408 8572
0533 2226 3349 4707 6471 8759
0585 2355 3567 4848 6556 8882
0746 2380 3716 4927 6597 8994
0787 2440 3765 5061 6734 9007
0868 2463 3873 5203 7021 9169
0951 2515 3906 5403 7236 9421
1122 2662 3914 5576 7247 9463
1170 2692 3992 5656 7378 9467
1247 2813 4028 5725 7420 9519
1292 2908 4105 5910 7489 9561
1449 2915 4356 5951 7671 9720
1648 3000 4382 5959 7771 9822
1680 3053 4443 6077 7912 9854
1837 3148 4463 6193 8007
1879 3230 4473 6269 8230

NALLANERAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 421900
2nd Prize Rs.7000/- 65236
3rd Prize Rs.3500/-
14644 27516 38453 40704 40912
43936 59462 67818 70205 84920
4th Prize Rs.200/-
0917 3064 3925 4834 5533
5809 7663 9156 9240 9953
5th Prize Rs.100/-
1070 1942 2681 3278 5003
6882 7098 7919 8624 8875
6th Prize Rs.50/-
0231 1688 3081 4867 6684 8134
0358 1763 3429 5062 6775 8220
0394 1782 3485 5129 6786 8501
0413 1918 3572 5366 6789 8646
0426 2303 3765 5419 6852 8747
0452 2368 3772 5469 6942 9021
0509 2385 3997 5542 6970 9070
0545 2386 4040 5561 7046 9304
0760 2484 4155 5648 7087 9469
0914 2536 4229 5821 7117 9581
1118 2551 4274 5840 7135 9584
1261 2666 4379 5875 7380 9606
1266 2711 4507 5876 7416 9629
1463 2803 4524 5923 7470 9652
1511 2895 4705 6015 7496 9720
1557 2962 4782 6410 7728
1650 2978 4822 6616 7945

VISHNU SERIES Dr No:27
1st Prize Rs.100000/- 245103
2nd Prize Rs.7000/- 85814
3rd Prize Rs.3500/-
10473 29695 37488 45371 51193
57694 67267 68304 69702 90038
4th Prize Rs.200/-
0157 0468 0761 1943 2345
2682 2881 8184 8520 8913
5th Prize Rs.100/-
1058 1155 1500 1868 3992
4919 5882 6114 6563 8077
6th Prize Rs.50/-
0000 1797 3238 4554 6318 7662
0110 1811 3313 4712 6372 7683
0194 1909 3390 4729 6515 7749
0221 1956 3456 4954 6574 7784
0237 2054 3473 4981 6620 7896
0366 2065 3545 5001 6646 7964
0444 2278 3563 5262 6892 8046
0507 2384 3598 5372 6923 8255
0591 2417 3628 5559 6982 8309
0919 2470 3876 5682 7061 8464
1281 2494 4020 5759 7080 8904
1433 2868 4034 5781 7265 8999
1467 2989 4124 6143 7385 9871
1550 3014 4167 6163 7547 9890
1635 3137 4414 6167 7606 9964
1660 3198 4424 6193 7620
1795 3233 4513 6240 7651

LION SERIES Dr No:27
1st Prize Rs.100000/- 434834
2nd Prize Rs.7000/- 78814
3rd Prize Rs.3500/-
12363 12657 23841 34140 45288
45800 56781 78404 89735 91649
4th Prize Rs.200/-
1156 1600 3662 5145 5613
6677 7169 8186 8901 9756
5th Prize Rs.100/-
0036 0462 1958 2615 5027
5068 5126 6036 9438 9665
6th Prize Rs.50/-
0082 1727 3586 5119 6975 8945
0198 2007 3646 5249 6990 8967
0205 2202 3695 5722 7156 9254
0307 2309 3882 5736 7265 9341
0375 2359 4006 5817 7325 9346
0432 2397 4015 5824 7342 9361
0550 2462 4135 5988 7430 9400
1027 2536 4151 6021 7520 9442
1034 2598 4190 6313 7554 9533
1112 2638 4241 6374 7737 9544
1140 2696 4630 6469 7800 9553
1161 2860 4734 6563 7899 9753
1257 2969 4743 6568 7916 9891
1382 3101 4798 6598 8037 9900
1449 3361 4804 6601 8096 9990
1498 3378 4935 6645 8423
1556 3518 5103 6813 8722

## తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులకు
# తిరుమలేశుని దర్శనాలు

### రెండులేఖలకు విఐపి బ్రేక్,రెండు లేఖలకు ఎస్ఇడి : సిఎం చంద్రబాబు

**తిరుమల,డిసెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అందరివాడని, కొందరికే పరిమితం చేయడం మంచిదికాదని తెలంగాణ ప్రజాప్రతినిధుల నుండి తీవ్రస్థాయిలో అసహనం, అసంతృప్తి వ్యక్తమైన విషయం విదితమే. ఈనేపథ్యంలో టిటిడి బోర్డులో కూడా ఐదుమంది తెలంగాణ వాసులు సభ్యులుగా ఉన్నారు. ఇప్పుడు తెలంగాణాకు చెందిన ఎంపిలు, ఎంఎల్‌సిలు, ఎంఎల్ఎలు, మంత్రులు స్వయంగా వస్తేనే వారికి తిరుమలలో టిటిడి అధికారులు వెంకన్న దర్శనభాగ్యం కల్పిస్తున్నారు. వారి సిఫార్సులేఖలకు గత ఆరునెలలుగా ఎలాంటి దర్శనాలు ఇవ్వడం లేదు. దీనిపై ఇప్పటికే తెలంగాణకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. దీనిపై తాజాగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి ఈ విషయంపై స్పష్టత తీసుకున్నారు. ఇకనుండి తెలంగాణ ప్రజాప్రతినిధులు జారీచేసే సిఫార్సులేఖలపై ప్రాధాన్యత బట్టి రెండుసార్లు విఐపి బ్రేక్ దర్శనాలు, రెండు సార్లు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు కల్పించేందుకు అంగీకరించారు. ఇకపై వారంలో నాలుగు రెండు దఫాలుగా దర్శనాలకు తెలంగాణా ప్రాంత ప్రజాప్రతినిధుల లేఖలను అనుమతినిస్తామని టిటిడి వెల్లడించింది.

## రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నాని భార్యకు మరోసారి నోటీసులు

**విజయవాడ డిసెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి పేర్ని నాని భార్య జయసుధకు కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మరోసారి నోటీసులు జారీ చేశారు. గోదాములో బియ్యం మాయంపై ఇటీవల ప్రాథమిక విచారణ చేపట్టిన పౌరసరఫరాల శాఖ అధికారులు తొలుత 185 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం షార్టేజీ వచ్చినట్లు గుర్తించారు. దీనికిగానూ ఇప్పటికే ఆమె రూ.1.68 కోట్లు జరిమానా చెల్లించారు. అయితే తాజాగా ఈ అంశాలపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టిన అధికారులు మొత్తంగా 378 మెట్రిక్ టన్నుల బియ్యం మాయమైనట్లు తేల్చారు. దీంతో పెరిగిన షార్టేజీకి కూడా జరిమానా చెల్లించాలని తాజాగా మరోసారి నోటీసులు జారీ చేశారు. అదనంగా మరో రూ.1.67 కోట్లు చెల్లించాలని గీతాంజలి శర్మ నోటీసుల్లో పేర్కొన్నారు.

# అర్జున్ ఒక్కడినే దోషిగా మార్చారు..

>> ఘటన గురించి చెప్పి తీసుకెళ్లాల్సింది. చట్టం అందరికీ సమానం. అర్జున్‌కు చెప్పి ఉన్నా ఒక్కోసారి ఆ అరుపుల్లో అతనికి వినిపించలేదేమో. అల్లు అర్జున్ తరపున బాధితుల ఇళ్లకు ఎవరో ఒకరు వెళ్లి ఉంటే బాగుండేది. అప్పుడు రచ్చ అవకుండా ఉండేది. ఈ ఘటనలో రేవతి చనిపోవడం నన్ను కలచి వేసింది. గోటితో పోయే దానిని గొడ్డలి వరకు తెచ్చారనేది నా అభిప్రాయం. ఇంతమంది మేము అండగా ఉన్నామని ముందే చెప్పి ఉండాల్సింది. అభివాదం చేయకపోతే... ఆ నటుడుపై ప్రజల్లో వేరే భావన ఉంటుంది. పొగరు, బలుపు అని అందరూ చర్చ పెడతారు. ఈ ఘటనలో నా వల్ల చనిపోయారనే వేదన అర్జున్‌లో ఉంటుంది. వెళ్లి ఆ బిడ్డ కోసం మేమున్నాం అనే భరోసా ఇవ్వాలి. సినిమాఅంటే టీం వర్క్. ఇక్కడ అల్లు అర్జున్ ఒక్కడినే దోషిగా మార్చారు. ఇది కరెక్ట్ కాదని నా అభిప్రాయం అని పవన్ అన్నారు.

# ఉచిత బస్సు ఉగాది నుంచి!

>> చేసి సమగ్ర నివేదిక రూపొందిస్తున్నట్లు అధికారులు సిఎంకు వివరించారు. క్షేత్రస్థాయి పర్యటనలు త్వరితగతిన పూర్తి చేసి సమగ్ర నివేదికను వీలైనంత త్వరగా తనకు అందచేయాలని సీఎం చంద్రబాబు కోరారు. ఉగాది నాటికి పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చేలా పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం చంద్రాబాబు ఆదేశించారు.

**మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు:**

ఈ పథకంపై అధ్యయనం చేసేందుకు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి నేతృత్వంలో ఇటీవల మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు. ఈ ఉపసంఘం ఇతర రాష్ట్రాల్లో ఉచిత బస్సు ప్రయాణం అమలు తీరును చూడటంతో పాటు, అధికారులిచ్చిన నివేదికపైనా పరిశీలన చేయనుంది. ప్రస్తుతం ఆర్టీసీలో నిత్యం సగటున 44 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. ఇందులో పాస్‌హోల్డర్లు కాకుండా రోజుకు 27 లక్షల మంది టికెట్లను కొనుగోలు చేస్తారు. వీరిలో సూపర్‌లగ్జరీ, అల్ట్రాడీలక్స్, ఏసీ సర్వీసుల్లో ప్రయాణించేవారు దాదాపు 3 లక్షల మంది వరకు ఉన్నారు. మిగిలిన 24 లక్షల మంది పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసు, విశాఖపట్నం, విజయవాడలోని సిటీ ఆర్డినరీ, మెట్రో సర్వీసు ప్రయాణికులు. ఈ సర్వీసుల్లోనే రోజుకు ప్రయాణికుల సంఖ్య 10 లక్షల వరకు పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నిత్యం ప్రయాణించేవారిలో 40 శాతం మహిళలు, 60 శాతం పురుషులు ఉంటున్నారు. స్త్రీలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తే మహిళా ప్రయాణికుల సంఖ్య 60 శాతానికి చేరుతుందని అధికారులు భావిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 31-12-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
శు.పాడ్యమి రా.3.22
పూర్వాషాఢ రా.12.03
వర్జ్యం ఉ.9.35-11.11
దు.ఉ.8.58-9.42, 2) రా.10.17-11.01
శుభసమయం : ఉ.7.00-7.50,
సా.4.55-5.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** ఎంతో సన్నిహితంగా ఉన్నవారు మీకు విరుద్ధంగా మారి మిమ్మల్ని నిందారోపణలకు గురి చేస్తారు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి.

**మిథునం:** పిల్లల క్షేమం కోసం, మీ భవిష్యత్తు కోసం ఎక్కువ యోచిస్తారు. విదేశీ పర్యటనలు.

**కర్కాటకం:** చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు.

**సింహం:** స్థిరాస్తి వృద్ధి చెందుతుంది. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. వస్త్రలాభం.

**కన్య :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**తుల :** ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. షేర్ల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** ముఖ్యమైన ఒకానొక విషయంలో ఏ నిర్ణయం తెలుసుకోలేని సందిగ్ధావస్థను ఈ రోజు ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** శరీర ఆరోగ్యం గురించి తగిన జాగ్రత్తలు ముందుగానే తీసుకోవలసి వుంటుంది.

**మకరం:** ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదాపడకుండా చూడండి. శుభవార్తలు అందుకొంటారు.

**కుంభం:** అకాల భోజనం, శారీరక శ్రమ ఈ రోజు అనివార్యం. సోదరుల కలయిక.

**మీనం:** వ్యాపార లావాదేవీలలో ముఖ్యంగా అమ్మకాలలో నష్టం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రజాభిప్రాయానికి తగ్గట్టే పాలన

## అధికారులు తమ పనితీరుతో మెప్పించాలి: ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి,డిసెంబరు 30, ప్రభాతవార్త:** ప్రజాభిప్రాయానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రంలో పాలన కొనసాగించాలని, అధికారులు తమ పని తీరుతో ప్రజల్ని మెప్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అప్పుడే ప్రజా రంజకపాలన సాకారమవుతుందని ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలుపై ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయ సేకరించి అందుకు తగ్గట్టు అధికారులు తమ పనితీరును మెరుగు పరుచుకోవాలని సూచించారు. సోమవారం సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఇకపై ప్రతిసోమవారం రియల్‌టైమ్ గవర్నెన్స్‌పై సమీక్ష ఉంటుందన్నారు. ఉచిత ఇసుక విధానం సక్రమ అమలుకు రీచ్‌ల్లో సీసీ కెమెరాలు, వాహనాల జీపీఎస్ ద్వారా పర్యవేక్షణ జరగాలని, ఇసుక విధానంపై ఎప్పటికప్పుడు ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాన్ని సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఆర్టీసీ, దేవాలయాలు, ఆసుపత్రుల్లో క్యూఆర్ కోడ్ అమలు చేసి దేవాలయాలకు వెళ్లే భక్తులు, ఆర్టీసీ ప్రయాణికులు, ఆసుపత్రులకు వచ్చే రోగులనుంచి కూడా వారికి అందుతున్న సేవలపై అభిప్రాయం తెలుసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలాఉంది అనే ప్రశ్నల ద్వారా అభిప్రా యాలను సేకరించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక్క ఆరోగ్య విభాగానికే ఎప్పుడూ లేనివిధంగా బడ్జెట్‌లో రూ.18వేల కోట్లు కేటాయించామని, ఆ స్థాయిలోనే ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించాలన్నారు. రాష్ట్రంలో రూ.860కోట్లతో జరుగుతున్న రోడ్ల మరమ్మతులపైనా స్థానిక ప్రజల అభిప్రాయాలను సేకరించాలని, అసంతృప్తి ఉంటే దానికి గల కారణాలను విశ్లేషించి పనులు మెరుగుపరచాలన్నారు. ఇప్పటి వరకు 6,228 కి.మీ మేర రహదారులపై గుంతలు పూడ్చినట్లు అధికారులు సీఎంకు వివరించారు. దీపం పథకం, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి కూడా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. రాష్ట్రం లోని ప్రభుత్వ సామాజిక ఆస్తులను జీఐఎస్ ద్వారా గుర్తించే ప్రక్రియ కొలిక్కి వచ్చిందని అధికారులు తెలిపారు. 15,425 పంచాయతీలకు 2,044 పంచాయతీల్లో ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తయ్యిందని, మిగిలనవి కూడా జనవరిలోపు పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో 47,34,097 మంది పౌరులకు సంబంధించిన సమాచారం లేదని, అందులో ఇప్పటికే కొంత మంది డేటాను సేకరించామని ఇంకా మిగిలిన 31.17 లక్షల మంది డేటా జనవరి నెలాఖరులోపు సేకరిస్తామన్నారు. అలాగే 6 ఏళ్ల వయసులో పున్న 10.23 లక్షల మంది చిన్నారులకు ఆధార్ లేదని, వాళ్లకు కూడా ఆధార్ ఇస్తామని అధికారులుతెలిపారు. 17 శాఖలకు సంబంధించి డేటా అనుసంధాన ప్రక్రియ వేగంగా జరుగుతోందని చెప్పారు. రైతులకు డ్రోన్ల వినియోగం అందు బాటులోకి తెస్తే వారికి సమయంతో పాటు అదనపు ఖర్చు తగ్గుతుందని అన్నారు. ఇకనుంచి టెక్నాలజీ ఇంటిగ్రేషన్‌తో పాటు ఆడిట్ కూడా ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త సంవత్సరం నుంచి పాలనలో గేరు మార్చబోతున్నామని, వేగం పెంచుతామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ వేగానికి తగ్గట్టు అధికారులంతా పనిచేయాలని చెప్పారు.


సోమవారం సచివాలయంలో ఆర్టీజీఎస్‌పై అధికారులతో సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

## తిరుమల సమాచారం

### తిరుపతిలో నేడు ఫ్లైఓవర్లు మూసివేత

31 అర్ధరాత్రి సంబరాలు పరిమితమే



**తిరుపతి,డిసెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం, యాత్రాస్థలం తిరుపతిలో నూతన ఆంగ్ల సంవత్సర ఆరంభం వేడుకలకు నేటి రాత్రి తిరుపతిలోని ఫ్లయిఓవర్‌లు మూసివేస్తున్నట్లు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. తిరుపతిలో గరుడవారధి, ఎస్వీయూనివర్సిటీ సమీపంలోని ఫ్లయిఓవర్ లను మూసివేస్తామన్నారు. మంగళవారంరాత్రి 10గంటల నుండి ఈ ఫ్లయిఓవర్‌లపై ఎవరికీ అనుమతిలేదన్నారు. యాత్రికులు కూడా దీన్ని గమనించి వాహనాలను తిరుపతి నగరంలో ప్రయాణించాలన్నారు. తిరుపతిలో అర్థరాత్రి వేడుకలను జాగ్రత్తగా జరుపుకోవాలని, రికార్డింగ్ డ్యాన్స్‌లు, అశ్లీలనృత్యాలు, తదితరాలు నిషేధమన్నారు. రాత్రి మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, రోడ్లపై హంగామా చేస్తే చర్యలు తప్పదన్నారు.

### శ్రీవారి ఆశీస్సులందుకున్న ఇస్రో శాస్త్రవేత్తలు



**తిరుమల,డిసెంబరు30ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి జిల్లా సూళ్ళూరుపేటకు సమీపంలోని శ్రీహరికోట నుండి ప్రయోగించబడిన పీఎస్ ఎల్వీ-సి 60 విజయవంతం కోసం సోమవారం ఉదయం ఇస్రో శాస్త్రవేత్తలు తిరుమలకు వచ్చారు. రాకెట్ నమూనాను ఇస్రో శాస్త్రవేత్తలు డైరెక్టర్ యశోధ, హెచ్ఎఫ్ఎస్ డైరెక్టర్ దినేష్ కుమార్ సింగ్, పిఆర్ఒ గుప్తతో కలసి ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని స్వామివారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు వీరికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### తెలుగుప్రజలకు శ్రీవారి ఆశీస్సులు కలగాలి

విశ్రాంత సిజెఐ జస్టిస్ రమణ



**తిరుమల,డిసెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లోని ప్రజలకు రానున్న నూతన ఆంగ్ల సంవత్సరంలో అన్నీ శుభాలు కలగాలని, శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని వేడుకున్నట్లు సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ తెలిపారు. స్వామివారి దయతో రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించానన్నారు. సోమవారం ఉదయం కుటుంబసమేతంగా కలిసి తిరుమలేశుని ఆలయం వద్దకు ఆయన చేరుకున్నారు. ఇక్కడ టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న విశ్రాంత సిజెఐ రమణ దంపతులుతొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,ఆలయ డిప్యూటీ ఇఒలోకనాథం స్వామివారి తీర్థప్రసాదాలు,శ్రీవారి చిత్రపటం అందజేశారు. జస్టిస్ రమణ వెంట తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు కెవిస్ శ్రీనివాసరాజు, డిప్యూటీ ఇఒ భాస్కర్ ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లలో ఎక్కువ మందికి లబ్ధి

**విజయవాడ,డిసెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ భరోసా పథకం కింద అందించే సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సరళీకృతం చేసిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారిత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరేడు నెలలకు ఒకసారి కొత్తగా పింఛన్లు మంజూరు చేసే ధోరణికి స్వస్తి పలికామని అన్నారు. ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే వెంటనే భార్యకు ఏ నెలకు ఆ నెల పింఛను ఇచ్చే విధానాన్ని అమలులోకి తెచ్చామని తెలిపారు. దీన్నే స్పౌజ్ క్యాటగిరీగా గుర్తిస్తూ పింఛను మంజూరు చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గత నెల నవంబరు 1వ తేదీన శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా స్పౌజ్ క్యాటగిరీ కింద ఎప్పటికప్పుడు వితంతువులకు పింఛను మంజూరు చేస్తామని ప్రకటించారని, ఈ నెల నుంచి పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు.అందులో భాగంగా 5,402 మందికి కొత్తగా ఫించన్లు ఇస్తున్నామని తెలిపారు. నవంబరు 1వ తేదీ నుంచి డిసెంబరు 15వ తేదీ వరకు కొత్తగా 5,402 మందికి వితంతువు (ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోయిన వారికి) క్యాటగిరీలో పింఛను మంజూరు చేశామన్నారు. వీరికి డిసెంబర్ 31వ తేదీన రూ.4 వేల చొప్పున పింఛను పంపిణీ చేయనున్నామని తెలిపారు. అలాగే గత మూడు నెలల వ్యవధిలో వివిధ రకాల కారణాలతో పింఛను తీసుకోని 50 వేల మందికి సైతం బకాయిలతో సహా అందించనున్నామని ఆయన అన్నారు. వీరికి రెండు, మూడు నెలల మొత్తాన్ని కలిపి ఒకేసారి డిసెంబరు 31వ తేదీన పంపిణీ చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ ప్రకటనలో తెలియజేశారు.

## జీవన ప్రామాణికాల్లో తెలుగును ఉపయోగించాలి

### ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో 18 తీర్మానాలు: జివి పూర్ణచంద్



**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభల్లో 18 తీర్మానాలను ఆమోదించడం జరిగిందని సభల నిర్వాహక సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచంద్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 6వ ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతంగా జరిగాయన్నారు. సహకరించిన సాహితీ మూర్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆ సందర్భంగా తీర్మానాల వివరాలను తెలిపారు. ఇంటా, బయట అన్ని సామాజిక జీవన ప్రామాణికాల్లో తెలుగును ఉపయోగించాలని, కనుమరుగైన పదాలను వెలికి తీసే బాధ్యతను రచయితలు తీసుకోవాలి. ఆంగ్ల పదాలకు సమానమైన పదాలను సృష్టించాలి. ప్రాథమిక విద్య వరకు మాతృభాషలో బోధన జరగాలి. డిగ్రీలో తెలుగును ఒక పాఠ్యాంశంగా బోధించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. ఇంజనీరింగ్, వైద్య విద్యను మాతృభాషలో బోధించాలనే కేంద్ర ప్రభుత్వ విధానంపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జీవో 85ను హైకోర్టు కొట్టేయడంపై సుప్రీం కోర్టులో దాఖలు చేసిన ఎస్ఎల్పీని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. హైకోర్టుల్లో వాద ప్రతివాదనలు, తీర్పులు తెలుగులో జరిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థను పటిష్టపరిచి నిధులు కేటాయించాలి. పాలనావ్యవహారాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో జరిగేలా చర్యలు తీసుకోవాలి. వైసీపీ తెలుగు అకాడెమిని తెలుగు, సంస్కృత అకాడెమీగా మార్చి, దిగజార్చిన దాని ఔన్నత్యాన్ని పునరుద్ధరించాలి. రాష్ట్రంలో తెలుగు వర్సిటీని, కళల పరిశోధన, పరిరక్షణ కోసం సాంస్కృతిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి. సమగ్ర లక్ష్యాలు విధులు, నిధులతో వివిధ అకాడమీలను పటిష్టం చేయాలి. గ్రంథాలయ సంస్థలను పటిష్టం చేసి, పుస్తకాలు కొనుగోలు చేయాలి. రాష్ట్ర గ్రంథాలయం, రాష్ట్ర మ్యూజియం ఏర్పాటు చేయాలి. తెలుగులో చదివినవారికి ఉద్యోగాల్లో 5శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. తెలుగు భాషను పరిరక్షించడానికి, సాంస్కృతిక వైభవాన్ని నిలబెట్టడానికి, కళారూపాలను, దృశ్యకళలను కాపాడడానికి తెలుగు ప్రభుత్వాలు సాంస్కృతిక, భాషా విధానాలను రూపొందించి ప్రకటించాలి.

## చంద్రబాబు నేతృత్వంలో బిసిలకు అందలం: మంత్రి సవిత

**సచివాలయం,డిసెంబరు 30,ప్రభాతవార్త :** బీసీల పట్ల నిబద్ధతను సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి చాటుకున్నారని రాష్ట్ర బిసి,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత,జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు.నూతన సీఎస్‌గా బిసి బిడ్డ విజయానంద్‌ను నియమించినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.ఈ మేరకు సోమవారం ఆమె మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుండి బీసీలకు పెద్దపీట వేస్తూ వస్తోందన్నారు.అన్న ఎన్టీఆర్,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బడుగు బలహీన వర్గాల వారిని రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తూ వస్తున్నారన్నారు.ఈ నేపధ్యంలో నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ కు సీఎం చంద్రబాబుకు అవకాశమిచ్చారన్నారు.ఏపి చరిత్రలోనే మొట్టమొదటి సారిగా ఓ బిసి అధికారి సీఎస్ నియమితులవ్వడం గర్వంగా ఉందన్నారు.



**బిసిలకు కీలక బాధ్యతలు:** చంద్రబాబు నాయకత్వంలో బిసి నేతలకు,అధికారులకు ఎప్పుడూ సమున్నత గౌరవం లభిసు_్తందని మంత్రి సవిత తెలిపారు.తన కెబినెట్‌లోమంత్రులుగా 8మందికి అవకాశమిచ్చారన్నారు.మరో బిసి సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడిని శాసనసభ స్పీకర్‌గా నియమించారన్నారు.కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్రమంత్రిగా అవకాశమిచ్చారన్నారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బిసి నేత పల్లా శ్రీనివాస్ నియమితులయ్యారన్నారు. సీఎస్‌తోపాటు డిజిపి ద్వారకా తిరుమలరావు,టిటిడి చైర మ్‌న్ శ్యామలరావు కూడా బీసీలు కావడం గర్వకారణమన్నారు. ఐదేళ్ళ జగన్ పాలనలో ఏనాడు బీసీలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కీలకమైన పదవులన్నీ ఒకే సామాజిక వరా_్గనికి కట్టబెట్టారన్నారు. బిసీలకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని నిరూపించిన ఘనత సీఎం చంద్రబాబు కె దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెయ్యనాయుడు, రాష్ట్ర రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్ సంయుక్తంగా తెలిపారు.

## ఆ పదిరోజులు పార్కింగ్ సమస్యలేకుండా ఏర్పాట్లు

### 13వేల వాహనాలకు సౌకర్యాలు: టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,డిసెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జనవరి 10నుండి 19వరకుపదిరోజులు వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి యాత్రికుల వాహనాలకు పార్కింగ్ సమస్య లేకుండా చూడాలని ,13వేల వాహనాలను పార్కుచేసేలా చర్యలు తీసుకోవాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులకు నిర్ధేశం చేశారు. భక్తుల వాహనాలు రోడ్లపై ఎక్కడా అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయకుండా చూడాలన్నారు. ఆ పదిరోజులు టోకెన్లు ,టిక్కెట్లు ఉన్న భక్తులకు మాత్రమే ఆలయంలోనికి అనుమతి ఉంటుందని, మిగిలిన భక్తులు తిరుమలలో ఉండి, ఆయా ఆలయాలను సందర్శించేలా చూడాలన్నారు. యాత్రికులకు క్యూలైన్ల నిర్వహణ, సదుపాయాలు సాఫీగా చేయాలన్నారు.వైకుంఠ ఏకాదశి, ద్వాదశిన ప్రముఖులు, రాజ్యాంగ పరిధిలోని ప్రముఖులు రానున్నందున పూర్తి స్థాయిలో ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. చిన్నపాటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. వైకుంఠద్వార దర్శనాల భక్తుల భద్రత,సౌకర్యాలు, నిరంతరాయంగా అన్నప్రసాదాలు, కాఫీ,టీ, తాగునీరు అందించడం పై సోమవారం సాయంత్రం అన్నమయ్యభవనంలో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, అదనపు ఎస్పీలు రామకృష్ణ, వెంకట్రావు, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, టిటిడి విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిఐలు, ఇతర అధికారులతో సమీక్షించారు.

## డిఆర్‌ఎంగా రిపోర్ట్ చేసిన గుప్తా

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 30,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు 35వ డివిజనల్ రైల్వే మేనేజర్‌గా చంద్రశేఖర్ గుప్తా సోమవారం లాంఛనప్రాయంగా రిపోర్ట్ చేశారు. దేశవ్యాప్తంగా 23మంది అర్హులైన అధికారులను రైల్వే బోర్డు డిఆర్‌ఎంలుగా నియమించిన విషయం విదితమే. దీంతో బెంగళూరు మెట్రోలో ఈడిగా పని చేస్తున్న 1994వ బ్యాచ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సర్వీసెస్ క్యాడర్ అధికారి చంద్రశేఖర్ గుప్తాను గుంతకల్లు డిఆర్‌ఎంగా రైల్వే బోర్డు నియమించింది. దీంతో ఆయన సోమవారం లాంచనప్రాయంగా రిపోర్ట్ చేశారు. అనంతరం ఆయన ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.

## కార్మిక సమస్యల పరిష్కారానికై సమన్వయంతో పనిచేద్దాం

### కొత్త డిఆర్‌ఎంను కలిసిన రైల్వే ఎంప్లాయిస్ సంఘ్

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 30,ప్రభాతవార్త:** రైల్వే కార్మిక సమస్యల పరిష్కారానికై కార్మిక సంఘాలతో కలిసి సమన్వయంతో పనిచేసి కార్మికులకు న్యాయం చేకూర్చేందుకు కృషి చేద్దామని


కొత్త డిఆర్‌ఎం గుప్తాను కలిసిన ఎంప్లాయిస్ సంఘ్ ప్రతినిధి బృందం

డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిఆర్‌ఎంగా సోమవారం లాంఛనంగా రిపోర్ట్ చేసి ఆయనకు రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శులు బాబు,ప్రభాకర్,డిప్యూటీ డివిజ నల్ కార్యదర్శి మల్లికార్జున,సిడబ్ల్యుసి సభ్యుడు కుళ్లాయప్పతో కూడిన ప్రతినిధి బృందం కలిసి అభినందనలు తెలిపింది. ఈ కార్యక్రమంలో వివిధ బ్రాంచీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశిన 'మాజీ' లకు ఆ ఒక్కరోజు దర్శనం నిల్

ఏకాదశి నుండి తొమ్మిదిరోజులు రండి

గోవిందమాల భక్తులూ టోకెన్లు తీసుకోవాలి



**తిరుమల,డిసెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి(జనవరి 10)రోజు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ బ్యూరోక్రాట్లుకు దర్శనాలు ఉండవని టిటిడి సంచలన ప్రకటన చేసింది. అయితే వైకుంఠ ద్వాదశి జనవరి 11వతేదీ నుండి తొమ్మిదిరోజులు(జనవరి 19వరకు)వీరికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామని తెలిపింది. గోవిందమాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శనాలు ఉండవని, ఆ పదిరోజులకు సంబంధించి వైకుంఠ ద్వార దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతించబడుతుందని వెల్లడించారు. జనవరి 10వతేదీ నుండి 19వరకు పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు మినహాయించి మరెవ్వరికీ విఐపి దర్శనాలు ఉండవు. అన్ని ప్రత్యేక దర్శనాలు టిటిడి రద్దు చేసింది. ఆ పదిరోజులు దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తారు. అయితే వైకుంఠ దర్శనం చేసుకునే అవకాశం ఉండదు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సమయం సమీపిస్తోంది. ఇందుకు సంబంధించి టిటిడి అధికారులు పూర్తి కసరత్తు మొదలుపెట్టారు. పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశిగా జనవరి 10వతేదీ, ద్వాదశిని వైకుంఠద్వాదశిగా 11వతేదీ నిర్ణయించారు. శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వారం రానున్న జనవరి 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకోనుంది. రానున్న ఏడాదిలో కూడా పదిరోజులుపాటు వైకుంఠద్వారం తెరచి భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కార్యాచరణ రూపొందించుకుని ప్రస్తుతం ఏర్పాట్లు చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. సామాన్యభక్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంది. పదిరోజులపాటు దాదాపు 7లక్షలమంది భక్తులు ఆరోజుల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం నిమగ్నమవుతోంది. జనవరిలో వైకుంఠద్వారం తెరచి ఉంచే 10వతేదీ నుండి జనవరి 19వరకు పదిరోజుల పాటు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించరు. దర్శన టిక్కెట్,టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు. రాజ్యాంగపరిధిలోని ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్దులు, ఎన్ఆర్ఐలు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్యలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు కేటాయించిన టైమ్‌స్లాట్ టోకెన్లలో నిర్ధేశిత సమయానికే క్యూలైన్లలోనికి చేరుకోవాలని సూచిస్తున్నారు. 3వేలమంది యువ శ్రీవారిసేవకులను, అవసరమైన మేరకు స్కౌట్స్, గైడ్స్‌ను నియమించుకుని వారి సేవలను క్యూలైన్ల నిర్వహణకు వినియోగించుకోనున్నారు.

## రైళ్ల భద్రతపై మార్గదర్శకాలు తప్పక పాటించాలి

### రైల్వే భద్రతా సమావేశంలో జీఎం జైన్ ఉద్ఘాటన

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 30,ప్రభాతవార్త:** రైళ్ల భద్రతా విషయంలో రైల్వే బోర్డు ఆదేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండ పాటించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఉద్ఘాటించారు. రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతా చర్యలపై సోమవారం రైల్ నిలయం నుంచి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అదనపు జీఎం నీరజ్ అగర్వాల్,డిప్యూటీ జీఎం లోకనాథ్ కోట్ల,ఆయా కీలక విభాగాల ప్రధానాధికారులతో డివిజన్‌ల వారిగా రైళ్ల నిర్వహణ,భద్రతలను సమీక్షించారు. భద్రతకు సంబంధించిన సిగ్నలింగ్,ఇంజనీరింగ్,స్టేషన్ ఆస్తులకు సంబంధించిన భద్రత సంబంధిత ఆస్తుల పనితీరుపై దృష్టి సారించి క్షేత్ర స్థాయి తనిఖీలను ముమ్మరం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. యార్డ్ షంటింగ్‌లో పాటించాల్సిన భద్రతా సూచనలపై కూడా చర్చించారు. రైలు రాకపోకలకు ముందు ప్రతి లోకో పైలట్/షంటర్ తప్పనిసరిగా బ్రేక్ పవర్ టెస్ట్ నిర్వహించాలని ఆయన ఆదేశించారు. లోకో పైలట్లు,అసిస్టెంట్ లోకో పైలట్లు, రైలు కార్యకలాపాల పనిలో నిమగ్నమైన భద్రతా సిబ్బందికి రెగ్యులర్ కౌన్సిలింగ్ చేయాలని ఆయన సూచించారు. జోన్‌లో పొగను గుర్తించే పరికరాలు,అగ్నిమాపక యంత్రాలు తదితర భద్రతా సంబంధిత నిల్వలు అందుబాటులో ఉన్నాయని అధికారులు జీఎం జైన్‌కు తెలిపారు. సమావేశంలో హైదరాబాద్,సికింద్రాబాద్,విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజన్‌లకు చెందిన డిఆర్‌ఎంలు,ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీమలో ప్రతి ఎకరాకు నీరివ్వాలన్నదే బాబు లక్ష్యం: కాలవ

**అనంతపురం, డిసెంబరు 30, ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో ప్రధాన నదులను అనుసంధానించడం ఒక్క చంద్ర బాబుకే సాధ్యమని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విశ్వాసం వ్యక్తపరిచారు. ప్రతి ఏటా సముద్రంలో కలిసిపోయే గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుని రాయలసీమను సస్యాశ్యామలం చేయాలన్న చంద్రబాబు తపన ఫలితంగానే గోదావరి క్రిష్ణా పెన్నా నదుల అనుసంధానం జరగబోతోందన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ ప్రకటనలో తెలియజేశారు. ఎప్పటి నుంచో కేవలం ప్రతిపాదనల్లోనే ఉండిపోయిన నదుల అనుసంధాన ప్రక్రియ సీఎం ప్రత్యేక చొరవతో కార్యరూపం దాల్చబోతుండటం హర్షించదగ్గ పరిణామన్నారు. సీమ జిల్లాల్లో ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే సీఎం ఆలోచనకు నిదర్శనమే ఈ నదుల అనుసంధానమని పేర్కొన్నారు. వరద సమయంలో గోదావరి నుంచి రోజుకు రెండు మూడు టీఎంసీల నీటిని మళ్ళించడం వల్ల రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. సుమారు రూ.80వేల కోట్ల వ్యయంతో చేపట్టబోయే ప్రాజెక్టును రాబోయే 3 నెలల్లో ప్రారంభానికి ప్రయత్నిస్తుండటం ముదావహమన్నారు. గోదావరి జలాలతో కృష్ణ డెల్టా, నాగార్జున సాగర్ ఆయకట్టు భూములకు సాగు నీరందంచడం సాధ్యపడుతుందన్నారు. పోలవరం ద్వారా కృష్ణా నదికి గోదావరి జలాలు మళ్ళించడంతో పాటు బొల్లాపల్లి వద్ద జలాశయం నిర్మించి అక్కడ నుండి బనకచెర్ల హెడ్ రెగ్యులేటరుకు నీరు మళ్లిస్తారని వివరించారు. దీని వల్ల 345 టీఎంసీ ల నీరు ఉపయోగించే అవకాశం లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో చెప్పట్టబోయే ఈ ప్రాజెక్టుకు ఏషియన్ బ్యాంక్ ఆర్థిక సాయానికి కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించిందని వస్తున్న వార్తలు రాష్ట్ర ప్రజల్లో ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నాయన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను సీమ జిల్లాలకు ఎక్కువ శాతం ఉపయోగించే వీలు కల్పించే ఈ బృహత్తర పథకంతో సీమ భవిష్యత్తు పూర్తిగా మారిపోతుందని కాలవ అభిప్రాయపడ్డారు. హంద్రీనీవా, గాలేరునగరి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు.



## రేవ్ పార్టీపై పోలీసు దాడులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ప్రభాతవార్త:** రాజనగరం నియోజవర్గం కోరుకొండ మండల పరిధి బూరుగుపూడిలోగల నాగసాయి ఫంక్షన్ హాల్లో ఆదివారం రాత్రి రేవ్ పార్టీపై పోలీసులు దాడులు నిర్వహించి, పలువురుపై కేసు నమోదు చేసినట్లు సిఐ సత్య కిషోర్ పేర్కొన్నారు. సోమవారం స్థానికపోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. రేవ్ పార్టీకి సిద్ధమైన 5గురు యువతులను,13 మంది పురుషులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. విచారణలో భాగంగా ఫెర్టిలైజర్స్ ఏజెంట్స్‌కి రేవ్ పార్టీ ఏర్పాటు చేసినట్లు నిర్ధారణ జరిగిందన్నారు. ఈ దాడుల్లో మద్యంబాటిల్, సౌండ్‌సిస్టం, టేబుల్లను, రూ. 61,000 నగదు, మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు.



## రైతు ఆత్మహత్యలను నిరోధించడంలో బ్యాంక్‌లు మానవీయ కోణంలో స్పందించాలి : రాజశేఖర్

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతిధి:** రైతు ఆత్మహత్యలను నిరోధించడంలో బ్యాంక్‌లు మానవీయ కోణములో స్పందించాలని వ్యవసాయ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ అన్నారు. రాష్ట్రంలోని వ్యవసాయాధికారులతో రాజశేఖర్ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు , కమిషనర్ ఉద్యాన శాఖ శ్రీనివాస్,రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కన్వీనర్ సి.భాస్కరరావు ,వ్యవసాయ ఉప సంచాలకులు పద్మావతి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్లు, వివిధ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల అధిపతులు పాల్గొన్నారు. రాజశేఖర్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులలో తరచుగా ఏర్పడుతున్న తుఫాన్లు ,అధిక వర్షాల కారణంగా వ్యవసాయము ఆటుపోట్లకు గురవుతూ వున్న ప్రస్తుత పరిస్థితులలో, రైతులు వారి మనోధైర్యం కోల్పో కుండా వారిలో భరోసాను ,మానసిక ధైర్యం పెంచెవిధముగా బ్యాంకర్లు,వ్యవసాయ సిబ్బంది రైతులకు పూర్తిస్థాయి తోడ్పాటు అందించాలని తెలిపారు. వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావుమాట్లాడుతూ ,రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శక సూత్రాలను అనుసరించి రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల నుండి రైతులకు ఎటువంటి హామీ, పూచీకత్తు లేకుండా రుణాన్ని 1,60,000/నుండి 2,00,000వరకు పెంచిన విషయాన్ని, రుణాన్ని తిరిగి చెల్లించడం ద్వారా బ్యాంకర్లు రైతులకు అందించే ప్రోత్సహకాలపై వ్యవసాయ సహాయకులు ద్వారా మరింత చైతన్యం కలిగిస్థామని తెలిపారు. రాష్ట్ర బ్యాంకర్ల కన్వీనర్ సి భాస్కర రావు మాట్లాడుతూ రైతులకు పూర్తిగా మానవీయ కోణంలో సహకారం అందిస్తామన్నారు.

వార్త

జీవితంలో స్వయంగా పైకి వెళ్లినవాడు వినమ్రంగా ఉంటాడు. అణుకువగా జీవించేవాడే పైకి వెళ్లగలడు.

-హెర్జన్

# విషాద వీడ్కోలు..

ఈ ప్రపంచానికి రెండువేల ఇరవైనాలుగు ఆంగ్ల సంవత్సరం వెళ్తూ వెళ్తూ ఒకే వారంలో మూడు విమాన ప్రమాదాల్ని, దాని వెంబడి విషాదాన్ని, దాని తాలూకు వివాదాల్ని వదిలేసి వెళ్తోంది. గగనతలం లో జరిగే విమాన ప్రమాదాలకు ఒక లెక్క, తీరా కాస్సేపట్లో నేలకు దిగుతుండగా రన్ వే మీద జరిగే ప్రమాదాలకు ఒక లెక్కా ఉంటుందన్నది తెలిసిందే. రన్ వే మీద కాసేపట్లో దిగుతామనే ఆనంద సమయంలో మృత్యువు చుట్టుముడితే ఆ ప్రమాద ఘంటికలు ఎలా ఉంటాయో చూసేవారికి వళ్ళు గగుర్పొడుస్తుంది. ఒక్క రోజు ముందు ఆదివారం తాజాగా దక్షిణ కొరియా మయూన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో జరిగిన ప్రమాదానికి కారణాలు ఏమైనా 179 మంది బుగ్గిపాలయ్యారు. ల్యాండింగ్ గేర్ వైఫల్యంతో అదుపు తప్పి ఈ ప్రమాదం జరిగి, ఇందులో ప్రయాణికులంతా సజీవ దహనమయ్యారన్న వార్తలు వినగానే ప్రపంచం విస్మయం చెందింది. ప్రయాణికులు ఏ ప్రాంతం వారైనా, ఎవరైనా వారి ప్రాణాలు పోయినప్పుడు ప్రపంచం తల్లడిల్లిపోతుంది. ఆ క్షణం దురదృష్టం ఆవహించినప్పుడు ఏం జరగాలో అదే జరిగింది. ఏటీసీ నుంచి బార్డర్ స్ట్రైక్ వార్నింగ్ వచ్చింది. అలాంటి సందర్భంలో మరో రన్ వే పైకి దిగాల్సి ఉంటుంది. కానీ అలా దిగలేని పరిస్థితి ఉందంటూ పైలట్ కూడా ఏటీసీకి సమాచారం అందించినా సమయం, సందర్భం కలిసి రాక బూడిదలో కలిసిపోయారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, వాటిని నిరోధించడం ఎవరికీ సాధ్యం కాదు. ఎవరి తరం కాదు. కొన్ని మానవ తప్పిదాలైతే, మరికొన్ని సాంకేతిక లోపాలు, ఏవి ఎప్పుడు ఎలా చుట్టుముడతాయో చెప్పనలవి కాదు. కాసేపట్లో రన్ వే మీదకు దిగుతుండగా విమానం ముందు భాగంలోని ల్యాండింగ్ గేర్ తెరుచుకోలేదు. నిప్పు రవ్వలు పైకెగసి మంటలు చెలరేగాయి. ఆ సమయంలో దూసుకెళ్తున్న విమాన వేగాన్ని నియంత్రించడం సాధ్యం కాలేదు. దాంతో ఎదురుగా ఉన్న గోడను ఢీకొని నిప్పు రవ్వలు లేచాయి. అప్పుడు చెలరేగిన మంటల్లో 179 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ప్రపంచంలో గగనతల పర్యాటకం విస్తరించినందుకు సంతోషించాలో, విషాద వార్తలు వినాల్సి వస్తోందని బాధపడాలో తెలియని పరిస్థితి. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ నుండి బయలుదేరిన జేజు ఎయిర్వేస్‌కు చెందిన విమానానికి జరిగిన ప్రమాదాన్ని విశ్లేషిస్తే దాని నావిగేషన్ వ్యవస్థ ఫైల్ అయ్యి, ల్యాండ్ అయ్యే సమయంలో ఒక్కసారిగా పేలిపోయింది. అదుపు తప్పడం వల్లే ఈ ఘోర ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మాత్రమే మృత్యుంజయులు. అదొక అద్భుతం. వీరిలో అత్యధికులు దక్షిణ కొరియా పౌరులే.

ఈ ప్రమాదానికి ల్యాండింగ్ గేర్ వైఫల్యమేనని విమాన ప్రయాణ సంస్థ స్పష్టం చేసింది. సారీ చెప్పింది కూడా. ల్యాండింగ్ గేర్ మూసి ఉండగా ప్రమాదంలో మృతి చెందిన వారెవరి మృతదేహాలు ఆనవాలు లేకుండా పోయాయి. ఈ ప్రమాదంలో మృతులకు పరిహారం మాటెలా ఉన్నా వారి పట్ల పోప్ ఫ్రాన్సిస్, జపాన్ ప్రధాని, థాయిలాండ్ ప్రధాని వంటి వారు సైతం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విమాన ప్రమాద కారణాలను బ్లాక్ బాక్స్ డేటా మాత్రమే విశ్లేషించగలదు. ప్రమాదం జరిగిన సందర్భం కన్నా ప్రమాదాలు జరగకుండా నివారించగలిగిన యాంత్రిక వ్యవస్థ అందులో లేకపోవడమే బాధాకరం. 1997లో కూడా 228 దక్షిణ కొరియా విమాన ప్రయాణికులు విమానం కూలిన ఘటనలో మూల్యం చెల్లించుకున్నారు. ఈ ప్రమాదం జరిగిన కాసేపటికి ఆదివారం మరో రెండు విమాన ప్రమాదాలలో కెనడా, నార్వేల వారు ప్రమాదం అంచును తాకి వచ్చారు. హాలిఫాక్స్ ఎయిర్ పోర్ట్‌లో ఎయిర్ కెనడా విమానం ప్రమాదం నుంచి తప్పించుకొని అత్యవసర లాండ్ అయ్యింది. రాయల్ డచ్‌కు చెందిన విమానం ఒకటి నార్వేలోని టోర్ఫ్ విమానాశ్రయ రన్ వే పై హైడ్రాలిక్ ఫెయిల్యూర్ వలన అదుపు తప్పింది. ఈ మధ్యనే రష్యా గగనతలంపై జరిగిన విమానం కూలిపోయి 38 మంది చనిపోవడంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అజెర్బైజాన్ అధ్యక్షుడు అలియెవ్‌కు క్షమాపణలు చెప్పారు. ప్రమాదానికి రష్యాయే కారణమని వస్తున్న ఆరోపణల్ని మాత్రం అంగీకరించలేదు. తామే బాధ్యులమని ప్రకటించలేదు. ఉక్రెయిన్ డ్రోన్లను అడ్డుకునేందుకు రష్యా గగనతల రక్షణ వ్యవస్థలు చేసిన ప్రయత్నంలో ఈ విమానం కూలిపోయి ఉంటుందని ఆరోపణలు మాత్రం సజీవమే. దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత దక్షిణ కొరియాకు సంబంధించి ఇదే పెద్ద ప్రమాదం. ఇదే సమయంలో మరో ప్రమాదం కూడా రికార్డు అయ్యింది. ఐదుగురు అమెరికన్ పౌరులతో నేపాల్‌లోని లుక్ల నుంచి ఖాట్మండు బయలు దేరిన ప్రైవేట్ హెలికాప్టర్‌కి కూడా ఇలాంటి తిప్పలు తప్పలేదు. దానికీ ఓ పక్షి కారణమని కొట్టి పారేశారు. ఏది ఏమైనా, ఏదైనా పక్షిని ఢీ కొనడం వల్లనే ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తాయని చెప్పేవన్నీ అవగాహన లేకనే. అలా జరిగి ఉండవని చెప్పలేం.. గగనతలం దాటి వచ్చాక రన్ వే మీద జరిగే ప్రమాదాలన్నీ సాంకేతిక పరమైనవే. గగనతలంలో పయనించే విమానాలపై చైనా, రష్యా వంటి దేశాల నిఘా ఉంటుందనుకున్న సందేహాల మధ్య ఎలాంటి ప్రమాదాలు జరిగినా చర్చనీయాంశంగానే ఉండడం విశేషం. ఈ పరిస్థితుల నేపథ్యంలో అంతర్జాతీయ విమానాల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తమౌతోంది.

ఒకడు ఒకసారి నిన్ను మోసం చేస్తే అది వాడి తప్పు. రెండోసారి మోసపోతే అది నీ తప్పు.



వివేకానందుడు

కష్టానికీ, సుఖానికీ మూలం భావన, భావనకి మూలం మనస్సు. కనుక మనస్సును నియంత్రించుకోవాలి.



గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### మహా కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు నడపాలి

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్ (అలహాబాద్) లో వచ్చే నెల జనవరి 13వ తేదీ నుండి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు జరగనున్న మహా కుంభమేళాకు 40 కోట్ల మందికిపైగా యాత్రికులువస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తోంది. కొన్నిశతాబ్దాల చరిత్ర ఉన్న ఈ కుంభమేళాకు పుణ్యస్నానాలు ఆచరించేందుకు మరీ ముఖ్యంగా యాత్రికులు తరలి వెళుతుంటారు. ఈ విషయంలో రెండు రాష్ట్రప్రభుత్వాలు అలహాబాద్‌కు ప్రత్యేకరైళ్ల నడపాలని యాత్రికులు అంతాకోరుకుంటున్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వే శాఖకు దిశానిర్దేశం చేసి మహా కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు నడిపే దిశగా చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా

### దళితులపై ఆగని దాడులు!

అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలంలో విధి నిర్వహణలో ఉన్న దళిత ఎంపిడిఓ పై వైకాపా నేతలు భౌతిక దాడులకు పాల్పడినదురాగతం క్షమించరాని నేరం. గతంలో, కొవిడ్ వైరస్ ఉధృతంగా ఉన్న కాలంలో మాస్క్ అడిగినందుకు దళితవైద్యులు సుధాకర రావు గారిని వైకాపా పాలకులు ఎన్నో వేధింపులకు గురి చేశారు. అప్పటి నుంచి దళితులపై వైకాపా అరాచకాలకు హద్దూ అదుపూ లేకుండా పోయింది!ఇలాదౌర్జన్యాలు కొనసాగుతున్నా దళిత సంఘాలు స్పందించక పోవడం ఆశ్చర్యంగా ఉంది? మరి ఈ సంఘాలు ఎవరికోసం పని చేస్తున్నాయో దళిత సోదరులు సమీక్షించుకోవాలి! అలాగే ప్రభుత్వం కూడా ఇలా దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### మీటింగ్‌లు ఎందుకు?

సంధ్యథియేటర్ సంఘటనదరిమిలాతెలుగు సినీ పరిశ్రమ పెద్దలు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి గారితో డిసెంబరు26వ తేదీన సమావేశంజరిపారు. అందులో రేవంత్ రెడ్డి గారిదే పైచేయి అయింది. బెనిఫిట్ షోలు, టిక్కెట్ల ధర పెంపువంటివి ఇక ముందుఉండవని కుండబద్దలు కొట్టినట్లుచెప్పారు. అల్లుఅర్జున్‌ప్రస్తావనే ఆ మీటింగ్‌లో చోటుచేసుకోలేదు. మరిసినీప్రముఖులుఎందుకు వెళ్ళినట్టు?

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

### పక్కదారి పడుతున్న బియ్యం

రాష్ట్రంలో గోదాములలో నిల్వ ఉండవలసిన రేషన్ బియ్యం మాయమైన ఘటనలు నిత్యం వెలుగు చూస్తున్నాయి. ఇందుకు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ అధికారులే బాధ్యత వహించాలి. అలాగే పలువురు వైకాపా నేతలు రాజకీయాధికారాన్ని అడ్డుపెట్టుకునిఅక్రమాలకు పాల్పడినట్లు పత్రికాకథనాలు ధృవ పరుస్తున్నాయి. అయితే దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్న చందంగా అధికారులు, వైకాపా నేతలు అక్రమాలకు పాల్పడినట్లు స్పష్టంగా తెలుస్తుంది. వారిని రక్షించడానికి కొందరు కూటమి నేతలు, పోలీసులు శతవిధాలా ప్రయత్నిస్తున్న వార్తలు విస్తుగొలుపుతున్నాయి! ముఖ్యమంత్రి ఈ విషయంలో మరింత జాప్యం జరగకుండా దోషులను వెంటనే అరెస్ట్ చేయాలిభారీ జరిమానాలు విధించి జరిగిన నష్టాన్ని పూర్తిగా రాబట్టాలి!

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### పెరుగుతున్న వైద్యం ఖర్చులు

దేశంలో నానాటికీ పెరుగుతున్నవైద్యం ఖర్చులపట్ల సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ వైద్యం పేరిట జరిగే వ్యాపారానికి కళ్లెంవేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఆస్పత్రి ఫీజులు అందుబాటులో ఉండే విధంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ నిబంధనలను కఠినంగా అమలు చేయాల్సిందిగా సుప్రీం కోర్టుకేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం శుభపరిణామం. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకంలో పేర్కొన్న ప్రామాణిక ఫీజులను అమలు చేసేందుకు తగు నియమ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం 14 ఏళ్ల క్రితం రూపొందించింది. ఈ నేపథ్యంలో దేశంలో పెరుగుతున్న వైద్యం ఖర్చులను నియంత్రించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### తెలుగు భాష ఘోష

తెలుగు భాషకు మళ్లీ పునర్వైభవం సాధ్యమేనా? అంటే కొంత వరకూసాధ్యమేనని అనిపిస్తుంది. తెలుగుసాహిత్యం కనుమరుగుకావడం గమనార్హం. రచయితలు కవులు వారి గ్రంథాలను ముద్రించుకునికొనేవారులేకఎంతో నిరుత్సాహానికి గురవుతారు. ప్రభుత్వం సినీమా వాళ్లకు ఇచ్చే గొప్ప రాయితీలు ఆఫర్లు పుస్తకాలకు రచయితలకు కవులకు ఇవ్వాలి. అప్పుడే. అంపశయ్యపై ఉన్నతెలుగుభాషకు జీవంవస్తుంది. పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు భాషకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

- శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)


# ఆర్థిక సంస్కరణలవేత్త మన్మోహన్

**అప్పటి ప్రతిపక్షాలు యు.పి.ఏ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసినా, ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా, మౌనమే సమాధానంగా తనదైన బాణీలో ఆర్థికసంస్కరణలు కొనసాగిస్తూ, దేశాన్ని ఆర్థిక మాంద్యానికి గురికాకుండా కాపాడారు. మధ్యతరగతి రైతన్నలు అప్పుల బాధలుపడలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న సమయంలో ఎన్నికల్లో అప్పటి కాంగ్రెస్ నాయకత్వం ఇచ్చిన హామీ మేరకు దేశవ్యాప్తంగా మూడు కోట్లమంది రైతులకు సుమారు 72వేలకోట్ల రుణమాఫీ చేయడం జరిగింది. ఈ కారణంగానే కాంగ్రెస్‌సారథ్యంలో యు.పి.ఏ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి రాగలిగింది. మన్మోహన్‌సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైనది. ఒక ఆర్థికవేత్త ప్రధాని కాగలిగితే దేశం ఎలా అభివృద్ధి చెందుతుందో మన్మోహన్ సింగ్ నిరూపించారు.**



సుంకవల్లి సత్తిరాజు

భారతదేశం ఐదవ ఆర్థిక వ్యవస్థగా అవతరించి, మరో కొద్ది సంవత్సరాల్లో మూడవ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందబోతుంది. ఆంగ్ల పాలకుల దోపిడీతో ఆర్థికంగా విచ్ఛిన్నమైన భారత దేశం స్వాతంత్ర్యానంతరం కూడా కోలుకోవడానికి చాలా కాలంపట్టింది. దశాబ్దాల తరబడి నిరక్షరాస్యత, నిరుద్యోగం, ఆకలి వంటి సమస్యలతో దేశం అతలాకుతలమైనది. ఆంగ్ల పాలకులు దేశాన్ని వదలిపెట్టినా, వారి అవశేష జాడ్యాలు దేశాన్ని పట్టిపీడించాయి. కుల, మత వర్గ వైషమ్యాలు, ప్రాంతీయ బేధాలు దేశ ఐక్యతను దెబ్బతీసాయి. పొరుగు దేశాలు భారత్‌ను ఆర్థికంగా ఎదగనీయకుండా అష్టదిగ్బంధనం చేసాయి. యుద్ధాలతో, ఉగ్రవాదంతో దేశాన్ని ఊపిరాడనీయకుండా చేసాయి. రాజకీయ అస్థిరత దేశాన్ని ఆర్థికంగా నిలదొక్కుకోకుండా చేసిన సందర్భాలున్నాయి. అయినప్పటికీ దేశం అంచెలంచెలుగా ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగింది. దేశం ఆహారోత్పత్తిలో స్వయం స్వావలంభన సాధించింది. అక్షరాస్యత పెరిగింది. యువశక్తి దేశానికి ఎంతగానో వినియోగపడింది. పి.వి. నరసింహారావు, మన్మోహన్ సింగ్, వాజ్ పేయి, నరేంద్ర మోడీలు దేశాన్ని ఆర్థికంగా ముందుకు నడిపించడంతో ప్రపంచం భారతదేశం వైపు దృష్టిసారించింది. ఒక్క అడుగు వంద అడుగుల దూరాన్ని చేరడానికి మార్గనిర్దేశనం చేస్తుంది. ఒక్క ఆలోచన దేశ ఆర్థిక స్వరూపాన్ని సమూలంగా మార్చేస్తుందని చెప్పడానికి పి.వి. నరసింహారావు, మన్మోహన్ సింగ్‌ల దార్శనికత నిరూపించింది. వారి ఆలోచనలే ఆచరణ రూపం ధరించి, దేశం ఆర్థికంగా పురోగతి సాధించింది. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా పనిచేసిన మన్మోహన్ సింగ్‌ను రాజకీయాల్లోకి తెచ్చి, రాజ్యసభకు ఎంపిక చేసి, తన క్యాబినెట్‌లో ఆర్థికశాఖామంత్రిగా సముచిత స్థానమిచ్చి, దేశ ఆర్థికప్రగతికి బాటలు వేసిన పి.వి. రాజకీయ చాణక్యం దేశాన్ని ప్రపంచ పటంలో సమున్నతంగా నిలబెట్టింది. నాటి పి.వి నరసింహారావు నిర్ణయమే మన్మోహన్ సింగ్ లాంటి ఆర్థికవేత్తను దేశానికి పరిచయంచేసి, ఆర్థిక సంస్కరణల వేగాన్ని పెంచింది. భారతదేశం ఆర్థికంగా దెబ్బతిన్న పరిస్థితుల్లో దేశాన్ని ఎలా సమస్యల సంక్షోభం నుండి విముక్తి కలిగించాలో తెలియక అనేకమంది తలలు పండిన మేధావులు తలలుపట్టుకుని, ఆవేదన చెందుతున్న పరిస్థితుల్లో ఈ దేశానికి ముగ్గురు వ్యక్తులు ఆశాదీపంలా కనిపించారు. వారి మేథస్సు దేశాభివృద్ధికి ఎంతగానో ఉపకరించింది. పి.వి. నరసింహారావు, ప్రణబ్ ముఖర్జీ, మన్మోహన్ సింగ్‌లు దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి అహరహం శ్రమించారు. ఈ ముగ్గురు రాజనీతిజ్ఞులు తమ అపారమైన మేథాసంపత్తితో దేశాన్ని వివిధ రంగాల్లో ప్రగతి పథంలో నడిపించారు. పి.వి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు దేశ ప్రధానులుగా పని చేయగా, ప్రణబ్ ముఖర్జీ భారత దేశానికి రాష్ట్రపతిగా పనిచేసి, దేశ ఔన్నత్యాన్ని దశదిశలా వ్యాపింప చేసారు. దేశం అనేక సమస్యలతో అట్టుడికిపోతున్న తరుణంలో అప్పటి ప్రతిపక్ష నాయకుడు, మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీని ఎల్.టి.టి.ఇ తీవ్రవాదులు పాశవికంగా హత్యచేసిన సందర్భంలో దేశంలో అనేక అలజడులు చెలరేగాయి. రాజకీయ సన్యాసం స్వీకరించాలని భావించి, స్వరాష్ట్రానికి పయనమవుతున్న సందర్భంలో రాజీవ్‌ఆకస్మిక మరణ వార్త పి.వి. నరసింహారావును తన నిర్ణయంమార్చుకునేలా చేసింది. అనుకోని పరిస్థితుల నేపథ్యంలో పి.వి. నరసింహారావు 1991వ సంవత్సరంలో దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి, మైనార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తన దైన శైలిలో చాకచక్యంగా నడిపి, ఆర్థికంగా అస్తవ్యస్తంగా మారిన భారత దేశాన్ని తన ఆర్థిక సంస్కరణలతో గట్టెక్కించారు. 1996, 1998, 1999 సంవత్సరాల్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వాజ్‌పేయి ప్రభుత్వం పి.వి ఆర్థిక సంస్కరణలను కొనసాగించింది. పి.వి. క్యాబినెట్‌లో ఆర్థికశాఖను నిర్వహించి, 2004వ సంవత్సరంలో భారత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన మన్మోహన్ సింగ్ పది సంవత్సరాలు ఆ పదవిలో కొనసాగారు. కాంగ్రెస్ నేతృత్వంలో నియు.పి.ఎ ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపించి తన ఆర్థిక శాస్త్ర ప్రావీణ్యాన్ని రంగరించి దేశాన్ని ముందుకు నడిపించారు. ఆర్థిక సంస్కరణల విషయంలో వెనుకంజ వేయకుండా దేశఆర్థిక స్థితిగతులను మెరుగుపరచి, ప్రఖ్యాతి గాంచిననేత మన్మోహన్ సింగ్, అంగబలం, అర్థబలం ఎన్నికల రణరంగాన్ని శాసిస్తున్న నేపథ్యంలో ప్రజాక్షేత్రంలో పాల్గొని ఎన్నికల్లో గెలవలేని నిస్సహాయులైన మహామహులెంతో మంది తమ మేథస్సును దేశానికి ఉపయోగించలేని నిరుత్సాహంతో మనోవ్యాకులతకు గురవుతున్న సమయంలో ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గనకుండా పలు పర్యాయాలు రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై కేంద్ర ప్రభుత్వంలో కీలకమైన ఆర్థిక శాఖను నిర్వహించి, ఆ తర్వాత రాజ్యసభ సభ్యునిగానే దేశానికి రెండు పర్యాయాలు ప్రధానిగా పనిచేసిన ఘనత మన్మోహన్ సింగ్‌కు మాత్రమే దక్కింది. పి.వి. నరసింహారావు చూపిన బాటలోనడిచి, అపారమైన మేథస్సుతో, భారత దేశ ఆర్థిక వ్యవస్థను వినూత్నమైన పంథాలో ముందుకు నడిపించిన మన్మోహన్ సింగ్‌ను అంతర్జాతీయ మీడియా విశేషంగా కీర్తించింది. మన్మోహన్ సింగ్‌ను హేళన చేసిన వారంతా ఆయన ఆర్థికశాస్త్ర ప్రావీణ్యతను ప్రశంసించక తప్పలేదు. సరళీకృత ఆర్థిక విధానాలతో, ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టడానికి మన్మోహన్ సింగ్ చేసిన కృషిని మరువలేం. మన్మోహన్ సింగ్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌గా, యు.జి.సి ఛైర్మన్‌గా, ప్రణాళికాసంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా పనిచేసి విశేషమైన సేవలందించారు. సమాచార హక్కు చట్టం, ఉపాధిహామీ పథకం తెచ్చిన ఘనత ఆయనదే. అస్సాం, రాజస్థాన్‌లనుండి రాజ్యసభకు ఎన్నికై, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసారు. నేడు దేశ ప్రజలకు ఆధారమైన, కీలకమైన ఆధార్ కార్డు మన్మోహన్ హయాంలోనే ప్రారంభించబడింది. పి.వి.మన్మోహన్‌ల కాంబినేషన్ దేశ ఆర్థికగమనాన్ని సమూలంగామార్చేసింది. ప్రపంచం నివ్వెరపోయేలా పి.వి మన్మోహన్‌ల ద్వయం భారత్ ఆర్థికంగా దూసుకుపోవడానికి పనిచేసింది. యు.పి.ఏ 1, యు.పి.ఏ2 ప్రభుత్వాలు భారత ఆర్థికదిశను సమూలంగా మార్చేసాయి. కేంబ్రిడ్జ్, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాల్లో చదివి, ఆర్థిక నిష్ణాతుడిగా, మేధావిగా పేరొందిన మన్మోహన్ జీవితం బాల్యదశలో చాలా ఒడిదుడుకులకు లోనైనది. పేదరికం వెంటాడింది. మన్మోహన్ సింగ్‌లోని పట్టుదల, సంకల్పం అత్యున్నతమైన విశ్వవిద్యాలయాల్లో ప్రవేశానికి దోహదపడింది. కష్టకాలంలోనే మన్మోహన్ ఆర్థిక నైపుణ్యత భారత దేశానికి కలిసివచ్చింది. ఆర్థికపరమైన అనేక విషయాలపై మన్మోహన్ సింగ్ అనేక వ్యాసాలు వ్రాసారు. పలు అవార్డు లతో ఆయనను సత్కరించారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఆయన పాల్గొనకపోయినా, ఆర్థిక శాస్త్రంలో ప్రావీణ్యమే మన్మోహన్‌సింగ్ ప్రధాని కావడానికి దోహదం చేసింది. అజాతశత్రువుగా ఆయన పార్టీలకతీతంగా పలువురి ప్రశంసలనందుకున్నారు. దేశంలో చరవాణి సాంకేతిక విప్లవం వైపు పయనించడానికి మన్మోహన్ విశేష కృషిచేసారు. లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా ప్రభుత్వం సహాయం అందించడానికి డిబిటి ప్రక్రియకు శ్రీకారం చుట్టిన ఘనత ఆయనదే. మన్మోహన్ హయాంలో అనేక అవినీతి ఆరోపణలొచ్చినా, ఎవరూ ఆయన నిజాయితీని శంకించే సాహసం చేయలేకపోయారు. అప్పటి ప్రతిపక్షాలు యు.పి.ఏ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసినా, ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా, మౌనమే సమాధానంగా తనదైన బాణీలో ఆర్థిక సంస్కరణలు కొనసాగిస్తూ, దేశాన్ని ఆర్థికమాంద్యానికి గురికాకుండా కాపాడారు. మధ్యతరగతి రైతన్నలు అప్పుల బాధలుపడలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న సమయంలో ఎన్నికల్లోఅప్పటి కాంగ్రెస్ నాయక త్వం ఇచ్చిన హామీమేరకు దేశవ్యాప్తంగా మూడు కోట్లమంది రైతులకు సుమారు 72వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగింది. ఈ కారణంగానే కాంగ్రెస్‌సారథ్యంలో యు.పి.ఏ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి రాగలిగింది. మన్మో హన్ సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైనది. ఒక ఆర్థికవేత్త ప్రధాని కాగలిగితే దేశం ఎలా అభివృద్ధి చెందుతుందో మన్మోహన్ సింగ్ నిరూపించారు. ●



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

# మారని రష్యా, ఇజ్రాయెల్ వైఖరి

కనుమ ఎల్లారెడ్డి


రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇజ్రాయెల్ నేత నెతన్యాహు మరణహోమం సృష్టిస్తున్నారు. అటు ఉక్రెన్, గాజా చిగురుటాకుల వణికిపోతున్నాయి. గాజాలో పసిపిల్లల మరణాలు కళ్ల నీళ్లు తెప్పిస్తున్నాయి. ఉక్రెన్‌లో కూడా అంతే. కాకపోతే గాజా కంటే కొంచెం ఉక్రెన్‌మేలేమో. పుతిన్ మరీ తెగబడుతున్నాడు. క్రిస్మస్‌రోజు కూడా ఉక్రెన్‌పై దాడి చేయడం అతని మారణహోమానికి పరాకాష్ట. ఇక ఇజ్రాయెల్ అయితే కన్నుమిన్ను గానక, పసిపిల్లలు అనిచూడక రెచ్చిపోతోంది. గాజాలో దాదాపు 15,000 వేలమంది పిల్లలు మృతి చెందడం ఆవేదన కలిగిస్తోంది. వాళ్లు ఏమి పాపం చేశారని అని ప్రశ్నిస్తే జవాబు దొరకని ఇజ్రాయెల్‌మౌనంగా ఉంది. ఇజ్రాయెల్ అప్పటికి ఇప్పటికీ చెబుతున్నది ఒక్కటే. హమాస్ చెరలో ఉన్న మా పౌరులను విడుదల చేయాలని, కాని హమాస్ ఆ విధంగా ప్రయత్నం చేయడంలేదు. ఎందుకంటే నేతన్యాహు హమాస్‌ను అంతం చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నాడు. ఒకవేళ హమాస్ ఇజ్రాయెల్ పౌరులను విడుదల చేసినా, మా అంతానికి నెతన్యాహు పూనుకుంటాడు. ఇదే ఇద్దరి మధ్య ప్రధాన అవరోధంగా ఉంది. ఇక్కడ హమాస్ ఆలోచన చేయాలి. పసి పిల్లలను దృష్టిలో పెట్టుకుని మానవతా దృక్పథంతో నడచుకోవాలి. రాజీ ప్రతిపాదన చేయాలి. పౌరులను విడుదలచేస్తాం, మా అభివృద్ధికి, మనుగడకు భరోసా ఇవ్వాలని, మా సంక్షేమం కొరకు చర్యలు తీసుకోవాలని కోరవచ్చు. కాని ఇజ్రాయెల్ ఇవి ఒప్పుకోదు. మొండిగా ముందుకుపోతుంది. తమ దాడిలో పిల్లలు మరణిస్తున్నారా అని చూడదు. ఎక్కడ పడితే అక్కడ దాడులుచేస్తోంది. ఆసుపత్రులపై కూడా దాడి చేయడం హేయం. నేతన్యాహు మారాలి. జీసెస్ నడయాడిన ప్రాంతంలో ఒక రాజీమార్గం తీసుకురావాలి. శాంతి బాట పట్టాలి. కాని నెతన్యాహు మాత్రం హమాస్‌ను మట్టుపెట్టే పట్టు వీడటం లేదు. ఇప్పటికే దాదాపు 45వేల పాలస్తీనీయులు మరణించడం కంట తడిపెట్టించడమే జరుగుతోంది. పిల్లలు మరణించడం పలువురిని వేధిస్తోంది. వారు ఆడుకునే ప్రాయంలో బిక్కు, బిక్కుమంటూ చూస్తున్నారు. ఏ పాపం తెలియని వాళ్లపై కరుణచూపించాల్సిన బాధ్యత ఇజ్రాయెల్ పైఉంది. ఇక రష్యా, ఉక్రెన్‌పై చేస్తున్నదాడి తీవ్ర రూపం దాలుస్తోంది. క్రిస్మస్ రోజే ఉక్రెన్‌పై దాడి చేయడం ఊహించని పరిణామం. పండుగ అని కూడా పుతిన్ చూడలేదు. ఎంతో మంది ఉక్రెన్ పౌరులు క్రిస్మస్ రోజు గాయపడ్డారో తెలియడం లేదు. ఒకప్రక్క పోప్ సందేశం నీరు గారిపోతోంది. సఖ్యత, సహకార ధోరణిదేశాలు అలవర్చుకోవాలి. సౌభాతృత్వం తో మసలుకోవాలి అనేది పోప్‌సందేశం. ఈ సందేశాలు ఏవి రష్యాకు కాని, ఇజ్రా యెల్‌కు కాని, ఉక్రెన్‌కు కాని పట్టడం లేదు దాడులు, ప్రతిదాడులతో రెచ్చిపోతున్నాయి. శాంతిని కాంక్షి ంచే ఐక్యరాజ్య సమితి చేష్టలుడిగి చూస్తోంది. దేశాల పట్ల కఠిన నిర్ణయాలు అది తీసుకోలేక పోతోంది. శాంతి కోసమే అది ఆవిర్భవించింది, దానిలక్ష్యం నెరవేరడం లేదు. ఇక ఎందుకు ఐక్య రాజ్యంఅనే ప్రశ్న ఉదయిస్తోంది. అగ్రరాజ్యం ఉక్రెన్‌కు, ఇజ్రాయెల్‌కు సహాయం చేయుట మానుకోవాలి. వాటికి సహాయం చేసే బదులు దాడులు వద్దని చర్చలు జరుపుట మేలు కదా. ఐక్యరాజ్య సమితి కఠిననిర్ణయం తీసుకుంటేమద్దతుఇవ్వాలి. లేకుంటే ఐక్యం అనే పదానికి అర్థంఉండదు. ఇప్పటికే రష్యా, ఉక్రెన్, పాలస్తీన నష్టాన్ని చవిచూ స్తున్నాయి. అభివృద్ధి, పౌరుల సంక్షేమం ఎవరికీ పట్టని విధంగా ఉంది. ఇలా ఎన్నేళ్లు సాగుతుందో చెప్పడం కష్టం. దేశాలను శాసించే అగ్రరాజ్యం తన వైఖరిని ప్రకటించి, అందరికీ ఆమోదమైన మార్గం ప్రస్తావనకు తేవాలి. ఏ దేశ భద్రతకు ఇబ్బంది లేకుండా అన్ని దేశాలను సమదృష్టితో చూడాలి. ముఖ్యంగా భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్యదేశాలు ఒక చోట సమావేశమై స్నేహ పూర్వక వాతావరణం సృష్టించాలి. ఇక్కడ రాజకీయాలు పనికి రావు. రాజకీయాలు ప్రక్కన పెట్టి దేశ నేతలు నిర్ణయాలు తీసుకోవాలి. ప్రపంచ శాంతికి ఐదు దేశాల నేతలు ఒక్కటిగా చేతులు కలపాలి. విశ్వంశాంతిగా ఉండాలి అనే నిర్ణయానికి కట్టుబడి ఉండాలి. ఆ ఐదు దేశాలు ఒక్కటిగా ఉంటే ఇక యుద్ధలే ఉండవు. వివిధ దేశాల పౌరులు సంతోషిస్తారు. యుద్ధాలు, దాడులు, కాల్పులు లేని విశ్వాన్ని మనం కోరుకుందాం. ●

# వ్యవసాయ రంగమే దేశాభివృద్ధికి కీలకం



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

సాధారణంగా దేశాభివృద్ధికి పారిశ్రామిక, సేవలరంగం కీలకమైనవి. దీనికి భిన్నంగా మన దేశంలో వ్యవసాయ రంగమే కీలక రంగంగా మారింది. మూలధన సాంద్రత సాంకేతిక పరమైన వనరుల ఉపయోగంతో పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలు పెరగక సేవల రంగంలో నైతే మానవ వనరుల నైపుణ్యత అంతంత మాత్రంగా ఉండడం వలన సేవల రంగం పురోగమనం స్వల్పంగానేఉంది. ఫలితంగా దేశప్రగతికి వ్యవసాయ రంగమే నేడు ఆధారంగా ఉంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక రైతు. 1950లలో 70 శాతం దేశ ప్రజలు వ్యవసాయ రంగం పైనే ఆధారపడి ఉండేవారు. ఆ శాతం 2024 నాటికి 54.6 శాతంగా ఉంది. సాధారణంగా శ్రామికులు వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగానికి, పారిశ్రామిక రంగం నుంచి సేవలరంగానికి బదిలీ అవడం ఆర్థికాభివృద్ధి అని అంటాము. ఆర్థిక వ్యవస్థ పురోగమనంలో ఉందని కూడా చెబుతారు. అయితే దీనికి భిన్నంగా మన దేశంలో ఇప్పటికీ 54.6 శాతం వ్యవసాయ రంగంలో ఆధారపడి ఉన్నారు. వ్యవసాయ రంగమే అత్యధిక ప్రజలకు జీవనాధారంగా ఉన్నది. దేశంలో వ్యవసాయ సాగు భూమి విస్తీర్ణం కూడా అమెరికా, చైనా తరువాత మన దేశంలోనే ఎక్కువ. అయితే రైతులకు ఇచ్చిన హామీలను మన పాలకులు నెరవేర్చనందువలన పెట్టుబడికి చేసిన అప్పుకు వడ్డీ కూడా చెల్లించకపోవడం వలన బాధలతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గత 30 సంవత్సరాలలో రైతులు రైతుకూలీలు నాలుగు లక్షల మంది ఆత్మహత్య చేసుకున్నారని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో డేటా తెలియజేస్తున్నది. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వాలు సరైన గిట్టుబాటు ధరను కల్పించి వాటిని కొనుగోలు చేసినప్పుడే సుభిక్షంగా రైతులు, దేశం కూడా ఉంటుంది. రైతుల ఉత్పత్తులకు మద్దతు ధర లభించకపోవడంతో 1990-91లో వ్యవసాయ రంగం వాటా జిడిపిలో 35శాతం కాగా 2022-23లో 15శాతానికి పడిపోయింది. వ్యవసాయ రంగానిపై ఆధారపడిన శ్రామిక జనాభామాత్రం 60 శాతం వరకు ఉంది. ప్రధానమంత్రి అనేక సందర్భాల్లో దేశంలోని రైతులను ప్రశంసించినప్పటికీ తమ పంటలకు హామీ ధరలు ఉండాలని దీర్ఘకాలంగా చేస్తున్న డిమాండ్ మాత్రం పట్టించుకున్న నాథుడులేడు. ప్రపంచంలో ఎక్కడా మార్కెట్లు రైతులకు అధిక ఆదాయాన్ని అందించడం లేదు. ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో సబ్సిడీ ఆదాయ అంతరాన్నిభర్తీ చేస్తుంది. వ్యవసాయ రాయితీలను అందించడంలో చైనా అగ్రస్థానంలో ఉంది. భారతీయ రైతులు అభివృద్ధి నిచ్చెనలో అట్టడుగున ఉండటమే కాకుండా దాదాపు పాతికేళ్లుగా ఏటా నష్టాలను చవిచూస్తున్నారు. శాశ్వత పేదరికం నుండి రైతులను బయటపడేయడానికి ఏకైక ఆమోదయోగ్యమైన మార్గం వ్యవసాయ ధరలకు హామీ ఇవ్వడం కోసం ఒక చట్టబద్ధత అయిన ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడం కనీస మద్దతు ధర ఎంఎస్‌పి కి హామీ ఇచ్చే చట్టం మార్కెట్లను అస్తవ్యస్తం చేస్తుందని ఎన్డీఏ ప్రభుత్వం కొన్నేళ్ల క్రితం సుప్రీంకోర్టు దాఖలు చేసింది. గ్లోబలైజేషన్ వలన వ్యవసాయ ఉత్పత్తులు విదేశీ మార్కెట్లోకి వెళ్లడం వలన రైతులు లాభపడతారని భావించడం జరిగింది. ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందాల ప్రకారం మన వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతులకు ఆటంకం ఏర్పడుచున్నది. ఎటు చూసినాసరళీకృత ఆర్థిక విధానాల వలన మార్కెట్‌శక్తులు మాత్రమేలాభపడుతున్నారు. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని చట్టబద్ధత కల్పించాలని రైతులు అడుగుతున్న కేంద్ర ప్రభుత్వం ససేమిరా ఒప్పుకోవడంలేదు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించాలని మార్కెట్ శక్తుల ఆధీనంలో రైతులను వంచేందుకు ప్రయత్నించడం వలన అన్నదాతకు ఆత్మహత్య అనివార్యమైనది. ఇలాగైతే భవిష్యత్తులో ఆహార కొరత తప్పదు. ప్రపంచ వాణిజ్య సంస్థ ఆశయాలలో ముఖ్యమైనవి విదేశీ వాణిజ్యం ద్వారా ప్రపంచ దేశాల ప్రజల జీవనప్రమాణాలు పెంచడం, ఉద్యోగ కల్పన చేయడం ప్రజల ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా అమ్ముకునేటట్లు లాభాలను ఆర్జించేటట్లు దిశానిర్దేశం చేయ డం జరగాలి. ఈనేపథ్యంలో మన పాలకుల ప్రపంచదేశాల ఆకలి తీర్చుతున్న భారత రైతులు ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్లో అమ్మి లాభాలు పొందే విధంగా కార్యాచరణ చేపట్టాలి. ఆకలి రహిత ప్రపంచంగా ఆహార ధాన్యాలను సరఫరా చేసుకోవాలని ప్రధాని ప్రకటించారు. నేడు విదేశాలకు మన ఆహార ధాన్యాలు ఓడల నిండా ఎగుమతి చేసి ప్రపంచంలో సుమారు 150దేశాలకు కడుపునిండా మన రైతు అన్నం పెట్టగలుగుతున్నాడు. అన్న దాతను ఆదుకుంటే దేశ పురోగతి అధికమవుతుంది. అలాంటి రైతులు అప్పుల బాధతో ప్రకృతి వైపరీత్యాలతో పండించిన పంటకు మద్దతు ధరలేక అల్లాడిపోకుండా చూడడం ప్రభుత్వాల బాధ్యత. పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు సమకూర్చిన వనరులకు సమానంగా రైతులకు కూడా ఇచ్చినప్పుడే దేశం ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయిలో ఉంటుంది. ఆహార ఉత్పత్తులను గణనీయంగా పెంచే సబ్సిడీలు రుణమాఫీ వ్యవసాయ శాస్త్ర సాంకేతిక అభివృద్ధి నీటిపారుదల సౌకర్యాలు కల్పన దేశాభివృద్ధికి సోపానాలు. ●



# 2025లో ప్రతిష్టాత్మక రాకెట్ ప్రయోగాలు

## జనవరిలో నావిగేషన్ సిరీస్-2 ప్రారంభం

## పిఎస్ఎల్వి, జిఎస్ఎల్వి, ఎల్విఎం3, గగన్యాన్ జి1 ప్రయోగాలు: ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్



**శ్రీహరికోట (తడ), డిసెంబర్ 30 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో 2025కు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని, అత్యంత ప్రతిష్టాత్మక రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నామని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ప్రయోగానికి ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. 2025 ప్రథమార్థంలోనే విభిన్న తరహా రాకెట్లు ప్రయోగిస్తున్నామన్నారు. అందులో పిఎస్ఎల్వి, జిఎస్ఎల్వి లతో పాటు భారీ రాకెట్ ఎల్విఎం3, గగన్యాన్-జి1లు కూడా ఉంటాయన్నారు. జనవరి నెలలో పిఎస్ఎల్వి రాకెట్ ద్వారా నావిగేషన్ ఉపగ్రహం ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. ఇంతకుముందు ఒక సిరీస్లో నావిక్ ఉపగ్రహాలు అంతరిక్షంలో ప్రవేశపెట్టి ఉన్నారు. ప్రస్తుతం నావిగేషన్ సిరీస్-2 మొదలవుతుందని, ఈ ఉపగ్రహం పేరు ఎన్విఎస్-02గా ఉందన్నారు. సోమవారం ప్రయోగిస్తున్న పిఎస్ఎల్వి-సి60 రాకెట్ షార్నుంచి 99వ ప్రయోగమని ఛైర్మన్ చెప్పారు. ఈ రాకెట్ ప్రయోగం డాకింగ్ పరిశోధన అత్యంత కీలకమైనదని ఆయన పేర్కొన్నారు. వారంరోజుల పాటు డాకింగ్ విధానం పరిశోధించడం మొదటి కర్తవ్యమని చెప్పారు. ఈ ప్రయోగం ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టనున్న స్పేడెక్స్ ఉపగ్రహాల పరిశోధన మొదలవుతుందని, ఒక సారిగాని అంతకుమించిగాని ఈ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ఆ తర్వాత జిఎస్ఎల్వి ప్రయోగం ఉంటుందని, పిఎస్ఎల్వి-ఎల్1 డెవలప్మెంట్ ప్రయోగాలు జరుగుతాయన్నారు. ఎల్విఎం3తో కమర్షియల్ ఉపగ్రహ ప్రయోగం చేపట్టనున్నట్లు ఇస్రో ఛైర్మన్ వెల్లడించారు. గగన్యాన్లో కీలకమైన జి1 ప్రయోగం కూడా 2025 ప్రథమార్థంలోనే ఉంటుందని సోమనాథ్ ఈ సందర్భంగా వివరించారు.

**రెండురోజులుగా షార్లో సోమనాథ్ బిజీబిజీ**

శ్రీహరికోటలోని సతీష్థవన్ అంతరిక్ష కేంద్రంలో గత రెండురోజులుగా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ క్షణం తీరిక లేకుండా గడిపారు. పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ప్రయోగం నేపథ్యంలో ఇక్కడికి వచ్చిన ఛైర్మన్ ఇస్రో కేంద్రాల శాస్త్రవేత్తలతో పాటు పలు స్టార్టప్ సంస్థల ప్రతినిధులు, ప్రైవేటు సంస్థల వారితోనూ సమావేశమయ్యారు. ముఖ్యంగా గగన్యాన్ కార్యక్రమాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హెచ్ఎల్విఎం3, జి1 మరియు ఎల్విఎం3, ఎం5 భారీ రాకెట్ల నిర్మాణాన్ని పరిశీలించారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్తో కూడా ఆయన సమావేశమయ్యారు. శ్రీహరికోటలో త్వరలో జరిగే వివిధ ప్రాజెక్టుల గురించిమాట్లాడారు. పిఎస్ఎల్వి-సి60 రాకెట్లో కేవలం ఇస్రో రూపొందించిన ఉపగ్రహాలు, ఉపకరణాలే కాకుండా ప్రైవేటు సంస్థల, స్టార్టప్లవారి పేలోడ్లు కూడా అమర్చిన కారణంగా షార్ వివిధ ప్రతినిధులతో నిండిపోయింది.

## అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్.. అందుకే స్పేడెక్స్ ఆలస్యం

**ఇస్రో ఛైర్మన్ సోమనాథ్**

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఈ యేడాది చేపట్టిన చివరి ప్రయోగం వాయిదా పడిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ స్పేడెక్స్ ప్రయోగం ఆలస్యానికి గల కారణాన్ని వివరించారు. అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్ వల్లే అనుకున్న సమయానికి జరగాల్సిన ప్రయోగానికి అంతరాయం కలిగినట్లు తెలిపారు. అంతరిక్షంలో ట్రాఫిక్జామ్ ఏర్పడింది. రాకెట్ వెళ్లాల్సిన అదేకక్ష్యలో ఇతరఉపగ్రహాలు అనుసంధానం చెందడం వల్ల ఈ పరిస్థితికి దారి తీసింది. దీంతో ప్రయోగం రెండు నిమిషాలు ఆలస్యం అయింది. 9.58 గంటలకు బదులుగా 10 గంటల 15 సెకన్లకు రీషెడ్యూల్ చేశాం అని ఓ ఇంటర్వ్యూలో సోమనాథ్ వెల్లడించారు. అయితే కక్ష్యలో ఇలాజరిగి ప్రయోగం ప్రయోగం ఆలస్యం కావడం ఇదే తొలిసారికాదు. 2023లో చంద్రయాన్ 3 మిషన్ను కూడా కొన్ని నిమిషాల పాటు వాయిదా వేయాల్సి వచ్చింది. స్టార్ లింక్కు చెందిన కొన్ని ఉపగ్రహాలు ఈ దారిలో వస్తున్నట్లు ఇస్రోలోని నిపుణులు గుర్తించారు. ప్రస్తుతం స్టార్లింక్ సముదాయానికి చెందిన 7 వేల ఉపగ్రహాలు భూమి కక్ష్యలో దిగువ భాగంలో ఉన్నాయని తెలిపారు. చాలాకాలంగా ఈ భారీ నక్షత్రరాశులు అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్కు కారణమవుతున్నాయని వివిధ అంతరిక్ష సంస్థల శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అంతేకాకుండా అంతరిక్ష వ్యర్థాల కారణంగా ఉపగ్రహాలకు భారీ ప్రమాదం కూడా ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

కాగా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్లోని మొదటి ప్రయోగ వేదిక పిఎస్ఎల్వీ సి 60 నింగిలోకి దూసుకెళ్లనుంది. స్పేడెక్స్ ప్రయోగం ద్వారా ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలను పిఎస్ఎల్వీ సి 60 ప్రవేశపెట్టనుంది.

ఈ రెండు ఉపగ్రహాల బరువు 440 కిలోలు. ప్రయోగానికి కౌంట్డౌన్ ప్రక్రియ ప్రారంభమైన అనంతరం అంతరిక్షంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో ప్రయోగాన్ని రెండు నిమిషాలు ఆలస్యంగా రీషెడ్యూల్ చేశారు.



## ఇథియోపియాలో ఘోర ప్రమాదం

### ట్రక్కు నదిలో పడిపోయి 71 మంది మృతి

**అడ్డిస్ అబాబా, డిసెంబరు 30:** ఇథియోపియాలోని బోనాల జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. సిదామా ప్రాంతంలో ప్రయాణికులతో వెళ్తున్న ట్రక్కు నదిలో పడటంతో 71 మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. డామా ప్రాంతంలోని అధికారులు విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. ఆదివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో ప్రయాణికులతో సిదామా ప్రాంతంలో వెళ్తున్న ట్రక్కు అదుపు తప్పడంతో రోడ్డుపై నుంచి నదిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 68 మంది పురుషులు, ముగ్గురు మహిళలు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామన్నారు. మృతుల్లో కొందరు స్థానికంగా ఓ వివాహానికి హాజరై, తిరుగుప్రయాణమైనట్లు సమాచారం. పేద దేశమైన ఇథియోపియాలో సరైన రోడ్డు సదుపాయాలు లేవు. అక్కడ రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతుండడంతో వందల సంఖ్యలో ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని స్థానిక పోలీసు అధికారులు పేర్కొన్నారు.

## రన్వే చివర కాంక్రీట్ గోడ లేకుంటే కొందరైనా బతికేవారు

### నిపుణుల అభిప్రాయం

**సియోల్, డిసెంబరు 30:** దక్షిణ కొరియాలోని ముయాన్ విమానాశ్రయంలో జరిగిన విమాన ప్రమాదంలో మరో అంశం బయటకు వచ్చింది. రన్వే చివర కాంక్రీట్ గోడ నిర్మించడాన్ని నిపుణులు తప్పుపడుతున్నారు. అది లేకపోతే.. కనీసం మరింత మంది ప్రాణాలైన దక్కేవని చెబుతున్నారు. ప్రమాద తీవ్రత కూడా ఈ స్థాయిలో ఉండేది కాదని అంటున్నారు. వాస్తవానికి ఈ విమానం రన్వేపై అత్యవసరంగా దిగే సమయంలో ల్యాండింగ్ గేర్ పనిచేయలేదు. దీంతో ఇది బాడీపైనే ల్యాండింగ్ చేసింది. ఆ తర్వాత నియంత్రణ కోల్పోయి ముందుకు దూసుకెళ్లి చివరన ఉన్న కాంక్రీట్ గోడను ఢీకొని పేలిపోయింది. అక్కడ కాంక్రీట్ గోడ లేకుంటే కంచెను దాటుకొని విమానం సమీపంలోని పొలాల్లోకి వెళ్లి ఆగేదని వైమానికరంగ నిపుణుడు డేవిడ్ లియర్మౌంట్ అన్నారు.

## సిరియాలో ఇజ్రాయెల్ కోవర్ట్ ఆపరేషన్

**డమాస్కస్, డిసెంబరు 30:** సిరియాలో ఇరాన్ మూలాలను పెకలించేసే పనిలో ఇజ్రాయెల్ నిమగ్నమైంది. తాజాగా కమాండోలతో ఓ కోవర్ట్ ఆపరేషన్ నిర్వహించి టెహ్రాన్ను దెబ్బతీసింది. సిరియాలో రహస్యంగా ఇరాన్ నిర్వహిస్తున్న క్షిపణి తయారీ కేంద్రాన్ని ఇజ్రాయెల్ కమాండోలు ధ్వంసం చేశారు. ఈ ఘటన మైసాఫ్ నగరంలో చోటుచేసుకుంది. ఈ విషయాన్ని కెఎఎన్న్యూస్ వెల్లడించింది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ నిర్వహిస్తున్న సిరియన్ డిఫెన్స్ ఇండస్ట్రీస్ సైన్స్ స్టడీస్ అండ్ రీసెర్చ్ సెంటర్, భూగర్భ క్షిపణి తయారీ కేంద్రాన్ని ఇజ్రాయెల్ కమాండోలు లక్ష్యంగా చేసుకొన్నారు. ఈ ఆపరేషన్కు సంబంధించి అమెరికాకు ముందుగానే సమాచారం అందచేశారు. దాదాపు పదేళ్ల నుంచి సిరియన్ డిఫెన్స్ ఇండస్ట్రీస్ సైన్స్ స్టడీస్ అండ్ రిసెర్చి సెంటర్పై ఇజ్రాయెల్ దృష్టిపెట్టింది. ఈ నేపథ్యంలో ఇరాన్ నుంచి ప్రిసెషన్ క్షిపణుల తయారీకి అవసరమైన సామగ్రిని తీసుకొచ్చే ప్రాజెక్ట్ ఫెసిలిటీని గుర్తించి దాడి చేసింది.

## పూజారులు, గ్రంథీలకు గౌరవ వేతనం రూ. 18 వేలు

### వరాలు కురిపించిన కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 30:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కీలక ప్రకటన చేశారు. ఆలయాలు, గురుద్వారాల్లో పనిచేసే పూజారులు, గ్రంథీల కోసం కొత్త పథకాన్ని ప్రకటించారు.

తాము అధికారంలోకి వస్తే వారికి నెలకు రూ.18 వేలు గౌరవవేతనంగా అందచేస్తామని పేర్కొన్నారు. వారు మన ఆచారాలను భవిష్యత్ తరాలకు అందచేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. నిస్వార్థంగా సేవ చేస్తున్నారు. దురదృష్టవశాత్తూ వారి ఆర్థికస్థితిని ఎవరూ పట్టించుకోండంలేదు అని ఈ సందర్భంగా కేజ్రీవాల్ అన్నారు. ఈ పథకం రిజిస్ట్రేషన్ రేపటి నుంచి ప్రారంభం అవుతుందని చెప్పారు. హనుమాన్ ఆలయంలో తానే ఈ ప్రక్రియను ప్రారంభిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంతరాలు కలిగించవద్దని బిజెపిని కోరారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ విజయాల పరంపరను కొనసాగించాలని పట్టుదలతో ఉన్న కేజ్రీవాల్ వరుస సంక్షేమ పథకాలను ప్రకటిస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే వృద్ధుల కోసం సంజీవని స్కీమ్, మహిళా సమ్మాన్ యోజన, ఇప్పుడు అర్చకులకు గౌరవవేతనం వంటి హామీలు ఇచ్చారు.

## హెజ్బొల్లాను నాశనం చేసిన టాప్ కమాండర్కు నాలుగు ఫోన్ పెళ్లిళ్లు!

### అమెరికా కమాండర్లను అంతమొందించిన కరుడుగట్టిన ఉగ్రవాది ఫాద్ షుక్ర్ ఇజ్రాయెల్ దాడుల్లో హతం

**హైదరాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** తమపై దశాబ్దాలుగా దాడులు చేస్తూ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఉగ్రవాద సంస్థ హెచ్బొల్లాను ఇజ్రాయిల్ సమూలంగా నాశనం చేయడం వెనుక ఆ సంస్థ టాప్ కమాండర్, సంస్థలో ద్వితీయ నాయకుడు ఫాద్ షుక్ర్ నాలుగు పెళ్లిల వ్యవహారం వున్నట్లు తాజాగా వెలుగు చూసింది. దశాబ్దాలుగా అజ్ఞాతంలో వుంటూ భూగర్భ ఉగ్రవాద శిబిరాలలోనే తలదాచుకుని ఇజ్రాయిల్పై వరుస దాడులు చేస్తున్న షుక్ర్ కొన్నేళ్లుగా ఒకరికి తెలియకుండా మరో మహిళా సన్నిహితురాలితో వ్యవహారం నడిపి, చివరకు ఇది తప్పని తెలిసి అందరిని వివాహం చేసుకున్నాడు. అయితే ఈ వివాహం ఫోన్లో జరగడంతో దీనిపై సమాచారం సేకరించిన ఇజ్రాయిల్ నిఘా సంస్థ మొస్సాద్ పక్కాగా వ్యవహరించి మొదట షుక్ర్ను అంతమొందించింది. ఇంతకు షుక్ర్ ఎవరంటే 1985లో టిడబ్ల్యూఎ ఫ్లైట్ 847 హైజాక్లో ఇతను కీలక పాత్ర వహించాడు. ఆ తరువాత రెండు దశాబ్దాల పాటు అజ్ఞాతంలోకి వెళ్లాడు. ఎక్కడ వున్నదీ ఎవరికి తెలియకుండా హెజ్బొల్లా జాగ్రత్తలు తీసుకుంది. ఈ సమయంలోనే తనతో పాటు వున్న నలుగురు మహిళా ఉగ్రవాదులతో ఒకరికి తెలియకుండా మరొకరితో సన్నిహితంగా మెలిగి వివాహేతర సంబంధాలు నడిపాడు. అయితే మతాచారం ప్రకారం తాను తప్పు చేస్తున్నానని భావించిన షుక్ర్ 2024లో దీనిపై హెజ్బొల్లాలో తన తరువాత అత్యున్నత పదవిలో వున్న మత పెద్ద హాషీం సఫిద్దీన్కు చెప్పి పరిష్కారం చూపమని వేడుకున్నాడు. దీనిపై మొదట ఆగ్రహం వ్యక్తం చేసిన మతపెద్ద చివరకు కాస్త కనికరించి అందరిని ఫోన్లో పెళ్లాడాలని హితవు పలికాడు. దీని తరువాత షుక్ర్ మత పెద్ద సఫిద్దీన్ చెప్పిన ప్రకారం నలుగురిని ఒకరికి తెలియకుండా మరొకరిని పెళ్లి చేసుకున్నాడు. అయితే దీనిపై ఇజ్రాయిల్ నిఘా సంస్థ మొస్సాద్కు సమాచారం అందింది, హెజ్బొల్లా ఉగ్రవాద సంస్థ కమాండర్ల ఫోన్లపై నిరంతరం నిఘా వుంచే మొస్సాద్కు మొదట షుక్ర్ నాలుగు పెళ్లిల విషయం తెలిసింది. ఇదే సమయంలో అతనికి సలహా ఇచ్చిన మతపెద్ద సఫిద్దీన్ గురించి కూడా వివరాలు అందింది. దీని తరువాత స ఫిద్దీన్తో పాటు షుక్ర్ కదలికలపై నిఘా వుంచింది. ఈ ఏడాది జూలై నెలలో ఇజ్రాయిల్లోని మాజ్దాల్లోని షాంలో ఫుట్బాల్ మైదారంపై హెజ్బొల్లా క్షిపణి దాడి చేయగా ఈ ఘటనలో ఆ దేశానికి చెందిన 30 మందికి పైగా చిన్నారులు చనిపోవడం కూడా ఇజ్రాయిల్లో ప్రతీకారాన్ని మరింత పెంచింది. ఈ దాడి వెనుక షుక్ర్ హస్తం వుందని ఇజ్రాయిల్ గుర్తించింది. దీని తరువాత షుక్ర్ గురించి మరింత లోతుగా సమాచారం సేకరించగా అతను లెబనాన్ రాజధాని బీరూట్లో రహస్య భవనంలో వున్నట్లు నిర్ధారించుకుంది. అయితే అతడి ఉనికి గురించి అక్కడి ప్రజలకు ఏమీ తెలియదు. దీని తరువాత ఈ ఏడాది జూలై నెల 30వ తేదీన రాత్రి ఏడు గం టల సమయంలో షుక్ర్ రెండవ ఫ్లోర్లో వుండగా గుర్తు తెలియని వ్యక్తి నుంచి అందిన ఫోన్ కాల్తో నాలుగవ ఫ్లోర్కు మారాడు. ఇదే సమయంలో ఇజ్రాయిల్ క్షిపణితో దాడిచేసి మొత్తం భవనాన్ని ధ్వంసం చేసింది.



ఈ ఘటనలో షుక్ర్తో పాటు అతడి భార్య మరో ఇద్దరు మహిళలు పది మంది పిల్లలు మరణించారు. మరో వంద మంది గాయపడ్డారు. ఈ ఘటన హెజ్బొల్లాను తీవ్రంగా కుంగదీసింది. తమ సంస్థలో ద్వితీయ నాయకుడు గా వున్న షుక్ర్ చనిపోవడం ఆ సంస్థ ఊహించలేక పోయింది. దీనిపై ప్రతీకారం కోసం హెజ్ బొల్లా వ్యూహాలు సిద్ధం చేస్తుండగానే ఇరాన్లో ఒక భవనంలో రహస్యంగా వున్న ఆ సంస్థ అగ్రనేత ఇస్మాయిల్ హనియా కోవర్ట్ ఆపరేషన్లో భాగంగా జరిగిన బాంబు దాడిలో మరణించాడు. ఇస్మాయిల్ హినియా హత్యకు షుక్ర్ మరణం తరువాత ఇజ్రాయిల్ ముహూర్తం ఖరారు చేసుకుంది. ఇలా మొదట షుక్ర్ను ఆ తరువాత ఇస్మాయిల్ హనియాను వేరు వేరు చోట్ల హతమార్చిన ఇజ్రాయిల్ అనంతరం హెజ్బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలోనే బాంబుదాడులతో మట్టుపెట్టింది. ఇలా హెజ్బొల్లాకు చెందిన ముగ్గురు టాప్ కమాండర్లను 20 రోజుల వ్యవధిలో ఇజ్రాయిల్ హతమార్చడం అటు హెజ్బొల్లాతో పాటు అటు ఆ సంస్థకు అండగా వున్న ఇరాన్ను కోలుకోలేని దెబ్బతీసింది.

## ఉద్రిక్తతలకు దారితీసిన పంజాబ్ రైతుల ధర్నా..

**చండీగర్, డిసెంబర్ 30:** తమ డిమాండ్లు పరిష్కరించాలని పంజాబ్ రైతులు చేపట్టిన బంద్ పలు చోట్ల ఉద్రిక్తతలకు దారి తీసింది. చాలా చోట్ల రహదారులను మూసివేసి రైతులు పెద్ద ఎత్తున ధర్నాలకు దిగారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు పోలీసులు నిరసనకారులను అడ్డుకుంటున్నారు. రైతుల న్యాయమైన డిమాండ్లపై కేంద్రం స్పందించడం లేదంటూ సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా ఈ బంద్కు పిలుపునిచ్చాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిరసన కొనసాగించనున్నట్లు రైతు సంఘాల ప్రతినిధులు తెలిపారు. పటియాల, చండీగఢ్ జాతీయ రహదారిపై టోల్ ప్లాజాల వద్ద రైతులు ధర్నాకు దిగడంతో ఆ మార్గంలో భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. అమృత్సర్ గోల్డెన్ గేట్ వద్ద రైతులు పెద్ద సంఖ్యలో నిరసన చేపట్టారు. బటిండాలోని రాంపూర్లో ఎంట్రీ పాయింట్ల వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. దీంతో నగరంలోకి రాకపోకలపై ప్రభావం పడింది. బంద్ నేపథ్యంలో అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలిగించమని రైతు సంఘాల నేత సర్వాన్సింగ్ తెలిపారు. విమానాశ్రయాలకు వెళ్లే వారిని, జాబ్ ఇంటర్వ్యూలకు హాజరయ్యేవారిని, ఆసుపత్రులకు వెళ్లేవారిని తాము అడ్డుకోబోమని ఆయన ప్రకటించారు.



### అమెరికా మాజీ ప్రెసిడెంట్

## జిమ్మీకార్టర్ కన్నుమూత

**వాషింగ్టన్, డిసెంబరు 30:** అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ (100) కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్లో తుదిశ్వాస విడిచినట్లు ఆయన తనయుడు జేమ్స్ ఇ. కార్టర్-3 తెలిపారు. జిమ్మీ కార్టర్ మృతి పట్ల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ప్రథమ మహిళ జిల్ సంతాపం తెలిపారు. వ్యాధుల నిర్మూలన, శాంతిస్థాపన, పౌర, మానవ హక్కుల అభివృద్ధి, స్వేచ్ఛాయుత ఎన్నికలు తదితర అంశాల్లో ఆయన అధ్యక్షుడిగా తనదైన ముద్ర వేశారని బైడెన్ పేర్కొన్నారు. జిమ్మీ మృతి పట్ల కాబోయే అధ్యక్షుడు ట్రంప్ సంతాపం తెలిపారు. అధికారిక అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వైట్హౌస్ వెల్లడించింది. 1924 అక్టోబరు 1న జన్మించిన జిమ్మీ కార్టర్.. ఈ యేడాది తన వందో పుట్టినరోజును ఉత్సాహంగా సెలబ్రేట్ చేసుకున్నారు. జార్జియాలో పుట్టిన కార్టర్..1977-1981 మధ్య కాలంలో అగ్రరాజ్యానికి 39వ అధ్యక్షుడిగా పనిచేశారు. ఓ రైతుగా, నేవీ ఉద్యోగిగా, గవర్నర్, ప్రెసిడెంట్గా, అన్నింటికీ మించి ఓ మానవతావాదిగా ప్రపంచానికి ఆయన సుపరిచితులు. 2002లో నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు. కేన్సర్ వంటి మహమ్మారినీ జయించిన దృఢ సంకల్పం ఆయన సొంతం. ప్రపంచానికి పెద్దన్నలాంటి అమెరికాకు అధ్యక్షుడిగా పనిచేసి, వందేళ్లు బతికిన తొలి వ్యక్తిగానూ నిలిచారాయన. 1978లో భారత్ పర్యటనకు కార్టర్ వచ్చారు. ఆయన పర్యటనకు గుర్తుగా హర్యానాలోని ఓ గ్రామానికి కార్టర్పురిగా నామకరణం చేశారు.

## ప్రపంచ శాంతికోసం అవిశ్రాంతంగా కృషి చేసిన కార్టర్: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మృతిపై ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడని, ప్రపంచశాంతి, సామరస్యం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని అన్నారు. భారత్, అమెరికా మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో కార్టర్ సహకారం మరువలేనిదని వ్యాఖ్యానించారు. అగ్రరాజ్యానికి అధిపతిగా తనదైన ముద్ర వేశారన్నారు. ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులకు సానుభూతి తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. జిమ్మీ కార్టర్ అనారోగ్య కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్లో తుదిశ్వాస విడిచినట్లు ఆయన తనయుడు జేమ్స్ ఇ.కార్టర్ 3 తెలిపారు.

1924 అక్టోబర్ 1న జన్మించిన కార్టర్ 1977, 1981 మధ్య కాలంలో అగ్రరాజ్యానికి 39వ అధ్యక్షుడిగా పనిచేశారు. ఓ రైతుగా, నేవీ ఉద్యోగిగా, గవర్నర్, ప్రెసిడెంట్గా, అన్నింటికీ మించి ఓ మానవతావాదిగా ప్రపంచానికి ఆయన సుపరిచితులు. 2002లో నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు. 1978లో భారత్ పర్యటనకు కార్టర్ వచ్చారు. ఆయన పర్యటనకు గుర్తుగా హర్యానాలోని ఓ గ్రామానికి కార్టర్ పురిగా నామకరణం చేశారు.

## విద్యార్థులపై జల ఫిరంగులా?

### పోలీసు చర్య అమానుషం: ఎంపి ప్రియాంకగాంధీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 30:** బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవలనిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వేలాది మంది అభ్యర్థులు పాట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. వారిని అడ్డుకోవడానికి పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించి, లాఠీఛార్జి చేయడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ తీవ్రంగా ఖండించారు. డబుల్ ఇంజిన్ పాలనలో యువతపై డబుల్ దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. ఈ చలిలో విద్యార్థులపై జలఫిరంగులు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు.

బీహార్లో మూడు రోజుల వ్యవధిలో ప్రభుత్వం రెండుసార్లు విద్యార్థులను చిత్రహింసలకు గురిచేసిందని మండిపడ్డారు. పరీక్షల్లో అవినీతి, రిగ్గింగ్లు, పేపర్ లీక్లను అరికట్టడం తమ బాధ్యత అనే విషయం మరిపోయిందన్నారు. తమకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతుంటే సహించ లేక వారిని అణచివేయడానికి ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ మాట్లాడుతూ అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా బాధాకరమని అన్నారు. బిపిఎస్సీ అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా దారుణం. చాలామందికి తీవ్ర గాయాలయ్యాయి. బయటకు వచ్చిన వీడియోలను చూస్తుంటే వారెంత బాధను అనుభవించారో అర్థమవుతోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆప్ రాజ్యసభ ఎంపి సంజయ్సింగ్ ఈ సంఘటనను నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణగా అభివర్ణించారు. అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న యువతతో పోలీసులు క్రూరంగా ప్రవర్తించడం ప్రభుత్వ నియంతృత్వాన్ని మరోసారి ప్రజలకు తెలియజేసిందనిఅన్నారు. విద్యార్థిగా ఎన్నోఉద్య మాలు చేసి సిఎం స్థాయికి ఎదిగిన నితీష్ కుమార్ ప్రభుత్వం నుంచి ఈ ప్రవర్తనను తానెప్పుడూ ఊహించలేదని అన్నారు.

## జనవరి రెండునుంచి ఆమరణ దీక్ష చేస్తా

### రాజకీయ వ్యూహకర్త, జన్సురాజ్ నేత ప్రశాంత్కిశోర్

**పాట్నా, డిసెంబరు 30:** బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బిపిఎస్సీ) కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో గత పది రోజులుగా నిరుద్యోగులు ఆందోళనలు చేస్తున్నారు. వీరిపై పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించి.. లాఠీఛార్జి చేసిన విషయం తెలిసిందే. అభ్యర్థులపై పోలీసుల చర్యలను జన్ సూరాజ్ పార్టీ వ్యవస్థాపకుడు, రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఖండించారు. పేపర్ లీక్పై పోరాడుతున్న యువతపై పోలీసులు అనుసరించిన వైఖరి సరికాదని వ్యాఖ్యానించారు. పోలీసుల చర్యలకు నిరసనగా జనవరి 2 నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని అన్నారు. దీనిపై మానవ హక్కుల కమిషన్ను ఆశ్రయిస్తానని ప్రకటించారు.

కాగా ఆదివారం రాత్రి పోలీసులు విద్యార్థులపై లాఠీఛార్జి చేస్తున్న సమయంలో ప్రశాంత్ కిశోర్ అక్కడి నుంచి వెళ్లిపోతున్నట్లుగా పలు విడియో దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. దీంతో విద్యార్థులకు, ఆయనకు మధ్య వాగ్వాదం నెలకొంది. తమపై పోలీసులు లాఠీఛార్జి చేసేటప్పుడు అక్కడ ఉండకుండా ఎందుకు వెళ్లిపోయారని అభ్యర్థులు ఆయనను ప్రశ్నించారు. నిరసన ప్రాంతం నుంచి ప్రశాంత్ కిశోర్ వెంటనే వెళ్లిపోవాలని డిమాండ్ చేస్తూ.. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఇజ్రాయెల్లో పాలస్తీనా పనివాళ్ల నిలిపివేత

### ఆ స్థానంలో భారతీయులు, చైనీయులు!

**ఇజ్రాయెల్, డిసెంబరు 30:** ఇజ్రాయెల్పై హమాస్ అక్టోబర్ 7 దాడి తర్వాత పాలస్తీనా పనివాళ్లను రాకుండా పూర్తిగా నిలిపివేశారు. దీంతో వేల సంఖ్యలో వర్కర్ల కొరత ఏర్పడింది. ఇప్పుడు వారి స్థానాలను భర్తీచేయానికి ఇతర ఆప్షన్లను ఇజ్రాయెల్ ఎంచుకొంది. ఇప్పుడు అక్కడ స్థానిక వర్కర్లతోఆటు భారతీయులు, చైనీయులు అధికంగా కనిపిస్తున్నారు. ఇజ్రాయెల్లో పనిచేయడానికి ఇతర దేశాలకు చెందిన వర్కర్స్ భటయపడడం లేదు. తాజాగా భారత్ఉ చెందిన రాజు నిషాద్ అనే 35 ఏళ్ల ఉద్యోగా మాట్లాడుతూ ఇక్కడ భయపడేందుకు ఏమీ లేదు. ఏమైనా గగనతల దాడులు జరుగుతుంటే తాము సురక్షిత ప్రదేశాలకు వెళతామని అవి ముగిసిన తర్వాత తిరిగి పనులు మొదలుపెడతామని వెల్లడించాడు. స్వదేశంలో కంటే అక్కడ మూడు రెట్లు అధిక ఆదాయం లభిస్తుందని వెల్లడించాడు. భవిష్యత్తు కోసం తాను డబ్బులు దాచుకొంటున్నట్లు తెలిపాడు. ఏడాదికాలంలో భారత్ నుంచి 16,000 మంది ఉద్యోగులు ఇక్కడికి వచ్చారు. మరింతమందిని తీసుకొచ్చేందుకు ఇజ్రాయెల్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భారతీయులు దాదాపు కొన్ని దశాబ్దాలుగా ఇజ్రాయెల్కు వెళ్లి ఉపాధి పొందుతున్నారు. ఇప్పటికే వేల మంది కేర్గివర్స్ వృద్ధ ఇజ్రాయెలీలను చూసుకొంటున్నారు. వజ్రాల వ్యాపారులు, ఐటి ఉద్యోగులు కూడా ఉన్నారు. కానీ, గాజా వార్ తర్వాత మాత్రం నిర్మాణరంగ కార్మికులను కూడా ఇజ్రాయెల్ పిలిపించుకొంటోంది. ఢిల్లీకి చెందిన డైనమిక్ స్టాఫింగ్ సర్వీసెస్ సంస్థ అధిపతి అక్టోబర్ సమీర్ ఖోస్లా తర్వాత నెలరోజులకు ఇజ్రాయెల్ వెళ్లారు. అక్కడి మార్కెట్ గురించితనకు అంతగా తెలియదని తెలిపారు. భారత్లో ఉన్న సంబంధాల రీత్యా మనవారికి ఎక్కువ ప్రాధన్యం ఇస్తారన్నారు. దాదాపు 10 వేల మందిని అక్కడికి పంపించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. మరోవైపు యుద్ధానికి ముందు పాలస్తీనా వర్కర్స్ స్థాయిలో ఇంకా భారతీయులు రాలేదని అక్కడి నిపుణులు అభిప్రాయపడుతున్నారు. హమాస్ దాడికి ముందు నిత్యం 80,000 మంది పాలస్తీనా వాసులు నిర్మాణరంగంలో పనిచేసేవారు. వీరితో పాటు మరో 26 వేల మంది విదేశీ పనివారు కూడా ఉండేవారు. ప్రస్తుతం కేవలం 30,000 మంది విదేశీయులు మాత్రమే అక్కడ పనిచేస్తున్నారు.

## పోలీసుల అదుపులో కృష్ణా జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్

**విజయవాడ, డిసెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబానికి చెందిన గోడౌన్‌లో బియ్యం మాయం కేసులో పోలీసులుదూకుడు పెంచారు. ఆది వారం గోడౌను మేనేజర్ మానస తేజను, సోమవారం కృష్ణా జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ కోటి రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు లో కోటిరెడ్డికి ప్రమేయమున్నదని పోలీసులు అనుమానిస్తున్నారు. పేర్ని నాని గోడౌన్లో రేషన్ బియ్యం మాయమయ్యాయని కోటి రెడ్డి జలీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు. బియ్యం నిల్వల మాయంఅంశంలో అనుమానం రావడంతో పోలీసులకు ఆయన ఫిర్యాదుచేశారు. మానస తేజ,కోటి రెడ్డిని నేడు అరెస్ట్ చూపించే అవకాశముంది.

## సంగటి లాంటి పలావ్: చాలీ చాలని అన్నం

### ఎంఎల్‌ఏ తల్లి పరిశీలనలో విద్యార్థుల భోజనం దుస్థితి



సోమవారం జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్నా భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తల్లి బృందమ్మ

**శ్రీకాళహస్తి,డిసెంబరు 30 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం అధ్వాన్నంగా ఉందని సోమవారం స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ పరిశీలనలో తేటతెల్లమైంది. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు రెండు ఏజెన్సీల ద్వారా మధ్యాహ్న భోజనాన్ని సరఫరా చేస్తున్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఎ పుత్తూరుకు చెందిన ఓ ఏజెన్సి సరఫరా చేస్తుంది. ఈ ఏజెన్సీ ద్వారా సంఘాల ద్వారా సరఫరా చేస్తున్నట్లు సమాచారం. సోమవారం బృందమ్మ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు.పాఠశాల నిర్వహణ బాగానే ఉన్నట్లు గుర్తించారు. మధ్యాహ్న భోజ నాని ఆమె పరిశీలించి అవాక్కయ్యారు. సోమవారం సరఫరా చేసిన పలావ్ సంగటిని మరిపించటం గమనించి అధికారులను నిలదీసారు. అయితే ఉపాధ్యాయులు నీళ్ళు నమి లారు. ఏజెన్సిని కాపాడటానికి ఈ రోజు మాత్రమే అంటూ చెప్పటోగా ఆమె ఖండించారు. పాఠశాలకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు జాగ్రత్తగా చూసు కుంటారని పంపిస్తున్నారు. ఇలాంటి భోజనాలతో అస్వస్థతకు గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని బృందమ్మ ప్రశ్నించారు. విద్యార్థులను ఆమె ప్రశ్నించగా వారు తమకు 'రసం అన్నం కావాలని' సమా ధానం చెప్పారు.

**చాలీ చాలని భోజనం:** మధ్యాహ్నం భోజనం సరఫరాకు సంబంధించి బృందమ్మ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు.బిరియాని అంటూ ఉడకబెట్టిన భోజనంలో మిరియాల పొడి చల్లి సరఫరా చేయటం దారుణమన్నారు.సరఫరా చేసిన భోజనాలు చాలటం లేదు.దాంతో విద్యార్థులు అర్ధాకలితో కాలం గడుపుతున్నట్లు గుర్తించారు.గుడ్డు ఉండి కానీ పులుసు చాలటం లేదన్నారు.జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోనే పరిస్థితి ఇలా ఉంటే మరి ఇతర పాఠశాలల్లో ఏమిటని ఆమె ఆలోచనలో పడ్డారు. అన్ని పాఠశాలల్లో పరిస్థితిని సమీక్షించనున్నట్లు బృందమ్మ వివరించారు.ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం కోట్ల రూపాయలు వెచ్చించి పథకం అమలు చేస్తుంటే ఆచరణలో, క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ కొరవడటంతో ప్రశంసలకు బదులు విమర్శలు ఎదుర్కొవాల్సి వస్తుందని బృందమ్మ ఆవేదన వ్యక్తం చేసారు.

# డి.సిఎం పవన్‌తో దిల్‌రాజు భేటీ

### యువతలో క్రమశిక్షణ తెచ్చే చిత్రాలు నిర్మించాలి:పవన్

### 4న రాజమండ్రిలో నిర్వహించే గేమ్ ఛేంజర్' ప్రీరిలీజ్ వేడుకకు పవన్‌ను ఆహ్వానించిన దిల్‌రాజు



**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ దిల్ రాజు భేటీ అయ్యారు. సోమవారం ఉదయం మంగళగిరి జనసేన కార్యాలయంలో సమావేశమయ్యారు. జనవరి 4న రాజమండ్రిలో నిర్వహించే గేమ్ ఛేంజర్ ప్రీరిలీజ్ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని పవన్‌ను దిల్ రాజు ఆహ్వానించారు. అలాగే సినిమా పరిశ్రమ అభివృద్ధిపైనా ఇద్దరి మధ్య చర్చ జరిగింది. అయితే ప్రీరిలీజ్ వేడుకకు సంబంధించి పవన్ కళ్యాణ్ నిర్ణయం తరువాతనే దిల్ రాజు వివరాలను వెల్లడించే అవకాశం ఉంది. ముందు మార్పు సినిమా ఇండస్ట్రీలో రావాలి. ముందు వారు కూర్చొని మాట్లా డాలి. విజయనగరం, అటవీ ప్రాంతం, పాపి కొండలు వంటి స్టన్నింగ్ లోకేషన్‌లు ఉన్నాయి అని పవన్ అన్నారు. ఏపీలో లోకేషన్‌లలో సదుపాయాలు కల్పించాలని దిల్ రాజు కోరారు. క్వాలిటీ ఆఫ్ ఫిల్మ్ మేకింగ్ ఉండాలి. స్టోరీ టెల్లింగ్ స్కిల్స్ రావాలి. సినిమా రోడ్డు మీదకు వెళ్లే అన్న మాకు పని ఇష్టంచింది అంటున్నారు యువత. యువతలో క్రమశిక్షణ తీసుకురావాలి పవన్ సూచించారు. అలాగే చిత్రపరిశ్రమ ప్రజలతో మమేకమై ఉంటుందని. విలువలతో కూడిన సినిమాలు, చైతన్యాన్ని ఇచ్చే సినిమాలు అవసరమన్నారు. ఒక కథను అనుకొని ముందుకు తీసుకెళ్లడమే సినిమా అని తెలిపారు. కమర్షియల్ హంగులతో ఉండే సినిమాలతో పాటు, ప్రజలు గురించి సినిమాలు ఉండాలని చెప్పారు. సినిమా పరిశ్రమ ప్రతినిధులు కూడా మంచి సినిమాల కోసం పని తీరు మార్చుకోవాలని అన్నారు. వారి ఆలోచన విధానం మారుతూ ఊభయ కుశలోపరి అనేలా పని చేయాలని సూచనలు చేశారు. నాకు ఈ జీవితం చాలా గొప్ప అవకాశం ఇచ్చింది. సినిమా, రాజకీయాలు.. ఇప్పుడు నా జీవితం ఇలా మారిపోయింది. సద్వినియోగం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయి. నాకు ఇప్పుడు అసలు సమయం దొరకడం లేదు. ఒక సమస్య పరిష్కారం చేసే లోపు వంద దరఖాస్తులు వస్తున్నాయి. వీటిని పరిశీలించి వారి వేదన తీర్చాలని చూస్తున్నా. క్షేత్ర స్థాయిలో పర్యటన వల్ల మంచి ఫలితాలు వస్తాయి. పంచాయతీ ద్వారా అభివృద్ధి ఎక్కువ చేయవచ్చు. పార్టీ, పాలన ఒకేసారి ఉంటే ఎక్కువ సమయం ప్రజలకు ఇచ్చే అవకాశం ఉంటుందని అని పవన్ కళ్యాణ్ అన్నారు.

**జనసేన నేత నాగబాబుకు మంత్రి పదవిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు:** మనతో ప్రయాణం చేసి, పని చేసిన వారిని నేను గుర్తించాలి నాగబాబు నాతో పాటు సమానంగా పని చేశారు. వైసీపీ నేతలతో తిట్లు తిన్నారు, పార్టీ కోసం నిలబడ్డారు. ఇక్కడ కులం, బంధు ప్రీతి కాదు.. పనిమంతుడా కాదా అనేదే ముఖ్యం. ఎంపీగా ప్రకటించి, మళ్లీ నాగబాబును తప్పించాం. మనోహర్, హరిప్రసాద్‌లు మొదటి నుంచి పార్టీ కోసం పని చేశారు. అలా ఎంపిక ప్రతిభ ఉందో చూసి పదవులు ఇస్తాం. ఇదే విషయంలో జగన్‌ను మీరెందుకు అడగరేదు. కేవలం పవన్ కళ్యాణ్‌ను మాత్రమే అడుగుతారు. మాకు బ్యాక్ గ్రౌండ్ లేకపోయినా అన్నయ్య సొంతంగా ఎదిగారు. ఇప్పుడు మా తరువాత తరం పిల్లలకు ఒక బ్యాక్ గ్రౌండ్ ఉంది. నాగబాబు ఎమ్మెల్సీగా ఎంపిక అవుతారు. మంత్రి అనేది తరువాత చర్చేస్తాం. నాగబాబు త్యాగం గుర్తించి రాజ్యసభ అనుకున్నాం. అక్కడ కుదరలేదు కాబట్టి.. ఎమ్మెల్సీ అనుకున్నాం. నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ ఏ కులమో నాకు తెలియదు. అతని పని తీరు నచ్చి మంత్రి పదవి ఇచ్చాను. రాజకీయాల్లో కులంకాదు.. పని తీరే ప్రామాణికం అనిచెప్పుకొచ్చారు.

**పేర్ని నాని వ్యవహారంలో నిందితులకు శిక్షలు తప్పవు:** బియ్యం మాయం కేసులో పేర్నినాని ఉదంతంపై ప్రస్తావిస్తూ రేషన్ బియ్యం మాయమైంది నిజమన్నారు. డబ్బులు కట్టేంది వాస్తవమన్నారు. ఇంట్లో ఆడవాళ్ల పేరుతో గోడౌన్ పెట్టిందే ఎలా అని ప్రశ్నించారు. "చంద్రబాబు ఇంట్లో ఆడవాళ్లను మీరు తిట్టలేదా. మేము ఆడవాళ్ళను కేసులో ఇరకించలేదు. ఆయన చేసిన తప్పుకు వాళ్లే ఇంట్లో వాళ్లను వీధిలోకి తెచ్చారు. అప్పుడు బూతులను తిట్టి, ఇప్పుడు నీతులు వల్లిస్తే ఎలా. చట్ట ప్రకారం ఆ కేసులో వర్యులు ఉంటాయ్యా అని స్పష్టం చేశారు. భార్యను కేసులోకి లాగారని పేర్నినాని అనడం కరెక్ట్ కాదన్నారు. మరి చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని గురించి వాళ్ళు ఎలా మాట్లాడారని ప్రశ్నించారు. పేర్ని నాని గోడౌన్‌లో తప్పు జరగకపోతే ఆయన 1 కోటి 70లక్షల రూపాయలు ఎలా చెల్లించారని ప్రశ్నిస్తూ తప్పు జరిగింది కాబట్టే ఆయన చెల్లించా రన్నారు. చట్టం ముందు అందరూ సమానులే అన్న విషయం తెలుసుకోవాలని పవన్ పేర్కొన్నారు.



సీఎం చంద్రబాబు నాయుడుకు రూ.1 కోటి చెక్కును అందచేస్తున్న ఎన్‌ఆర్‌ఐ, డాక్టర్ సూరపనేని వంశీకృష్ణ, డాక్టర్ ప్రతిభ దంపతులు

## బసవతారకం కేన్సర్ హాస్పిటల్‌కు రూ.1 కోటి విరాళం

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో నిర్మించనున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి ఎన్ ఆర్ఐ, డాక్టర్ సూరపనేని వంశీకృష్ణ, డాక్టర్ ప్రతిభ దంపతులు భారీ విరాళం ఇచ్చారు. పల్నాడు జిల్లా, అమరావతి మండలం, అత్తులూరు గ్రామానికి చెందిన ఈ దంపతులు సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడను కలిసి ఈ మేరకు రూ.1 కోటి చెక్కును అందించారు.పేదల వైద్యం కోసం పెద్ద మనసుతో ముందుకొచ్చిన వంశీకృష్ణ, ప్రతిభ దంపతులను సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభినందించారు. రాజధాని అమరావతి నిర్మాణంలోనూ ఎన్ఆర్ఐలు పాలుపంచుకోవాలని సీఎం పిలుపునిచ్చారు.ఈచెక్కును హిందూపురం ఎమ్మెల్యే,బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ బాలకృష్ణకు సీఎం చంద్రబాబు అందజే యను న్నారు. సీఎంను కలిసిన వారిలో డాక్టర్ ప్రతిభతో పాటు ఆమె తండ్రి నూతలపాటి సురేంద్రబాబు, ఇతర కుటుంబసభ్యులు, ఇంకా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

## హోంమంత్రి అనితతో ఎంపి కేశినేని భేటీ

**విజయవాడ,డిసెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** హోంమంత్రి అనితతో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)తో సోమవారం సచివాలయంలో సమావేశమయ్యారు. కేంద్ర హోంశాఖ పార్లమెంటరీ కమిటీలో సభ్యుడైన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)తో కలిసి సోమవారం రాష్ట్ర సచివాలయంలో హోం, విపత్తు నిర్వహణ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులతో హోం మంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలు రెండుగా విడిపోయి పది సంవత్సరాలు కావొస్తోన్నప్పటికీ కేంద్రం నుండి రావాల్సిన 118కీలక శిక్షణ సంస్థల ఏర్పాటు జరగలేదు. విపత్తు నిర్వహణకు సంబంధించి కేంద్రంనుంచి రావాల్సిన రూ.1150 కోట్ల తాత్కాలిక నిధులను కూడా రాబట్టాల్సి ఉంది. పోలీస్ స్టేషన్లు, జైళ్ళ ఆధునికీకరణకు కేంద్రం నుంచి పెండింగ్ నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని సమావేశంలో కేంద్ర హోంశాఖ కమిటిలో సభ్యుడు, ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు. ఈ సమావేశం అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ టెక్నాలజీ పెరుగుతూ నేర స్వరూపం మార్చుకుంటోన్న నేప థ్యంలో పోలీస్ స్టేషన్స్, జైళ్ల ఆధునీకరిం చేందుకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం హోం మినిస్టర్ అనితతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర హోంశాఖ కమిటిలో సభ్యుడిగా ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను హోంమంత్రి అనిత నేతృత్వంలో జనవరి 8,9 తేదీల్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాని కలిసి త్వరలో వివరిస్తామన్నారు. అలాగే గ్రేహౌండ్స్,అప్పావంటి కీలక సంస్థలను నెలకొల్పేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సమీక్షా సమావేశంలో హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి, ఐజీ విజయకుమార్, ఆకె రవికృష్ణ, ఎస్పీ ఎస్ఐబీ, గీతాదేవి, జైళ్ల శాఖ అడిషనల్ ఎస్పీ రఘు, డీజీ ఫైర్ మాదిరెడ్డి ప్రతాప్, విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్, రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బ్రిగేడైర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఇక ఎంపి కేశినేని శివనాథ్ మంత్రి అనితకు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్క రించటం తోపాటు వెంకటేశ్వరస్వామి, కొండపల్లి బొమ్మను బహుకరించారు.



సోమవారం పోలీసు శాఖలోని పలువురు అధికారులతో హోంమంత్రి అనిత,ఎంపీ చిన్ని సమావేశ దృశ్యం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ కుటుంబం

## రాహుకేతుదోష నివారణ పూజలకు గంటల కొద్ది నిరీక్షణ

**శ్రీకాళహస్తి,డిసెంబరు 30 ప్రభాతవార్త:** సోమవారం శ్రీకాళహస్తీశ్వరునికి అభిషేకాలు జరుపుటకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. అయితే సోమవారం మార్గశిర అమావాస్య కావటంతో తమిళనాడుకు చెందిన భక్తులు అధికంగా వచ్చారు. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు 30వేల మంది దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. అయితే ఆలయ ప్రోటోకాల్‌మేరకు ఎవ్వరికి ఇబ్బంది లేకుండా డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి పిఆర్ఒ రవి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరి యాదవ్, సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్‌లు పర్య వేక్షించారు.వచ్చిన విఐపిలకు ఆలయ ఇఒ టి. బాపిరెడ్డి భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనాలకు ఏర్పాట్లు చేసారు. సోమవారం అభిషేకాలు 146 జరిగాయి, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 54 రాహుకేతుదోష నివారణ పూజలు 5071 ప్రత్యేక దర్శన టిక్కెట్లు ద్వారా 5353 మంది ప్రవేశించారు.ప్రదోష నంది సేవలో 26 మంది పాల్గొన్నారు.ఆలయంలో కొత్తగా ప్రవేశ పెట్టిన నిత్యకళ్యాణానికి భక్తుల నుంచి స్పందన వచ్చింది, సోమవారం 12 కళ్యాణోత్సవాలు జరిగాయి.పాతికవేల మంది దర్శనం చేసుకున్నట్లు రికార్డు అయ్యింది.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. దక్షిణ గోపురం వద్ద వేదపండితులు మారుతీ శర్మ, అవినాష్‌శర్మ, వేద మంత్రాలతో స్వాగతం పలకగా ఏర్పాట్లను ఎఇఒ లోకేష్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుబ్రమణ్యం, హరియాదవ్‌లు పర్యవేక్షించారు. మృత్యుంజయ ఆలయం వద్ద మంత్రికి ఇఒ టి. బాపిరెడ్డి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను, తీర్థ ప్రసాదాలను అందించారు.

## జనసేనలో చేరిన వైఎస్సార్సీ నేతలు

**మంగళగిరి,డిసెంబరు 30,ప్రభాతవార్త :** వైసీపీకి భారీ షాక్ తగిలింది.మాజీ ఎమె ్మల్సీ జయ మంగళం వెంకటరమణ,అలానే మంగళగిరికి చెందిన ఆప్కో మాజీ ఛైర్మన్ గంజి చిరంజీవిలు జనసేన తీర్థం పుచ్చుకున్నారు.ఈ మేరకు సోమవారం మంగళగిరిలోని జనసేన రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ సమక్షంలో వీరు జనసేనలో చేరారు.పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా సూచించారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళగిరి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. గంజి చిరంజీవి 2024ఎన్నికల్లో తొలుత వైసీపీ మంగళగిరి అభ్యర్థిగా ప్రకటిం చినప ్పటికీ చివరి నిమిషంలో మరొకరికి పార్టీ మంగళగిరి సీటును



కేటాయించడం తెలిసింది.ఈ కార్యక్రమంలో మంగళగిరి జనసేనఇన్‌చార్జ్ ఏపి మెడికల్ సర్వీస్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర మ్రన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గంజి రాధా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ యంత్రాంగంలో బిసిలకు కీలక పాత్ర

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ యంత్రాంగంలో బీసీలకు మరో సారి కీలక ప్రాధాన్యతను ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బీసీ అధికారి కె.విజయానంద్‌కు అవకాశం కల్పించారు. 1992 బ్యాచ్‌కు చెందిన బీసీ అధికారికి ముఖ్యమంత్రి చంద్రబాబు టాప్ పోస్ట్ ఇచ్చారు. ఉమ్మడి ఏపీలో గానీ, నవ్యాంధ్రలోగాని ఇప్పటి వరకు బీసీలకు సీఎస్ పోస్టు దక్కలేదని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. తొలిసారి బీసీ అధికారికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీఎం చంద్రబాబు అవకాశం కల్పించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన టీటీడీ ఈవోగా బీసీ అధికారి శ్యామలరావు ఉన్నారు. ప్రస్తుతం డీజీపీగా ఉన్న ద్వారకా తిరుమల రావు కూడా బీసీనే.. అటు ప్రభుత్వంలోను, పార్టీలోనూ, బీసీలకు చంద్రబాబు సముచిత స్థానం కల్పించారు. అలాగే తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా బీసీ నేత పల్లా శ్రీనివాస్ ఉన్నారు. శాసన సభ స్పీకర్‌గా మరో సీనియర్ నేత చింతకాయల అయ్యన్న పాత్రుడుకు అవకాశం ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎస్, డీజీపీ సహా అన్ని కీలక స్థానాల్లో తన సామాజిక వర్గానికి చెందిన వాళ్లనే జగన్ రెడ్డి నియమించారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఈ 31వ తేదీపదవీ విరమణ చేయ న్నారు. ఈ నేపథ్యంలో తదుపరి ప్రధాన కార్య దర్శిగా కె. విజయానంద్‌ను సీఎం చంద్రబాబు ఎంపిక చేశారు. అనంతరం ఆయన నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు విడుదల య్యాయి. కాగా, ఈ పోస్టుకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారుల పేర్లు వినిపించాయి. వీరిలో జి.సాయి ప్రసాద్ పేరు ప్రముఖంగా తెరమీదికి వచ్చింది. అయితే, ఈయనకు సర్వీసు ఇంకా ఉండడంతో విజయానంద్ వైపే చంద్రబాబు మొగ్గు చూపారు.

కాగా, తనకు ప్రభుత్వ ప్రధాన కార్య దర్శిగా బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్ర బాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు విజ యానంద్ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నియామకానికి సంబంధించిన జీవో జారీకి ముందు సీనియర్ ఐఏఎస్ అధి కారులు సాయిప్రసాద్, విజయానంద్‌లతో ఉండ వల్లిలోని తన నివాసంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు సమావేశమయ్యారు. ఇద్దరూ సీనియర్లే అయినప్పటికీ ప్రత్యేక పరిస్థితుల్లో విజయానంద్‌కు సీఎస్‌గా అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఇద్దరూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సీనియర్ ఐఏఎస్‌ల సహాయ, సహకారాలు ప్రభుత్వానికి చాలా అవసరమని వివరించారు.

1992 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి కె విజయానంద్ 1993లో అదిలాబాద్ అసిస్టెంట్ కలెక్టర్‌గా కెరీర్ ప్రారంభించారు. తరువాత 1996లో రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా పని చేశారు. అనంతరం 1996 నుండి గ్రామీణాభివృద్ధిశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా, తర్వాత రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా, శ్రీకాకుళం, నల్గొండ జిల్లాల కలెక్టర్‌గా 1998 నుండి 2007 వరకూ పనిచేశారు. అలాగే 2008లో ప్లానింగ్ అండ్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా విజయానంద్ భాధ్యతలు నిర్వహించారు.

## కొండాపూర్ క్వేక్‌ఎరీనా పబ్‌లో పోలీసుల సోదాలు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 30, ప్రభాత వార్త:** నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్‌ను నియంత్రించడం కోసం ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులు పలు పబ్‌లు, రెస్టారెంట్లలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కొండాపూర్‌లోని క్వేక్ ఎరీనా పబ్‌లో ఆదివారం రాత్రి సోదాలు నిర్వహించి, పబ్‌లో ఉన్న వారికి పరీక్షలు చేశారు. ఇందులో 8మందికి డ్రగ్స్ పాజిటీవ్ రావడంతో వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... కొండాపూర్ మజీద్‌బండలో గల మాయా కన్వెన్షన్ సెంటర్ ఆవరణలో క్వేక్ ఏరినా పబ్ కొనసాగుతుంది. ఈ పబ్‌లో ఆదివారం రాత్రి పియానో ప్లేయర్ బెన్ బూమర్ షోను ఏర్పాటు చేశారు. కాగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డ్రగ్స్‌ను ముందు జాగ్రత్తగా అరికట్టడం కోసం పోలీసులు గత రెండు రోజులుగా హైటెక్‌సిటీ పరిధిలోని పలు పబ్‌లలో వరుస సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి క్వేక్ ఏరినా పబ్‌లో సైతం సోదాలు చేపట్టారు. టిజిన్యాబ్, ఎస్ఓటీ మాదాపూర్, గచ్చిబౌలి పోలీసుల ఆధ్వర్యంలో పబ్‌ను పూర్తిగా ఆధీనంలోకి తీసుకొని ఈవెంట్‌లో పాల్గొన్న దాదాపు 25మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. యూరిన్‌తో పాటు సెలైవా పరీక్షలు చేపట్టగా, ఇందులో 8మందికి గంజాయి డ్రగ్స్ పాజిటీవ్ వచ్చింది. దీంతో వీరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా పాజిటీవ్ వచ్చిన వారిలో నలుగురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉన్నట్లుగా తెలుస్తుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నిట్ నెం.18/ఏ.టి.ఓ/2024-25, తేది: 24.12.2024
సూపరింటెండింగ్ ఇంజనీరు, పంచాయతీరాజ్ సర్కిల్, ఏలూరు, ఏలూరు జిల్లాలోని SW Hostel Repairs గ్రాంట్ నందు ఒక పనికిగాను అంచనా విలువ రూ.41.00 లక్షలకు www.apeprocurement.gov.in ప్లాట్ ఫారం ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు స్వీకరణ తేది: 02.01.2025 నుండి 07.01.2025 మ.3.30గం.ల వరకు.
సం/-. పర్యవేక్షక ఇంజనీరు, పంచాయత్‌రాజ్ సర్కిల్, ఏలూరు.
DIPR.NO. 15000/CL/ADVT/1/1/2022-23 తేది: 30.12.2024

SMFG IndiaCredit
SMFG INDIA CREDIT COMPANY LIMITED
(Formerly Fullerton India Credit Company Limited)
కార్పొరేట్ కార్యాలయం: 10వ అంతస్తు, కార్యాలయం నం.101, 102 & 103, 2 నార్త్ ఎవెన్యూ, మేకర్ మేక్సిటీ, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబై-400051.
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8(1) క్రింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (2002 యొక్క 54) క్రింద దిగువ సంతకందారుడు SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్) దాని నమోదిత కార్యాలయం కామర్‌జోన్ ఐటి పార్క్, టవర్-బి, 1వ అంతస్తు, నం.111, మౌంట్ పూనమల్లె రోడ్, పోరూర్, చెన్నై-600116 మరియు కార్పొరేట్ కార్యాలయం, 10వ అంతస్తు, కార్యాలయం నం.101, 102 & 103, 2 నార్త్ ఎవెన్యూ, మేకర్ మేక్సిటీ, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబై 400051 వద్ద కలిగివున్నదాని అధీకృత అధికారి అయినందున సెక్షన్ 13(12) నిబంధన 3తో చదువబడే సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 10.10.2024న డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. రుణగ్రహీత(లు): 1) శ్రీ లక్ష్మి గణపతి ఎంటర్‌ప్రైజెస్ 2) మల్లూరు అలేఖ్య 3) మల్లూరు నాగ వెంకట సత్య ఆంజనేయ సురేష్ రుణ ఖాతా నం. 212120911710744, 212120911404299 క్రింద నోటీస్‌లో పేర్కొన్న తిరిగి చెల్లించవలసిన రుణ మొత్తం రూ.40,85,466/- (రూపాయలు నలభై లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల అరవై ఆరు మాత్రమే) 08.10.2024 నాటికి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తం తిరిగి చెల్లించవలసినదిగా ప్రకటించడమైనది.
రుణగ్రహీత(లు) బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యొక్క నిబంధనలు 2002 నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉపవిభాగం (4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ క్రింద పేర్కొనబడిన ఆస్తిని ఈ 26వ రోజు డిసెంబర్, 2024 సంవత్సరంలో స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది. రుణగ్రహీతను ప్రత్యేకంగాను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరిపినా SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్) బకాయి మొత్తం రూ.40,85,466/- (రూపాయలు నలభై లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల అరవై ఆరు మాత్రమే) 08.10.2024 నాటికి మరియు అపైన వడ్డీతో.
చట్టపు విభాగం 13 యొక్క ఉపవిభాగం (8) యొక్క ఏర్పాటు ప్రకారం రుణగ్రహీత తనఖాపెట్టబడిన ఆస్తి తిరిగి పొందే కాలానికి సంబంధించిన ఏర్పాటును రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.
స్థిరాస్తి యొక్క వివరణ : పాత కృష్ణా జిల్లా (ప్రస్తుత ఏలూరు జిల్లా)-నూజివీడు SRO-నూజివీడు రెవెన్యూ మండలం-అన్నవరం గ్రామం, R.S. నం.160/3 (ఎక.0.15 1/2 సెంట్లు యొక్క విస్తీర్ణం దీనిలో)-R.S. నం.160/3A (ఎక.0.06 1/2 సెంట్లు యొక్క విస్తీర్ణం దీనిలో) దానిలో మొత్తం 1064.8 చ.గజాలు యొక్క ఆస్తి యొక్క విస్తీర్ణం. అన్ని ఈజ్‌మెంట్ హక్కులతోసహా. సరిహద్దులచే: తూర్పు: మల్లూరు లక్ష్మణరావు యొక్క స్థలం, రాజపుత్ర-శోభారాణి, లక్ష్మీ ఫణి శ్రీ దుర్గాదేవి యొక్క సైట్. పడమర: 19 లింక్‌ల వెడల్పు జాయింట్ కాలిదారి, ఉత్తరం: ఇతరులు మరియు చర్చి యొక్క స్థలం, దక్షిణం: మల్లూరు నాగ వెంకట సత్య ఆంజనేయ సురేష్, మల్లూరి లక్ష్మణ రావు, జాయింట్ రైస్ మిల్, స్థలం.
ప్రదేశం: ఏలూరు, తేది: 31.12.2024 సం/- అధీకృత అధికారి
SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)

# దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.2కోట్ల 70లక్షలు



హుండీలెక్కింపులను పర్యవేక్షిస్తున్న ఇఓ, కె.ఎస్.రామారావు, హైకోర్టు న్యాయమూర్తికి దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం, కళాకారుల నృత్యనీరాజనం

**ఇంద్రకీలాద్రి, డిసెంబరు 30, ప్రభాతవార్త:** దుర్గమ్మ వారికి భక్తులు హుండీల ద్వారా సమ ర్పించిన కానుకలను సోమవారం లెక్కించగా రు.2కోట్ల 70లక్షల 66వేల 162లు లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు వెల్లడించారు. బంగారం 210 గ్రాములు, వెండి 11 కెజిల 240 గ్రాములు, విదేశీ కరెన్సీ 536యుఎస్ఏ డాలర్లు, 10 ఆస్ట్రేలియా డాలర్లు, 1/2 కువైట్ దీనార్లు, 100 ఉగాం డా షిల్లింగ్స్, 10 యూరోలు, 5 ఇంగ్లాండ్ పౌండ్లు, 1 ఖతార్ రియాల్, 5 యుఎఇ దిర్హమ్స్, 20 స్కాట్లాండ్ పౌండ్లు, 50 కెనెడా డాలర్లు, 15 సింగపూర్ డాలర్లు కూడా భక్తులు కానుకలుగా దుర్గమ్మకు సమర్పించినట్లు ఇఓ తెలిపారు. ఈఓ పర్యవేక్షణలో ఆలయ ఎస్‌పిఎఫ్, దేవదాయ శాఖ అధికారులు, ఆలయ అధికారులు, సిబ్బంది, ఒన్‌టౌన్ పోలీస్, దుర్గమ్మ సేవాదారులు పాల్గొన్నారు.

**దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి :** రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్ విజయ్ సోమవారం దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మ వారికి నృత్యనీరాజనం:** దుర్గమ్మవారి ఆలయంలో సోమవారం జరిగిన నృత్యనీరాజనం భక్తులను అలరించింది. విశాఖకు చెందిన కూచిపూడి నాగచందన నేతృత్వంలో 18 మంది శిష్యబృందం శుక్లాంబరదరం, భావములోన, మహాలక్ష్మి అష్టకం, అష్టలక్ష్మి, అర్ధనారీశ్వర స్తోత్రం, కామాక్షి స్తుతి, బాలాత్రిపుర సుందరిదేవి, శివాష్టకం, భజమానస, జనుతలను ప్రదర్శించి ఆహుతుల మన్ననలందుకున్నారు.

## జగన్‌మోహన్‌రావుతో యుఎస్‌ఎ క్రికెట్ చైర్మన్ భేటీ

**హైదరాబాద్,డిసెంబరు 30,ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావుతో అమెరికా క్రికెట్ సంఘం చైర్మన్ పి.వేణురెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సోమవారం మాదపూర్‌లోని జగన్‌మోహన్‌రావు క్యాంప్ కార్యాలయంలో ఆయన్ని వేణురెడ్డి కలి శారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య క్రికెట్ అభివృద్ధిపై విస్తృతమైన చర్చ జరిగింది. అమెరికా పురుషుల, మహిళల అండర్19 టీమ్‌లతో పాటు జాతీయ జట్లతో హైదరాబాద్ టీమ్‌లు స్నేహపూర్వక మ్యాచ్‌లు ఆడేందుకు ప్రణాళిక రూపొందించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. అలానే భవిష్యత్‌లో హైదరాబాద్ జట్లు కూడా అమెరికా పర్యటనకు వెళ్లేందుకు వీలుగా ఇరు క్రికెట్ సంఘాల టూర్ క్యాలెండర్‌ను తయారు చేయాలని చర్చించారు. దీనిపై హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్‌లో త్వరలో చర్చించి అధికారికంగా ప్రకటన చేస్తామని జగన్‌మోహన్ రావు తెలిపారు.

## లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలి

**దుద్యాల,డిసెంబరు 30, ప్రభాతవార్త:** దుద్యాల మండలంలోని హకీంపేట గ్రామంలో సిపి ఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుస్స చంద్రయ్య అధ్య క్షతన రైతాంగ సభ నిర్వహిం చారు. ఈ రైతాంగ సభలో సిపి ఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొ న్నారు. తమ్మినేని వీరభద్రం మాట్లా డుతూ ఇండస్ట్రియల్ కారిడార్‌కు ప్రభుత్వం ప్రత్యామ్నాయ భూములు చూడాలన్నారు.

## మంత్రి కొండా సురేఖతో బిసి మహిళా విభాగం నేతల భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** రవీంద్రభారతిలో జనవరి 3వ తేదిన నిర్వహించనున్న సావిత్రీబాయి ఫూలే 194వ జయంతుత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని కోరారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర బిసి వుమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలను వారు మంత్రి సురేఖకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంపూర్ణ వికాసమే లక్ష్యంగా భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలను చేపట్టనున్నదని మంత్రి సురేఖ అసోసియేషన్ సభ్యులకు తెలిపారు.

## పది మంది యువ ఐపిఎస్‌లకు పోస్టింగులు

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు విభాగంలో కొత్తగా చేరిన పది మంది యువ ఐపిఎస్ అధికారులకు ప్రభుత్వం పలుచోట్ల ఏఎస్‌పిలుగా పో స్టింగులు ఇచ్చింది. ఉట్నూరు ఏఎస్‌పిగా కాజల్, ఆసిఫాబాద్ ఏఎస్‌పిగా చిత్తరంజన్, కామారెడ్డి ఏఎస్‌పిగా చైతన్య రెడ్డి, జనగామ ఏఎస్‌పిగా చేతన్ నితిన్, భద్రాచలం ఏఎస్‌పిగా విక్రాంత్ కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్‌పిగా శుభం ప్రకాష్, నిర్మల్ ఏఎస్‌పిగా రాజేష్ మీనా, దేవరకొండ ఏఎస్‌పిగా మౌనిక, భువనగిరి ఏఎస్‌పి గా రాహుల్ రెడ్డిని నియమితులయ్యారు, ఈ మేరకు సోమవారం సర్కారు ఆదేశాలు జారీ చేసింది.

## జనవరి 2 నుంచి డిఇఇసెట్-24 అభ్యర్థులకు మళ్లీ కౌన్సెలింగ్

### 4 వరకు దరఖాస్తులకు అవకాశం, 9న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో డిప్లమా ఇన్ ఎలి మెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐఈడీ), డిప్లమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (డీఎస్ఈ)లో అడ్మిషన్ల కోసం నిర్వహించే డీఈఈసెట్- 2024లో అర్హత సాధించిన వారికి మరోసారి కౌన్సెలింగ్ అవకాశం కల్పించ నున్నారు. జనవరి 2 నుంచి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు డీఈఈసెట్ -2024 కన్వీనర్ శ్రీనివాస్ చారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే డీఈఈసెట్‌లో అర్హత సాధించిన వారు ఫేజ్-1, ఫేజ్-2లో కౌన్సెలింగ్‌కు హాజరు కాని వారు మరోసారి వెబ్‌కౌన్సెలింగ్‌కి హాజరు కావడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. జనవరి 2 నుంచి 4 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వారికి జనవరి 9న సీట్ల కేటాయింపు చేయనున్నట్టు పేర్కొన్నారు. సీటు పొం దిన అభ్యర్థులు జనవరి 9 నుంచి 13 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని శ్రీనివాస్‌చారి ప్రకటనలో స్పష్టం చేశారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఆర్థిక సంస్కరణలు తెచ్చిన వ్యక్తి మన్మోహన్‌సింగ్

### సంతాప రోజుల్లో న్యూఇయర్ వేడుకలకు వియత్నాంకు వెళ్లిన రాహుల్‌గాంధీ

### అసెంబ్లీలో బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాత వార్త:** ఆర్థిక వేత్తగా దేశంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు ప్రజలు ఎన్నటికీ మరువబోరని బిజెపి శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఇవాళ అసెంబ్లీలో మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానంపై మహేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. నిగమ్‌బోధ్‌లో కేంద్ర ప్రభుత్వం మన్మోహన్ సింగ్ జ్ఞాపకార్థంగా స్మారక చిహ్నం ఏర్పాటు చేయబోతోందని తెలిపారు. అయితే, గతంలో పివి నరసింహా రావు ప్రధానిగా ఉండి చనిపోయాక ఆ నాడు కేంద్రంలో అధికారంలో ఇదే కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబ సభ్యులకు ఢిల్లీలో ఇంచు స్థలం కూడా కేటాయించలేదని ఆరోపించారు. ఆయనకు భారతరత్న ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాతే పివి నరసింహా రావును భారతరత్నతో సత్కరించుకున్నామన్నారు. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తెస్తే చింపి అవమానపరించింది రాహుల్‌గాంధీ అన్నారు. మరోవైపు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చనిపోతే వారం రోజుల పాటు కేంద్రం సంతాప దినాలను ప్రకటించిందని తెలిపారు. అయితే, అవేమి పట్టకుండా లోక్‌సభ పక్ష నేత రాహుల్ గాంధీ మాత్రం న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొనేందుకు వియాత్నాం వెళ్లడం మన్మోహన్ సింగ్‌ను అవమానించడమేనని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మన్మోహన్‌సింగ్‌పై రాహుల్‌గాంధీ ఎంత ప్రేమ ఉందో తెలిసిపోతుందన్నారు. ఏలేటి కామెంట్స్‌పై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. ఏలేటి వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్‌బాబు తప్పు పట్టారు. సంతాప సభలో రాజకీయ ప్రసంగం వద్దని సూచించారు. ఈ నేపథ్యంలో కొంత గందర గోళం నెలకొంది. ఈ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని అనడంతో మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలను రికార్డుల నుంచి స్పీకర్ తొలగించారు.

## మౌనముని కాదు.. సంక్షేమ సారథి

### సంతాప తీర్మానంపై మంత్రి సీతక్క

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** దేశ చరిత్రలో మైలు రాళ్ళుగా నిలిచిపోయే పరిపాలన సంస్కరణలను, సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత మన్మోహన్‌సింగ్‌ది అని మంత్రి సీతక్క అన్నారు. సోమ వారం అసెంబ్లీలో మాజీ మంత్రి ప్రధాని మన్మోహన్‌సింగ్ సంతాప తీర్మానంపై మంత్రి మాట్లాడారు. భౌతికంగా మన్మోహన్ సింగ్ మన మధ్య లేకపోయినా ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతాయన్నారు. సంక్షేమ స్వాప్నికుడిగా ఆయన పేరు పదిలంగా ఉంటుందని, త్యాగాల సన్నిధి, సంక్షేమ సారధిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని, ఆశయాలను సమోన్నతంగా నిలపడంలో మన్మోహన్ సింగ్ అమోఘమైన కృషి చేశారన్నారు. తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పివి నరసింహారావు విప్లవాత్మక సంస్కరణల వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని యూపిఎ చైర్ పర్సన్ సోనియ సారథ్యంలో సంక్షేమ చట్టాలు, సామాజిక న్యాయ విధానాలను అమలు పరిచారు. హక్కుల ఆధారిత అభివృద్ధి విధానాన్ని అవలంభించారన్నారు.



60 యేళ్ల తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రధాని హోదాలో ఎలాంటి అవరోధాలు లేకుండా చేసి ప్రత్యేక తెలంగాణ కలను సాకారం చేసిన మన్మోహన్ సింగ్ యావత్ తెలంగాణ ప్రణమిల్లి నివాళ్లు అర్పిస్తుందన్నారు. పేదల సంక్షేమం ఒక యజ్ఞం లాగా నిరాటంకంగా సాగాలని ప్రతి సంక్షేమ పథకానికి చట్ట బద్ధత కల్పించిన ఘనత మన్మోహన్ సింగ్‌కు దక్కుతుందన్నారు. సామాన్య ప్రజలకు హక్కుగా ప్రధానిగా నాడు ఆయన అందించిన సంక్షేమాన్ని కాపాడుకోవడమే ఆయనకు నిజమైన నివాళి. ప్రజల హక్కుల మీద దాడి, సంక్షేమ పథకాల్లో కోతలు విధిస్తున్న తరుణంలో సంక్షేమ చట్టాల పరిరక్షణ కోసం మన్మోహన్ సింగ్ స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు మనం సిద్ధపడాలని సీతక్క అన్నారు. ఆ మహనీయుడికి భారత అత్యున్నత అవార్డు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని సీతక్క అన్నారు.



## తెలంగాణ కలను సాకారం చేసిన మన్మోహన్‌సింగ్ సేవలు చిరస్మరణీయం

### అసెంబ్లీలో సభ్యుల ఘననివాళి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రసంగం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 30:** భారత దేశ మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ మృతి పట్ల అసెంబ్లీ ఘన నివాళి అర్పించింది. తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. ఈ మేరకు సోమవారం అసెంబ్లీలో స్పీకర్ గడ్డ ప్రసాదకుమార్ సంతాప ప్రతిపాదన చేశారు. మన్మోహన్‌సింగ్ ప్రధానమంత్రిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన బిల్లు పార్లమెంటు ఉభయ సభలలో నెగ్గి రాష్ట్రపతి ఆమోదం పొందేవరకు కూడా సంపూర్ణ సహకారం అందించారని తెలిపారు. తెలంగాణ ప్రజల సుదీర్ఘ కలను సాకారం చేసిన ఆ మహానేత సేవలు సదా చిరస్మరణీయని పేర్కొన్నారు. మన్మోహన్‌సింగ్ 1932 సెప్టెంబర్ 26వ తేదీన అవిభక్త భారతదేశంలో పంజాబ్ రాష్ట్రంలోని ఘా గ్రామంలో జన్మించారని, ఆయన ప్రాథమిక, మాధ్యమిక విద్యను పంజాబ్ రాష్ట్రంలో పూర్తి చేశారని, పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి ఎంఏ (ఎకానమిక్స్)లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారని తెలిపారు.బ్రిటన్ లోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్ ట్రై పోస్ పట్టా పొందారని, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందారని తెలిపారు.పంజాబ్ యూనివర్సిటీ, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లలో ఫ్యాకల్టీగా కూడా పని చేశారని తెలిపారు. అక్టోబర్, 1991 నుండి ఏప్రిల్, 2024 వరకు ఆరు పర్యాయాలు రాజ్యసభ సభ్యులుగా ఎన్నికయ్యారని, 1991 నుండి 1996 వరకు పివి నర్సింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేశారు. 1998 నుండి 2004 వరకు రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారని పేర్కొన్నారు. 2004, మే 22 నుండి 2014, మే 26 వరకు 10 సంవత్సరాల పాటు భారత దేశ 13 వ ప్రధానమంత్రిగా పని చేశారని,ఆయన పదవీ కాలంలో భారతదేశానికి ఎన్నో కీలకమైన విజయాలను అందించారని చెప్పారు. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధానాలు, ప్రాముఖ్యం సంతరించుకున్నాయని,ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ చట్టం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం,సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం వంటి గొప్ప చట్టాలు రూపుదిద్దుకొన్నాయన్నారు. ఆయన పాకిస్తాన్‌తో శాంతి చర్చలు చేపట్టి, భారత పాకిస్తాన్ దేశాల మధ్య సయోధ్యకు కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన 1971 లో భారత ప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వ శాఖ ఆర్థిక సలహాదారునిగా పనిచేశారని, తరువాత కొద్ది కాలానికే 1972 లో ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రధాన సలహాదారునిగా నియమితులయ్యారని పేర్కొన్నారు. 1976-80లో ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా, 1982-85లో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌గా, 1985-87 లో ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్‌గా పనిచేశారని పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణలకు సంబంధించి సమగ్ర విధానం ఆవిష్కరణలో ఆయన నిర్వహించిన పాత్ర నేడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందన్నారు. అత్యంత ప్రగతిశీల నేతగా అందరి మన్ననలను పొందారు. ప్రజా జీవితంలో ఎన్నో పురస్కారాలు అందుకున్నారని తెలిపారు.. 1987లో భారత దేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో రెండవది అయిన పద్మ విభూషణ్, 2002 లో అత్యుత్తమ పార్లమెంటేరియన్, 2010లో వరల్డ్ స్టేట్స్ మెన్‌తో సహ మరెన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులను అందుకున్నారని తెలిపారు.

## మన్మోహన్‌సింగ్.. సైలెంట్ ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా

### పివికి ఢిల్లీలో స్మారకం నిర్మించాలి:

### అసెంబ్లీలో కెటిఆర్ ప్రసంగం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 30:** మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పివి నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పారు. మన్మోహన్‌సింగ్ హాయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. సోమవారం అసెంబ్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరఫున పూర్తిగా మద్దతిస్తున్నామని ప్రకటించారు. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సం పూర్ణంగా ఏకీభవిస్తున్నట్లు సభలో ప్రకటించారు. మన్మోహన్‌సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అనేది నిర్వివాదాంశమన్నారు. పీవీ నరసింహారావు ప్రధానిగా ఎన్నికైన తర్వాత లాటరీ ఎంట్రీ ద్వారా రాజకీయాలతో సంబంధ లేని ఒక ఆర్థిక వేత్తను ఫైనాన్స్ మినిస్టర్‌గా నియమించారని పేర్కొన్నారు. మన్మోహన్‌సింగ్ 1991లో బడ్జెట్ ప్రతిపాదనలు చేస్తూ ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది. నా దేశం మేల్కొని ఉందంటూ ఆర్థిక వేత్తగా సంస్కరణలను ప్రవేశపెట్టారన్నారు. ఆ మాటలు.. ఆయన సిద్ధాంతం, పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూల మార్పులు తీసుకొచ్చిందన్నారు. కేవలం 15 రోజులు ఫారెక్స్ నిల్వలు ఉన్న నాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్చర్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంస్కరణల శీలి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని చెప్పారు. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పో యిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన అభ్యుదయ వాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్ అని చెప్పారు. అనివార్య పరిస్థితుల్లో.. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఏడాదిన్నరపాటు కేంద్ర మంత్రిగా పనిచేశారు. నాటి కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని గెలుపొందిన తర్వాత భాగస్వామ్య పక్షాలను మంత్రివర్గంలోకి తీసుకున్నారని చెప్పారు. కేసీఆర్‌కు షిప్పింగ్ మంత్రి పదవి ఇస్తే.. డీఎంకేతో చిక్కుముడి ఏర్పడింది. దీంతో మన్మోహన్ సింగ్ వద్దకు వెళ్లి తాను వచ్చింది పదవుల కోసమో, పోర్టు ఫోలియోల కోసమో కాదు.. తెలంగాణ కోసమని చెప్పిన కేసీఆర్.. ఆ మంత్రిత్వ శాఖను డీఎంకేకి ఇచ్చారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఉన్న నిబద్ధత, ఉద్యమానికి ఉన్న బలం, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి.. అన్నీ ఆయనకు అర్థమయ్యాయి కాబట్టే అనివార్య పరిస్థితుల్లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడిందని. దానిని తాము మర్చిపోమన్నారు. 'మన్మోహన్ సింగ్ నిబద్ధతను గుర్తుచేసే సందర్భంలో సరిగ్గా ప్రధానిగా వారు ఎన్నికైన తర్వాత ఆరు నెలలకు కేసీఆర్.. కేబినెట్ సహచరుడిగా డిసెంబర్ ముఖ్యమైన డెలిగేషన్ తీసుకొస్తున్నానని, తమకు సమయం ఇవ్వాలని కోరారు. బలహీన వర్గాలకు చెందిన నాయకులను తీసుకొస్తున్నానని, తమకు ఐదు నిమిషాలు సరిపోదని 30 నిమిషాలకు కావాలని కోరారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న నాటి ప్రధాని 45 నిమిషాలు సమయమిచ్చారు అని గుర్తు చేశారు. ఆయన్ని మనం సైలెంట్ ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా అని పిలువవచ్చు. మన్మోహన్ కాదు ఈయన మౌన మోహన్ సింగ్ అని, మౌనముని అని పేర్లు పెట్టారు. అయితే అవేవీ పట్టించుకోకుండా ఆయన పని ఆయన చేసుకుంటూ పోయారు. విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చారు. మనవాడైన పీవీ నరసింహారావుకు కూడా ఢిల్లీలో స్మారకం ఏర్పాటు చేయాలని తెలంగాణ శాసన సభ తీర్మానం చేయాలని, తెలంగాణ బిడ్డకు సముచిత గౌరవం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనే ప్రతిపాదన సభ నుంచి వెళ్తే బాగుంటుంది. ఢిల్లీలో అందరు ప్రధానులకు స్మారకం ఉంది. మన పీవీ నరసింహారావుకు లేదన్నారు.

## ఉద్యోగభద్రత కల్పించాలని వర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్ల ధర్నా

### ఉన్నత విద్యామండలి ముందు

### అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఆందోళన

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లకి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. యూనివర్సిటీల్లో పని చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు సోమవారం ఉన్నత విద్యా మండలి కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఉన్నత విద్యామండలి కార్యాలయం ఎదుట రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీ కు చెందిన కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొపెసర్స్ బేసిక్ డీఏ, హెచ్‌ఆర్‌ఏతో కూడిన బేసిక్ వేతనం ఇవ్వడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ధర్నా చేపట్టారు. రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు యొక్క సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకునేలా ఉన్నత విద్యా మండలి సహకరించాలని అసిస్టెంట్ ప్రొఫెసర్లు డిమాండ్ చేశారు.

12 యూనివర్సిటీల్లో 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు పనిచేస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్లను, డిగ్రీ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులను, పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులను ఏ విధంగా రెగ్యులరైజ్ చేశాలో, యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీసు కూడా రెగ్యులరైజ్ చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అనధికారిక బౌన్సర్లపై చర్యలు తీసుకోండి

### ప్రభుత్వానికి సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ విజ్ఞప్తి




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న అధ్యక్షుడు శ్రీకాంత్, చైర్మన్ డిఎస్‌రెడ్డి తదితరులు


**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనధికారికంగా కొనసాగుతున్న ప్రైవేట్ సెక్యూరిటీ బౌన్సర్లు, ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్బుల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్, చైర్మన్ డి ఎస్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 840 సెక్యూరిటీ ఏజెన్సీలు ఉండగా తమ అసోసియేషన్ పరిధిలో 200 ఏజెన్సీ ఉన్నాయని చెప్పారు. ఇక ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇష్టానుసారంగా సెక్యూరిటీ సర్వీసెస్ అందిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల సంధ్య థియేటర్లో జరిగిన ఘటనలో అల్లు అర్జున్ కోసం పనిచేసిన బౌన్సర్లకు రాష్ట్రంలోని ఏజెన్సీలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రణాళికాబద్దంగా జరగాల్సిన సెక్యూరిటీ సర్వీసెస్‌లను ఇష్టానుసారుగా నిర్వహించడం వల్లే ప్రమాదం చోటుచేసుకున్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఘటనలో మహిళా మృతి చెందడం తీవ్ర విచారకరమని అన్నారు. సెక్యూరిటీ ఏజెన్సీ వ్యవస్థపై నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ వెల్లడించిన అంశాలపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. గత ఎంతో కాలంగా ప్రైవేట్ సెక్యూరిటీ వ్యవస్థను క్రమబద్ధీ కరిస్తూ ఒకే యూనిఫామ్ ను ఆమోదించాలని కోరుతున్నామని చెప్పారు. గుర్తింపు లేకుండా కొన సాగుతున్న ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడంతో పాటు వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ వ్యవస్థకు తోడ్పాటును ఇవ్వాలని కోరారు.

## యేడాది బాలుడి కిడ్నాప్ కలకలం

### తాండూరు మండలం గౌతాపూర్‌లో ఘటన

### బాధితుల ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులు

**తాండూరు, డిసెంబరు 30, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా తాండూరులో ఏడాది బాలుడి కిడ్నాప్ కలకలం రేగింది. తాండూరు మండలం గౌతాపూర్ గ్రామంలో ఘటన చోటుచేసుకుంది. బాధిత కుటుంబసభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం చితాపూర్ ప్రాంతానికి చెందిన ఫాష అనే వ్యక్తి భార్య, పిల్లలతో కలిసి తాండూరు ప్రాంతంలోనే సంచారం వ్యాపారం చేస్తున్నాడు. గత కొన్ని రోజులుగా తాండూరు మండలం గౌతాపూర్ గ్రామంలోని మల్లన్న దేవాలయం సమీపంలో బహిరంగ ప్రదేశంలోనే నివాసముంటూ ఉదయం వివిద గ్రామాలలో తిరుగుతూ గ్యాస్ స్టౌవ్ కుక్కర్‌లు రిపేరింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సాయంత్రం తిరిగి గుడి సమీపంలోని భార్య పిల్లతో కలిసి ఉంటున్నారు. ఆదివారం రాత్రి గుడి ప్రదేశంలోనే భార్య, ముగ్గురు పిల్లతో కలిసి నిద్రించారు. సోమవారం ఉదయం నిద్రలేచి చూసే సరిగి తమతో ఉన్న ఏడాది వయసుకస ఉన్న బాబు కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినా కనిపించలేదు. దీంతో బాబుని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లి ఉంటారని అనుమానించి వెంటనే గౌతాపూర్ పోలీసులను ఆశ్రయించారు. విషయం తెలుసు కున్న ఎస్ఐ విఠల్‌రెడ్డి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని విచారించారు. బాధిత కుటుంబీకులతో పాటు గ్రామస్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు. అయితే, రాత్రి 11గంటల వరకు తనతోనే ఉన్న కొడుకు ఉదయం లేచి చూసేసరికి కలినిపించకపోవడంతో ఆతల్లి రోదనలు మిన్నంటాయి. కొడుకు ఎక్కడికైనా వెళ్తాడేమోనని తనకొంగుకు కట్టెసుకున్నానని, ఎవరో విడిపించుకొని తన కొడుకుని తీసుకు వెళ్లారంటూ విలపించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



గ్రామంలో విచారిస్తున్న పోలీసులు

## రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్

### అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 30:** మన్మోహన్‌సింగ్ హయాంలోనే విప్లవాత్మక భూసేకరణ చట్టం వచ్చిందని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీలో మన్మోహన్‌సింగ్‌పై సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. యావత్ భారతదేశ రైతాంగానికి ఏక కాలంలో ఋణమాఫీ చేసిన ఘనత ముమ్మాటికీ మన్మోహన్ సింగ్ కే దక్కుతుందని ఆయన కితాబిచ్చారుఅంతే కాదు జాతీయ సలహామండలి చైర్మన్ హోదాలో ఏ.ఐ.సి.సి.అధినేత్రి సోనియాగాంధీ గారి సూచనల మేరకు జాతీయ ఉపాధి హామీ పథకం చట్టంగా రూపొందింది మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోనే అన్నది దేశ ప్రజలు విస్మరించకూడదన్నారు.దానికి తోడు ఆదివాసీలకు పోడు భూముల మీద హక్కుచట్టం కల్పించింది కుడా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రధానిగా మన్మోహన్ సింగ్ వ్యవరించినప్పుడే అని ఆయన సభకు గుర్తుచేశారుముఖ్యంగా ప్రాజెక్టులు నిర్మించడానికి,పరిశ్రమలు నెలకొల్పడానికి అవసరమైన భూములను సేకరణగాను ఆయన ఆధ్వర్యంలో రూపొదిద్దుకున్న భూసేకరణ చట్టం మానవీయ విలువలకు అద్దం పడుతుందన్నారు. భూములు కోల్పయిన భూనిర్వాసితులకు పునరావాసం కల్పించడంతో పాటు నిర్వాసితులకు తగిన రీతిలో నష్టపరిహారం అందించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్ ఆర్ చట్టం మానవీయకోణానికి అద్దం పడుతోందని, అది రూపొందించి అమలులోకి తెచ్చింది ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడేనన్నారు. పౌర అణుపరీక్షలకు ఆధునిక సాంకే తిక పరిజ్ఞానం అందించేందుకు ప్రపంచ దేశాలు తటపటాయిస్తున్న సమయంలో అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోవడంతోపాటు కేంద్రంలో బలంగా ఉన్న ప్రధాన ప్రతిపక్షాలు బలంగా వ్యతిరేకిస్తూన్నా ఉభయ సభలలో బిల్లు పెట్టి ఆమోదింప జేసుకున్న ధీశాలి దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని ఆయన కీర్తించారుతెలంగాణా ఉద్యమ సమయంలో ఆయన పోషించిన పాత్ర కీలకమైనదని ఆ సందర్భంలో పలుమార్లు ఆయనను తాను కలుసుకున్న అంశాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రస్తావించారు.

## ప్రధానోపాధ్యాయునిపై మతోన్మాదుల దాడి అత్యంత హేయం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** ప్రధానోపాధ్యాయుడిపై మతోన్మాదులు దాడికి పాల్పడటాన్ని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై మతోన్మాదుల దాడి అత్యంత హేయమైన చర్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మండిపడ్డారు. దళితుడైన ఉపాధ్యాయుడు కంబలి రాములు తరగతి గదిలో ఒక విద్యార్థిని లెక్కలు అడుగుతూ ఆ విద్యార్థి సమాధానం చెప్పక పోవడంతో పక్కకు నిలబెట్టారు. ఈ సందర్భాన్ని సోషల్ మీడియాలో వక్రీకరిస్తూ అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థిని నిలబెట్టారనే సాకుతో మతోన్మాద మూకలు భక్తి ముసుగులో రాములుపై దాడిచేసి కక్షపూరితంగా కాళ్లు మొక్కించి అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లరిమూకలు తమకు తాము ధర్మరక్షకులుగా చెప్పుకుంటూ, గూండాలుగా ప్రవర్తిస్తూ విద్యా ర్థులను, ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేశారని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంపై కేంద్ర మంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడం.. దానిని ప్రధాని నరేంద్ర మోడీ ఖండించకపోవడం తదితర చర్యలన్నీ ఇట్లాంటి మూకలకు మరింత ఊత మిస్తున్నాయని తమ్మినేని వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యా యుడిపై దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఇడి కార్యాలయం ఎదుట మీడియాతో మాట్లాడుతున్న యుగేందర్‌గౌడ్

## బిఆర్ఎస్ ఒప్పందాలు, లీజులపై విచారణ జరిపించాలి

### ఇడికి యుగేందర్‌గౌడ్ ఫిర్యాదు

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 30, ప్రభాతవార్త:** లోపాయికారి ఒప్పందాలతో ప్రజాధనాన్ని లూటి చేసిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీమంత్రి కెటిఆర్‌లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం యుగేందర్‌గౌడ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఔటర్‌రింగ్ రోడ్డు టోల్ లీజ్‌ను ఐఆర్బీ సంస్థకు అప్పగించడంలో, వరంగల్, రంగారెడ్డి కైటెక్స్ యూనిట్ల స్థాపనలోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో జరిగిన ఒప్పందాలు, కాంట్రాక్టులు, లీజులపై విచారణ వేగవంతం చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని కోట్ల రూపాయలను గోల్‌మాల్ చేసిన కెసిఆర్, కెటిఆర్‌లను అరెస్టు చేసి విచారణ జరిపిస్తే వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన స్పష్టం చేశారు.

# ఎపి డిప్యూటీ సిఎంతో దిల్‌రాజు

టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు.. కొద్దిరోజులుగా బిజీ బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్‌రాజు కొద్దిరోజులుగా బిజీ బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. రీసెంట్‌గా తెలంగాణ స్టేట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా తన బర్త్ డే నాడు బాధ్యతలు స్వీకరించిన దిల్‌రాజు ఆ తర్వాత తాను నిర్మిస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా ప్రమోషనల్ ఈవెంట్ కోసం అమెరికా వెళ్లి వచ్చారు. ఇటీవల దాదాపు 50 మంది సినీ ప్రముఖులతో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు దిల్ రాజు. అదే సమయంలో గేమ్ ఛేంజర్ రిలీజ్ ఏర్పాట్లను కూడా చూసుకుంటున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 10వ తేదీన స్టార్ హీరో రామ్ చరణ్ నటిస్తున్న గేమ్ ఛేంజర్ విడుదల కానున్న విషయం తెలిసిందే. అనుష్క మూవీ సూపర్ అప్‌డేట్ ఇప్పుడు విజయవాడలో ఉన్న దిల్ రాజు వజ్రా మైదానంలో 256 అడుగుల రామ్ చరణ్ భారీ కటౌట్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సమయంలో గేమ్ ఛేంజర్ కోసం మాట్లాడారు. జనవరి 4 లేదా 5 తేదీల్లో ఆంధ్రప్రదేశ్‌లో గేమ్ ఛేంజర్ ఈవెంట్‌ను నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. అందుకోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలుస్తానని, ఆయన ఇచ్చిన డేట్ ప్రకారం నిర్వహిస్తామని చెప్పారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం పవన్‌తో భేటీ అయ్యారు. మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పవన్‌ను దిల్ రాజు కలిశారు. పలు విషయాలపై ఇద్దరూ కాసేపు చర్చించుకున్నారు. సలార్‌లో మిస్ అయినా రాజాసాబ్‌లో నిలిచింది ఏపీలో నిర్వహించనున్న గేమ్ ఛేంజర్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా పవన్‌ను ఆహ్వానించారు దిల్ రాజు. దానికి పవన్‌ను కూడా ఓకే చెప్పారు. తప్పక హాజరవుతానని తెలిపారు. ఈ మేరకు గేమ్‌ఛేంజర్ మేకర్స్ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టారు. పవన్ కళ్యాణ్‌కు స్పెషల్ థ్యాంక్స్ చెప్పారు. ఫోటో కూడా పోస్ట్ చేశారు. ఈ విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగాఫ్యాన్స్ ఓ రేంజ్‌లో హ్యాపీగా ఫీలవుతున్నారు. బాబాయ్ అబ్బాయ్ మూమెంట్ కోసం వెయిట్ చేస్తున్నట్లు చెబుతున్నారు. అదే ఈవెంట్‌కు మెగాస్టార్ హాజరవ్వనున్నారని, ఆఫ్యామిలీ వారసులు కూడా రానున్నట్లు ఇప్పుడు టాక్ వినిపిస్తోంది. అదే కనుక నిజమైతే ఫ్యాన్స్‌కు పెద్ద పండగే..



# 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్!

జైనీ క్రియేషన్స్ పతాకంపై మూల విరాట్, పద్మ, రాజ్‌కుమార్, స్వప్న నటీ నటులుగా అమ్మ నీకు వందనం, క్యాంపస్ అంపశయ్య, ప్రణయ వీధుల్లో వంటి సామాజిక, ప్రయోజనాత్మక సినిమాలు తీసిన ప్రభాకర్ జైనీ దర్శకత్వంలో శ్రీమతి విజయలక్ష్మీ జైనీ నిర్మించిన చిత్రం ప్రజాకవి కాళోజీ బయోపిక్!.. డిసెంబర్ 23న విడుదలైన ఈ చిత్రం విజయవంతంగా ప్రదర్శింపబడుతూ విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్న సందర్భంగా చిత్ర నిర్మాత శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణాకు చెందిన ప్రజాకవి, స్వాతంత్ర్య సమర యోధుడు కాళోజీ నారాయణ రావు జీవితాన్ని వెండి తెరపై ఆవిష్కరించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమాను మేము ఎంతో దృఢ సంకల్పంతో రాత్రింబవళ్ళు కష్టపడి ఇష్టంగా నిర్మించడం జరిగింది. అయితే ఈ సినిమాను మేము వ్యాపార పరంగా కాకుండా కళాత్మకంగా సినిమా తీయడం జరిగింది. అందుకే ముందు భవిష్యత్ తరాలైన విద్యార్థులకు కాళోజి చరిత్ర గురించి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు థియేటర్‌లో ఉదయం ఆటను ఉచితంగా ప్రదర్శించడం జరిగింది. ఇందుకు విద్యార్థుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అయితే మేము అనుకున్న ప్రయత్నం ఫలించినందుకు చాలా సంతోషంగా ఉంది. చరిత్ర కలిగిన ఇలాంటి సినిమా కెరీర్ పరంగా నాకు మంచి గుర్తింపుగా భావిస్తున్నాను. ఇలాంటి మంచి సినిమాను నాకు ఇచ్చిన చిత్ర దర్శకుడు, నా శ్రీ వారు ప్రభాకర్ జైనీకి థాంక్యూ సో మచ్ అని అన్నారు. చిత్ర దర్శకుడు ప్రభాకర్ జైనీ మాట్లా డుతూ, మన కాలపు మహాకవి కాళోజీ సందేశం, మన విద్యా ర్థులకైనా చేరితే, సినిమా తీసిన ప్రయోజనం నెరవేరుతుందనే ఉద్దేశ్యంతో తెలంగాణారాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డిసెంబరు 23 నుండి రోజూ ఉదయం ఆటను స్కూలు పిల్లలకు ఉచితంగా థియేటర్లలో ప్రదర్శించడం జరిగింది. మేము ఊహించిన దాని కన్నా మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే ఈ సినిమా రిలీజ్‌కు సంహరించిన గవర్నమెంట్ పెద్దలకు నా ధన్య వాదాలు అని అన్నారు. నటీనటులు కాళోజీతో చిరకాలంగా సన్నిహితంగా మెదిలిన అన్వర్, పీవీ నరసింహారావు పాత్రలో వారి సోదరుడు, పీవీ మనోహర్ రావు, ప్రముఖ కవి తుమ్మూరి రామ్మోహన్ రావు, వైభవ్ సూర్య, శంకర్, మల్లికార్జున్, ప్రియ, రాధిక, నరేశ్, రజని, దేవేందర్ రెడ్డి, జమీందారు పాత్రలో ఆంధ్రప్రభ చీఫ్ ఎడిటర్ వైయస్సార్ శర్మ నటించారు. మిసెస్ ఇండియా సుష్మా తోడేటి తదితరులు. సాంకేతిక నిపుణులు, బ్యానర్: జైనీ క్రియేషన్స్, నిర్మాత: విజయలక్ష్మీ జైనీ, కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: ప్రభాకర్ జైనీ.



# కన్నప్ప నుంచి హీరోయిన్ ప్రీతి ముఖుంధన్ పోస్టర్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప నుంచి ప్రతీ సోమవారం ఒక అప్డేట్ వస్తుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. చెప్పినట్టుగానే ఈ భారీ ప్రాజెక్టు నుంచి ప్రతీ సోమవారం ఓ కీలక అప్డేట్ వదులుతున్నారు. సినిమాలోని విభిన్న పాత్రలను పోషించిన దిగ్గజ నటీనటుల పోస్టర్‌లను రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మోహన్ బాబు, మోహన్ లాల్, మధుబాల, శరత్ కుమార్, దేవరాజ్ వంటి వారు పోషించిన పాత్రల పోస్టర్స్ రిలీజ్ చేసి అంచనాలు పెంచిన కన్నప్ప టీం..

తాజాగా మరో బ్యూటిఫుల్ పోస్టర్ వదిలింది. ఈ సినిమాలో హీరోయిన్ ప్రీతి ముఖుంధన్ రోల్ ఎలా ఉండబోతుందో తెలుపుతూ తాజాగా బ్యూటిఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. కన్నప్పలో ఆమె నెమలిగా కనిపించబోతుంది. అందంలో సహజం, తెగింపులో సాహసం, ప్రేమలో అసాధారణం, భక్తిలో పారవశ్యం, కన్నప్పను సర్వస్వం, చెంచు యువరాణి నెమలి అంటూ తాజాగా వదిలిన ఈ పోస్టర్‌పై రాసిన పదాలు ఈ క్యారెక్టర్ పట్ల క్యూరియాసిటీ పెంచుతున్నాయి. విడుదల చేసిన కాసేపట్లోనే ఈపోస్టర్ వైరల్‌గా మారింది. కన్నప్ప చిత్రంలో డా.మోహన్ బాబు, మోహన్ లాల్, ప్రభాస్, బ్రహ్మానందం, బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ లాంటి భారీ తారాగ ణం నటిస్తుంది. ఎంతో అంకితభావంతో విష్ణు మంచు కన్నప్ప పాత్రను పోషిస్తు న్నారు. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నారు. కన్నప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే విజువల్ వండర్‌గా ప్రేక్షకులముందుకు రాబోతోంది. ధైర్య వంతుడైన యోధుడు శివుని భక్తుడైన కన్నప్ప కథను అద్భుతంగా మలుస్తున్న చిత్ర యూనిట్ ఏప్రిల్ 25, 2025న ఈసినిమాను రిలీజ్ చేయబోతోంది.



# మినీ స్కర్ట్ స్టైలిష్ లుక్‌లో జాన్వీ


అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ ఎట్టకేలకు దేవర సినిమాతో బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కి వచ్చింది. ఎన్టీఆర్‌కు జోడీగా నటించిన దేవర సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో టాలీవుడ్‌లో ఈ అమ్మడు పెద్ద సినిమాలు చేయబోతుంది. దేవర విడుదలకు ముందే రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబో మూవీలో జాన్వీ కపూర్ ఎంపిక అయ్యింది. ఆ సినిమా షూటింగ్ కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. అన్ని అనుకున్నట్లుగా జరిగితే 2025లోనే చరణ్‌తో జాన్వీ కపూర్ మరోసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. మరో వైపు దేవర 2 సినిమాలోనూ జాన్వీ కపూర్ పాత్ర పరిధి పెరగనుందనే వార్తలు వస్తున్నాయి. టాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమా ఛాన్స్‌లు దక్కించుకుంటున్న ఈ అమ్మడు బాలీవుడ్‌ను వదలడం లేదు. తన మొదటి ప్రాధాన్యత బాలీవుడ్ సినిమాలు అన్నట్లు అక్కడే ఎక్కువ సినిమాలు చేస్తోంది. ఈ ఏడాది సైతం బాలీవుడ్ ప్రేక్షకులు ఈ అమ్మడి సినిమాలను ఆధరించలేదు. వెబ్ సిరీస్‌లతోనూ ఈమె ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ ఏ ఒక్క సినిమాతో ఈమెకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కలేదు. హిందీలో తక్కువ పారితోషికంకు సినిమాలు చేసేందుకు ఈమె రెడీగా ఉంది. కానీ అక్కడ స్టార్ హీరోలు, పెద్ద ఫిల్మ్ మేకర్స్ ఈమెను పెద్దగా పట్టించుకోవడం లేదు. సోషల్ మీడియాలో ఈమెకు సంబంధించిన ఫోటోలు రెగ్యులర్‌గా వైరల్ అవుతాయి. తాజాగా మరోసారి ఈమె తన అందాల ఆరబోత ఫోటోలతో వైరల్ అవుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ ఉంటారు. నిజంగానే ఈమె మంచి ఫిజిక్‌తో ఫ్యాన్స్‌ను కవ్విస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా ఫోజ్‌లు ఇస్తూ షేర్ చేసే ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. ఈసారి మినీ స్కర్ట్‌లో అందంగా స్టైలిష్ లుక్‌లో కనిపించి ఆకట్టుకుంది. అందమైన ఈ అమ్మడి అందానికి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. సోషల్ మీడియాలో మరోసారి ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతున్నాయి. గతంలో ఎన్నో సార్లు చీర కట్టు ఫోటోలు, స్కిన్ షో ఫోటోలను షేర్ చేసిన ఈ అమ్మడు ఇప్పుడు ఇలా థైస్ అందాలను చూపిస్తూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది.







# చివరిదశలో 'హరి హర వీరమల్లు' షూటింగ్

నాగ చైతన్యతో కలిసి సవ్యసాచి చిత్రంలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. ఆ సినిమా ఫలితం నిరాశ కలిగించినా వెంటనే అఖిల్ అక్కినేనితో మిస్టర్ మజ్ను సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆతర్వాత రామ్ హీరోగా డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నిధి అగర్వాల్ నటించి తన అందంతో పాటు నటనతో మెప్పించింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూనే ఉంది. ప్రస్తుతం ఈమె చేతిలో అతి పెద్ద రెండు తెలుగు ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. వచ్చే ఏడాది ఈమె కచ్చితంగా బ్లాక్ బస్టర్ హీరోయిన్‌గా మారబోతుంది. నిధి అగర్వాల్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో మొదటిది పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరి హర వీరమల్లు. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడో ప్రారంభం అయినా పవన్ రాజకీయాలతో, పరిపాలనతో బిజీగా ఉండటం వల్ల షూటింగ్ ఆలస్యం అయ్యింది. ఎట్టకేలకు సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. వచ్చే ఏడాది మార్చి చివర్లో సినిమాను విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 2025 సమ్మర్‌లో హరిహర వీరమల్లు సినిమాతో నిధి అగర్వాల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే నమ్మకంను ఆమె ఫ్యాన్స్‌తో పాటు, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు. హరిహర వీరమల్లు సినిమాతో పాటు నిధి నటిస్తున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ రాజాసాబ్. పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రాజాసాబ్ సినిమాలో నిధి అగర్వాల్ పోషిస్తున్న పాత్ర అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే విధంగా ఉంటుంది అంటున్నారు. ఇప్పటి వరకు ఫస్ట్ లుక్‌ను విడుదల చేయలేదు. అయితే కచ్చితంగా రాజాసాబ్‌లో నిధి అందాలతో పాటు నటనతోనూ మెప్పిస్తుంది అనే నమ్మకంను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు సినిమాలతో 2025లో నిధి అగర్వాల్ చాలా గట్టిగానే వినిపించే అవకాశాలు ఉన్నాయి అంటూ సినీ విశ్లేషకులు, ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. కొన్ని కారణాల వల్ల గత రెండేళ్లుగా సినిమాలతో రాలేక పోయిన నిధి అగర్వాల్ ఇకపై వరుసగా ఏడాదికి మూడు నాలుగు సినిమాలతో వచ్చే విధంగా ప్లాన్ చేసుకుంటుంది. 2025లో అన్ని అనుకున్నట్లుగా జరిగితే, హరిహర వీరమల్లు హిట్ అయ్యి మంచి పేరును సొంతం చేసుకుంటే మూడు నాలుగు సినిమాలకు సైన్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ స్థాయిలో సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటున్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటిస్తుందేమో చూడాలి. వచ్చే ఏడాది ఆమెకు చాలా స్పెషల్ మాత్రమే కాకుండా ఆమె సినిమాలతో అన్ని భాషల్లోనూ సందడి చేసే అవకాశం ఉంటుంది. 2025 ఇంకా ఎలా ఆమెకు స్పెషల్‌గా నిలుస్తుందో చూడాలి.



# నైజీరియాలో పెరిగిన హాట్ బ్యూటీ!

బాలీవుడ్ బ్యూటీ భాగ్య శ్రీ బోర్సే టాలీవుడ్‌కి సుపరిచితమే. యారియాన్ 2తో బాలీవుడ్‌లో లాంచ్ అయిన అమ్మడు చందు చాంపియన్‌తో మరింత ఫేమస్ అయింది. దీంతో టాలీవుడ్‌కి ప్రమోట్ అయింది. మిస్టర్ బచ్చన్‌లో మాస్‌రాజా రవితేజకి జోడీగా నటించింది. కానీ తొలి సినిమా ఫ్లాప్ ఇచ్చినా నటిగా పాస్ అయింది. వచ్చిన అవకాశంతో ట్యాలెంటెడ్‌గా నిరూపించుకుంది. దీంతో సొగసరికి మరో రెండు అవకాశాలు వరించాయి. ప్రస్తుతం ఆ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంది. మరి ఈ బ్యూటీ ఎక్కడ పుట్టి పెరిగిందో తెలుసా? అమ్మడు ఔరంగాబాద్‌లో పుట్టింది. కానీ పెరగడమంతా నైజీరియాలో. ఇంటర్మీడియట్ వరకూ నైజీరియాలోనే స్కూలింగ్ పూర్తి చేసింది. అటుపై ముంబై షిఫ్ట్ అయిందిట. ఆ సమయంలోనే చదువుకుంటూనే మోడలింగ్ మొదలు పెట్టినట్లు తెలిపింది. డెయిరీ మిల్క్ యాడ్‌తో మంచిపేరు రావడంతో అమ్మడికి సినిమా ఛాన్సులు వచ్చినట్లు వెల్లడించింది. సాధారణంగా ధనవంతులంతా అభివృద్ధి చెందిన దేశాల్లో చదువుకుంటారు. అక్కడేస్థిరపడటానికి చూస్తారు. కానీ భాగ్య శ్రీ మాత్రం ఆర్థికంగా వెనుకబడిన దేశంలో స్కూలింగ్ పూర్తి చేయడం అన్నది ఇంట్రెస్టింగ్. అదీ భారత్ ముంబై నుంచి నైజీరియా వెళ్లడం విశేషం. మరి ఆ ప్రయాణం వెనుక ఇంకేదైనా స్టోరీ ఉందా అన్నది తెలియాలి. ఇక టాలీవుడ్‌లో భాగ్యశ్రీ లైనప్ చూస్తే ప్రస్తుతం దుల్కర్ సల్మాన్, రానా నటిస్తోన్న కాంతలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఇది భాగ్యశ్రీకి రెండవ సినిమా. ఇటీవలే మూడవ ప్రాజెక్ట్ కూడా ఖాతాలో వేసు కుంది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ హీరోగా మైత్రీమూవీ మేకర్స్ ఓ సినిమా నిర్మిస్తుంది. ఇందులో రామ్‌కి జోడీగా భాగ్యశ్రీని ఎంపికచేసారు. ఈ రెండు సినిమా విజయాలు అమ్మడకు కీలకంకానున్నాయి. ఎంత గొప్ప పెర్ఫార్మర్ అయినా టాలీవుడ్‌లో సక్సెస్ లేనిదే తదుపరి అవకాశాలు కష్టం.



# 'గేమ్‌ఛేంజర్' ట్రైలర్ రిలీజ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం గేమ్ చేంజర్. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలో ఆర్‌సీ యువశక్తి ఆధ్వర్యంలో విజయ వాడలో రామ్ చరణ్ భారీ కటౌట్‌ను ఆవిష్కరించారు. 256 అడుగుల ఎత్తైన ఈ కటౌట్ లాంచ్ ఈవెంట్‌కు దిల్ రాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం..ప్రముఖ నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, గేమ్ చేంజర్ ట్రైలర్ నా ఫోన్‌లో ఉంది. కానీ అది మీ (ఆడియెన్స్) వద్దకు రావాలంటే ఇంకా మేం చాలా పనిచేయాల్సి ఉంది. ఇప్పుడు ట్రైలర్‌లే సినిమా స్థాయిని నిర్ణయిస్తున్నాయి. అందుకే ఈ ట్రైలర్‌ను కొత్త ఏడాది సందర్భంగా అంటే జనవరి 1న మీ ముందుకు తీసుకు వస్తున్నాం. సినిమా అంటేనే విజయవాడ. ఇక్కడ రామ్ చరణ్ భారీ కటౌట్‌ను రివీల్ చేయడం ఆనందంగా ఉంది. చిరంజీవి మీద 40, 50 ఏళ్ల నుంచి మీ అభిమానం అలానే ఉంటోంది. చిరంజీవి నుంచి మనకు పవర్ స్టార్, మెగా పవర్ స్టార్, బన్నీ, సాయి ధరమ్ తేజ్ ఇలా చాలా మందిని అందించారు. ఇలా అందరికీ మెగా ఫ్యాన్ సపోర్ట్ ఉంటూనే వస్తోంది. అమెరికాలో చేసిన ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది. ఇక ఇప్పుడు డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో ఈవెంట్ చేయాలని అనుకుంటున్నాం. ఆ విషయం గురించి మాట్లాడేందుకు ఇక్కడకు వచ్చాను. ఆయన ఇచ్చే డేట్‌ను బట్టి ఈవెంట్‌ఎప్పుడు? ఎక్కడ? అనేది ఫిక్స్ అవుతాం. ఈ ఈవెంట్ మాత్రం మామూలుగా ఉండకూడదు. చరిత్ర క్రియేట్ చేసేలా ఉండాలి. ఇటు వచ్చే ముందే చిరంజీవి గారికి ఫోన్ చేశాను. అప్పుడు సినిమా చూశారు కదా, ఇప్పుడు పూర్తిగా కంప్లీట్ అయింది. మరోసారి సినిమా చూడండి అని అడిగాను. వాళ్లు అక్కడ సినిమా చూడటం స్టార్ట్ చేశారు. నేను ఇక్కడకు బయల్దే రాను. ఇక్కడకు వచ్చిన వెంటనే చిరంజీవి ఫోన్ చేశారు. ఈ సంక్రాంతికి మామూలుగా కొట్టడం లేదు అని ఫ్యాన్స్‌కు చెప్పండి అని చిరంజీవి అన్నారు. మెగా పవర్ స్టార్‌లో మెగాని, పవర్‌ని చూస్తారు. నాలుగేళ్ల క్రితం శంకర్ కథ చెప్పినప్పుడు ఏం ఫీల్ అయ్యానో, చిరంజీవి ఒక్కో సీన్ గురించి చెబుతూ ఉంటే అదే ఫీల్ అయ్యాను. చాలా సంతోషంగా అనిపించింది. జనవరి 10న మీరు రామ్ చరణ్ నట విశ్వ రూపాన్ని చూడబోతోన్నారు. ఐఏఎస్ ఆఫీసర్‌గా, కొద్దిసేపు పోలీస్ ఆఫీసర్‌గా, ఇంకొద్ది సేపు రాజకీయ నాయకుడిగా కనిపించబోతోన్నారు. శంకర్ మార్క్ కచ్చితంగా కనిపిస్తుంది. ఐదు పాటలు బిగ్ స్క్రీన్ మీద దేనికదే అన్నట్టుగా ఉంటుంది. 2 గంటల 45 నిమిషాలు మాత్రమే ఉండాలని నిడివి విషయంలోనూ శంకర్‌తో మాట్లాడాను. అంతే నిడివిలో శంకర్ గారు అద్భుతంగా కట్ చేసి ఇచ్చారు. సినిమా పరిగెడుతూనే ఉంటుంది.



# ఏప్రిల్ 18న 'ఘాటీ' విడుదల

డైరెక్టర్ క్రిష్, అనుష్క ప్రధాన పాత్రలో ఘాటీ అనే ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమాని తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా వచ్చే యేడాది ఏప్రిల్ 18వ తేదీన రిలీజ్ కాబోతుంది. ఇప్పటికే, 80 శాతం షూటింగ్ ను పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా ఆల్ రెడీ మొదలైంది. ఇక వచ్చే షెడ్యూల్‌లో ఈ సినిమా క్లైమాక్స్‌ను షూట్ చేయడానికి సన్నాహాలు చేసున్నారు క్రిష్. ఈ క్లైమాక్స్ షూట్ పూర్తి అయ్యాక, అనుష్క తన పాత్రకు డబ్బింగ్‌ను కూడా పూర్తి చేస్తారట. ఈ క్లైమాక్స్ షూట్‌ను జనవరి ఎండింగ్‌లో తీసే అవకాశం ఉంది. కాగా ప్రస్తుతం అనుష్క మల యాళంలో ఓ సినిమా చేస్తుంది. ఆ సినిమాతో పాటు ఘాటీ సినిమాలో మాత్రమే అనుష్క నటిస్తోంది. ఇక ఈ చిత్రం థియేటర్‌లో రిలీజ్ అయిన తర్వాత ఘాటీ అమెజాన్‌లోకి రానుంది. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా మూవీగా మేకర్స్ రూపొందించారు. ఈ సినిమాను ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, యూవీ క్రియేషన్స్ బ్యానర్లు సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి. ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి.



# నేరాలు ఘోరాలు తగ్గలేదు..

## 2024 మేటి మహిళలు

ఈ ఏడాది స్త్రీమూర్తులు అరుదైన విజయాలెన్నో సాధించారు. మరెన్నో సాహసాలు అద్భుతాలు చేశారు. ఈ ఘనతను గొప్పగా చెప్పుకోవాల్సిందే. అదే సమయంలో ఆడవాళ్లపై జరిగిన దాష్టీకాలను ప్రస్తావించుకోవాలి. అవేంటో తెలుసుకుని పరిష్కారాలనూ వెతకాలి. హిళలపై జరిగిన అఘాయిత్యాల గురించి మాట్లాడుకోవడం మొదలుపెడితే ఒకటి కాదు... హత్యలు, అత్యాచారాలు, కిడ్నాప్‌లు, దాడులు... ఒకటేమిటి ఆమెపై జరిగే హింస అనంతం. ఏటా లక్షల మంది అమ్మాయిలు కనిపించకుండాపోతున్నారట. అలాగని వారికి ఇల్లే సురక్షితం అనీ, బయటకి వెళ్లడం వల్లే ఈ సమస్యనీ వారి కాళ్లకు బంధనాలు వేయాలంటే ప్రయత్నం చేయకండి ఎందుకంటే ఆడపిల్లలకు ఇల్లే అత్యంత అసురక్షిత ప్రదేశమని చెబుతోంది ఐక్యరాజ్యసమితి నివేదిక ఒకటి 2023లో హత్యకు గురైన 85 వేల మంది మహిళల్లో ఎక్కువ మంది మరణానికి గురైన కుటుంబ సభ్యులు లేదా కుటుంబ సభ్యులే గ్లోబల్, ఫెస్టివల్, ఫెస్టివల్, ఫెస్టివల్, ఫెస్టివల్, ఫెస్టివల్ ఏటికేడు స్త్రీలపై జరుగుతున్న నేరాలు వేగంగా పెరుగుతున్నాయని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నివేదికలూ వెల్లడిస్తున్నాయి. అయితే, అనధికారికంగా ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటే అస్కారం ఉంది.



**భయానకం ఈ ఏదాది...** ఇల్లు, రోడ్డు, ప్రజారవాణా, కార్యాలయం, పర్యటక ప్రదేశం ఎక్కడైనా సరే...! స్త్రీలకు భద్రత లేకపోవడానికి ఉదాహరణలెన్నో, చట్టాలంటే భయం లేకపోవడం, సులువుగా తప్పించుకోగలమన్న ధైర్యమే... మహిళలపై దాడులకు కారణం అంటారు స్త్రీ హక్కుల ఉద్యమకర్తలు. మార్చిలో భారత చేయడానికి వచ్చిన స్పానిష్ పర్యటకురాలిపై భర్త ఎదురుగానే సామూహికంగా పాల్గొన్న యాత్రలో కొందరు దుండగులు ఉన్నారు. ఈ ఉదంతం దేశంలోనే కాదు.... ప్రపంచ స్థాయిలో మహిళా భద్రతపై చర్చ జరిగేలా చేసింది. ఆపై బద్లాపూర్‌లో ఇద్దరు నర్సరీ బాలికలపై జరిగిన ఘోరం మానవత్వానికే మాయని మచ్చ. పెద్దఎత్తున ఉద్యమాలు సాగాయి. ఆపై స్థలంలో మరో దారుణం చోటు చేసుకుంది. ఈలోగా కోల్కతాల్లోని ఆర్జీకర్ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్ని అత్యంత పాశవికంగా హత్యాచారం చేసిన విషయం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు సాగడంతో... కొత్త చట్టాలు చేయాలనే చర్చ జరిగింది. కానీ, ఇదే సందర్భం... మహిళలు తమ పని ప్రదేశాల్లోనూ సురక్షితంగా లేరనే సత్యాన్నీ ఎత్తి చూపింది. ఆ గాయం ఇంకా పూర్తిగా మానకుండానే ఉత్తరాఖండ్లోని రుద్రాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న మహిళను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసి చంపేశారు. తాజాగా తెలంగాణతో సహా ఐదు రాష్ట్రాల పరిధిలో... రైళ్లలో ఒంటరిగా ఉన్న ఆడవాళ్లను దారుణంగా చంపేసిన సీరియల్ కిల్లర్ పోలీసులకు దొరికాడు. ఇలా దేశంలో ఏ మూల చూసినా మహిళలపై దారుణాలు సాగుతూనే ఉన్నాయి..

**పరిష్కారమే లేదా?** స్త్రీల రక్షణ కోసం నిర్భయ, మానవ అక్రమరవాణా నిరోధక, వరకట్న నిషేధం, సతీ కమీషన్, ఉదో గృహహింస నిరోధక చట్టాల వంటివెన్నో అమలులో ఉన్నా... ఆడవారిపై జరుగుతున్న హింసకు కోటి అడ్డుపడటం లేదు. అందుబాటులో ఉన్న పోర్న్‌లు, మద్యం, మత్తుపదార్థాల అలవాటు... వ్యక్తులను విచక్షణ కోల్పోయేలా చేయిస్తున్నారని మానసిక నిపుణులు మానసిక నిపుణులు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల రం ఏర్పాటు, బలమైన చట్టాలు వచ్చినప్పుడు సత్వర న్యాయం జరుగుతుందంటారు బాధితులు. అంతేకాదు, ఆడవాళ్లని వస్తువుగా చూస్తే దృష్టికోణం మారాలంటే ఇంటి నుంచే వారి పెంపకంలో మార్పు రావాలి. ఆ దిశగా ప్రతి తల్లీ కృషి చేయాలి. అప్పుడే అమ్మాయిలు సురక్షితంగా ఉండగలరు.

**ఎక్కడ జరిగినా స్పందించాలి..**
**సునీతా కృష్ణన్, సోషల్ యాక్టివిస్ట్.**

క్రైమ్ రేట్ పెరగడానికి పోర్న్ కల్చర్ ఓ కారణం. అమ్మాయిల్ని అంగడి సరకుగా చూసినంత కాలం అఘాయిత్యాలు జరుగుతూనే ఉంటాయి. నిజానికి ఎన్ని చట్టాలు చేసినా అవి తప్పు చేసిన వారిని శిక్షించే ఆయుధాలు మాత్రమే అసలు ఆ తప్పే జరగ కూడదంటే ముందు మన దృక్పథంలో మార్పు రావాలి. నేరాల్ని సహించని తత్తం అందరిలోనూ అలవడాలి. మహిళలపై దాడులు మన ఇంట్లో, వీధిలో, కాలేజీలో, ఆఫీసులో... ఇలా ఎక్కడ జరిగిన తప్పుగా స్పందించాలి. మార్పు మన ఇంటి నుంచే మొదలవ్వాలి. అప్పుడే, తప్పు చేసేవారికి భయం పుట్టుకొస్తుంది. లేదంటే నిర్భయ, దిశ... వంటి కేసులు ఏళ్లు గడిచినా చూస్తూనే ఉంటాం.



**నాణ్యమైన సమయం కేటాయిస్తేనే...**
**కెజివి సరిత, ఎస్పీ (విమన్ ప్రొటెక్షన్ సెల్ ఎ.పి)**

పెరిగిన సాంకేతికత, మారిన జీవనశైలి... ఏదైతేనేం నేరాలు జరిగే తీరులోనూ బోలెడు మార్పులు వచ్చాయి. ప్రతి ఒక్కరూ ఇన్సంట్ రిలీఫ్‌న్ని కోరుకుంటున్నారు. దీంతో భావోద్వేగాలతో సంబంధం లేకుండా... క్షణికానందం కోసం దాడులు, అఘాయిత్యాలు, హత్యలు చేస్తున్నారు. ఈ తీరు మారాలంటే తల్లిదండ్రులు పిల్లల కోసం నాణ్యమైన సమయాన్ని కేటాయించుకోవాలి. ఏ వయసులో ర్ధం ఏం చేయాలో, ఏది మంచో, ఏది చెడో.... వారికి అర్థమయ్యేలా చెప్పాలి. ఇక, ప్రభుత్వాలు కూడా పిల్లలు, మహిళలపై నేరాలు జరిగినప్పుడు మాత్రమే స్పందించకుండా... వారికి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వండి .. ఇస్తూ ప్లాగిషీస్ ప్రోగ్రామ్‌లను నిర్వహించాలి. శిక్షపడే వరకు మీడియా కూడా బాధితులకు అండగా నిలబడాలి. □



# తిరుప్పావై


**16వ పాశురము**

నాయకనాయ్ నిన్ర
నందగోపనుడైయ
కోయిల్ కాప్పానే! కొడిత్తోన్రుమ్
తోరణ
వాశల్ కాప్పానే! మణిక్కదవమ్
తాళ్ తిఱవాయ్,
ఆయర్ శిఱుమియరోముక్కు,
అఱైపఱై
మాయన్ మణివణ్ణన్ నెన్నలే
వాయెనేర్న్దాన్,
తాయోమాయ్ వన్దోమ్ తుయిలెళ
పాడువాన్,
వాయాల్ మున్న మున్నమ్ మాత్తాదే
అమ్మా ! నీ,
నేశనిలైక్కదవమ్ నీక్కేలో
రెమ్బావాయ్



అది నందగోపాలుని భవనము, జెండాలతో ప్రకా శించుచున్నది. తోరణములతో అలంకరించబడి యున్నది. మణులతో పొదగబడిన తలుపులు గలది. లోనికేగుటకు గోపికలు, అక్కడ కావలియున్న భవనరక్షకుని అనుమతి కోరుతున్నారు. "మాయావి, ఇంద్రనీలవర్ణుడగు సర్వేశ్వరుడు ఖిపరఖి అను ధ్వనిచేయు వాయిద్యమును మాకు ఇస్తానని మాట ఇచ్చినాడు. ఏ ప్రతిఫలము ఆశించక పరిశుభ్రంగా వచ్చాము. నిద్రనుండి లేచునటుల పాడుటకు వచ్చినాము. నీవు ఏ అభ్యంతరము చెప్పక దృఢముగా నున్న తలుపులను తెరువుము. మమ్ముల లోపలికి వచ్చుటకు అనుమతినిమ్ము" అని గోపికలు ద్వారపాలకుని ప్రార్థిస్తున్నారు. ఫలం : "ఆచార్యుని అనుగ్రహం లభిస్తుంది"

# ఇవి ఇతరులతో పంచుకోరాదు



ఆపాదమస్తకం అందంగా మెరిసిపోవలని అందరికీ ఉంటుంది. అందుకోసం మేకప్‌ను కూడా ఆశ్రయిస్తూ ఉంటాం. ఈ క్రమంలో కొందరు మేకప్ ఉత్పత్తులు అందులో ఉపయోగించే బ్రష్‌లను సైతం ఇతరులతో పంచుకొంటూ ఉంటారు. మీరూ అంతేనా? అయితే జాగ్రత్త! అలా చేయడం వల్ల చర్మానికి హాని కలిగే అవకాశాలు చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు. మరి, సౌందర్య సంరక్షణలో భాగంగా ఏయే ఉత్పత్తులను ఇతరులతో పంచుకోకూడదో తెలుసుకుందామా..


స్నేహితులు లేదా బంధువుల్లో ఎవరివైనా లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్/ మేకప్ నరబష్.. ఇలా ఏది కనిపించకపోయినా వెంటనే పక్కనున్న వాళ్ల ఇదిగో.. నాది తీసుకో అంటూ అందించడం లేదంటే మనమే వాళ్లను అడగడం సర్వసాధారణమే. అయితే ఆ క్షణానికి అందంగా కనిపించడానికి అది ఉపయోగ పడినా ముందు ముందు మాత్రం సౌందర్యపరంగా చాలా నష్టాలే ఎదుర్కోవాల్సి రావచ్చు. అందుకే సౌందర్య సంరక్షణలో భాగంగా కొన్ని ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.

**పౌడర్ రూపంలో ఉంటే...** మేకప్‌లో ఉపయోగించే ఫౌండేషన్, ఐ షాడో.. వంటివి కొన్ని పౌడర్ రూపంలో కూడా ఉంటాయి. అయితే వీటిని ఒకరి కంటే ఎక్కువమంది చేతితో తాకినా లేదా బ్రష్‌తో అప్లై చేసుకున్నా అందులో బ్యాక్టీరియా చేరే అవకాశాలు ఎక్కువ. ఫలితంగా మొటిమలు రావడం, చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు దరిచేరడం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి పౌడర్ రూపంలో ఉన్న ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.




లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్:.. చాలామంది రంగు బాగుందనో లేక మంచి లుక్ ఇస్తుందనో ఇతరుల లిప్‌స్టిక్/ లిప్‌గ్లాస్ ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఇతరులవి మనం ఉపయోగించడం వల్ల వాటిపై ఉన్న బ్యాక్టీరియా మన అధరాల పైకి చేరే అవకాశాలు లేకపోలేవు. అలాగే మన అధరాలపై ఉన్న తేమలో ఉండే బ్యాక్టీరియా కూడా వాటికి తోడై పెదాలకు హాని కలిగించవచ్చు. కాబట్టి ఇవి కూడా ఎవరివి వారూ ఉపయోగించుకోవడం శ్రేయస్కరం.

**కళ్ల సంబంధిత ఉత్పత్తులు.....** ఐ షాడో, మస్కారా, ఐ లైనర్.. వంటి ఐ మేకప్ ఉత్పత్తులను చాలా జాగ్రత్తగా ఉపయోగించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఇతరుల ఐ మేకప్ ఉత్పత్తులు ఉపయోగించే టప్పుడు వారికి ఏమైనా కళ్ల సంబంధిత ఇన్ఫెక్షన్లు ఉంటే అవి మనకు కూడా వచ్చే అవకాశాలు లేకపోలేవు. అలాగే ఆ ఉత్పత్తుల్లోని బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రబడడం, నీళ్లు కారడం, మండడం.. వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి.



మూతలు ఉండేవి.. కొన్ని రకాల క్రీమ్‌లు, పౌడర్లు మూతలు ఉండే చిన్న చిన్న సీసాల్లో లభ్యమవుతుంటాయి. వీటిని కూడా ఇతరులతో పంచుకోకూడదు. అలా షేర్ చేసుకోవడం వల్ల వారు ఉపయోగించినప్పుడు వారి చేతుల్లో ఉండే హానికారక బ్యాక్టీరియా ఈ ఉత్పత్తుల్లోకి చేరుతుంది. అవి మనం వాడడం వల్ల మన చర్మానికి కూడా నష్టం వాటిల్లుతుంది.




**మేకప్ బ్రష్‌లు...** మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను కూడా ఇతరులతో పంచుకోకూడదు. ఇతరులు వాటిని ఉపయోగించినప్పుడు వారి చర్మం మీద ఉండే బ్యాక్టీరియా, క్రిములు వంటివి మేకప్ ఉత్పత్తుల్లోకే కాదు. వాటిని తిరిగి మనం ఉపయోగించినప్పుడు మన చర్మం మీదకు కూడా చేరతాయి. కాబట్టి మేకప్ వేసుకోవ డానికి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడంతో పాటు ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది. ఇవి కూడా.. లిక్విడ్ ఫౌండేషన్, లిక్విడ్ ఐ లైనర్, క్రీమ్ రూపంలో ఉండే ఉత్పత్తులు, నెయిల్‌పాలిష్, హెయిర్ బ్రష్‌లు, క్లెన్సింగ్‌కి ఉపయోగించే స్పాంజ్‌లు మేకప్ వేసుకోవడానికి వాడే పఫ్‌లు, ఐ లాష్ కర్లర్, ట్వీజర్స్, ప్లక్కర్స్, లిప్‌బామ్, స్నానానికి ఉపయోగించే ఉత్పత్తులు, సాధనాలు.. మొదలైనవన్నీ ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది. □

# ఆకుకూరల గంజి



అద్భుత రుచి ఆకు కూరల్లో రాణీ లాంటిది బచ్చలి. ఇది ఏ కాలంలోనైనా దొరుకుతుంది. కనుక ఎప్పుడంటే అప్పుడు తినొచ్చు. మనం పప్పు, టొమాటోలతో కలిపి చేస్తే.. వేరే వేరే రాష్ట్రాల్లో వేరేవేరే విధాల్లో వండుతారు. ఉత్తరాఖండ్ వాసులు 'కాపులీ' పేరుతో చేస్తారు. పేరు బాగుంది కదూ! రుచీ సూపరే. ఎలా చేస్తారంటే. . కడాయిలో రెండు చెంచాల నూనె వేసి.. వేడయ్యాక.. ఆవాలు, ఎండుమిర్చి కచ్చాపచ్చా దంచిన వెల్లుల్లి వేయాలి. ఆవాలు చిటపటలాడాక. ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు, బచ్చలికూర పేస్టు వేయాలి. కాస్త వేగాక.. రెండు చెంచాల నెయ్యి వేయాలి. కాస్త వేయించి.. రెండు చెంచాల గంజి పోయాలి. దగ్గరగా అయ్యాక.. తగినంత కారం, ఉప్పు వేసి.. ఇంకో నిమిషం ఉంచి దించేయాలి. అందులో అర కప్పు మీగడ వేస్తే.. ఘుమఘుమలాడే 'కాపులీ' సిద్ధమై పోతుంది. ఇది అన్నం, రొట్టెలు.. ఎందులోకైనా బాగుంటుంది. ఇదెంతో ఆరోగ్యకరమైన వంటకం అంటారు ఆహార నిపుణులు. రుచీ, ఆరోగ్యం రెండూ కావాలంటే ఇలాంటివి తింటుండాలి. పైగా చేయడం కూడా చాలా తేలిక. నచ్చితే మీరూ చేసి చూడండి.

## రంగ వల్లి



15 చుక్కలు, 5 వరుసలు, ఇటు అటు వదిలి 6 వరకు

ధనలక్ష్మి
నెల్లూరు

## ముగ్గులకు ఆహ్వానం

**మా చిరునామా :** ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.
e mail: cheli@ vaartha.com

# వీటికి దూరం ఉండడమే మేలు!

మధుమేహం ఉన్న వారితో పాటు, అధిక బరువు తగ్గాలనుకునే కొంత మంది చక్కెరకు బదులుగా కృత్రిమ తీపి పదార్థాలను తీసుకుంటుంటారు. అయితే వీటితో కొన్నిటిలో ఆస్పర్టేమ్‌ని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కృత్రిమ తీపి పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరి స్తున్నారు. కొన్ని ఆహార పదార్థాల్లాగే కృత్రిమ తీపి పదార్థాలు కూడా అందరికీ పడకపోవచ్చు. కొంతమందిలో వీటిని తీసుకోవడం ద్వారా కడుపు బ్బరం, జీర్ణ సంబంధిత సమస్య లు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వీలైనంతవరకు వీటికి దూరంగా ఉండడమే మంచిదంటున్నారు.

**క్యాలరీల విషయంలో...** కృత్రిమ తీపి పదార్థాల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కొన్ని పదార్థాల్లో అయితే అసలు క్యాలరీలే ఉండవు. అందుకే కొంతమంది తమ ఫిట్‌నెస్ కాపాడుకోవడానికి, బరువు తగ్గడానికి ప్రయత్నించే వారు కూడా కృత్రిమ తీపి పదార్థాలను తమ ఆహారంలో భాగం చేసుకుంటారు. అయితే ఆరోగ్యకరమైన బరువు ఉండాలంటే శరీరానికి అవసరమైన నిర్ణీత క్యాలరీల విషయంలో రాజీ పడకూడదంటున్నారు నిపుణులు.

సహజసిద్ధమైనవే... కృత్రిమ తీపి పదార్థాలు సహజ సిద్ధంగా లభించే పదార్థాలను ఎప్పటికీ భర్తీ చేయలేవు. కాబట్టి తక్కువ క్యాలరీలు ఉన్న తీపి పదార్థాల కోసం సహజంగా లభించే పదార్థాలను ఉపయోగించడమే మంచిదంటూన్నారు నిపుణులు. వీటిని తీసుకోవడం వల్ల కేవలం రుచి మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందే అవకాశం ఉంటుంది. నిపుణులను సంప్రదించాలి..





అలాగే మధుమేహ రోగుల కృత్రిమ తీపి పదార్థాలను వాడే విషయంలో సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది. నీటి మోతాదు తగ్గకుండా.. మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ తగినన్ని నీళ్లు తీసుకోవడం తప్పనిసరి. అయితే కొంతమంది కృత్రిమ తీపి పదార్థాలు ఉన్న పానీయాలు తీసుకున్నప్పుడు నీళ్లు తాగరు. కానీ, ఇలాంటప్పుడు కూడా నీళ్లు తాగాలంటూన్నరు నిపుణులు. నీళ్లు శరీరంలోని మలినాలను తొలగించి డీ హైడ్రేషన్‌కు గురి కాకుండా కాపాడతాయి. అయితే ఇంతకుముందు చెప్పుకున్నట్లు కృత్రిమ తీపి పదార్థాలు ఉండే పానీయాలు, పదార్థాలకు సాధ్యమైనంతవరకు దూరంగా ఉండడమే మంచిదంటూన్నరు నిపుణులు. □

# పిల్లలు బొమ్మలు వేస్తున్నారా!



అక్షరాలు రాకపోయినా పిల్లలు బొమ్మలు గీయడం, రంగులు వేయడం వంటివి ఎంచక్కా చేసేస్తారు. ప్రీస్కూల్లోనే వీళ్లకి ఇవి పరిచయం అవుతున్నాయి. అంటే పెన్సిల్ ఎంతముఖ్యమో రంగు పెన్సిళ్లే, క్రేయాన్లూ అంతే అవసరమనేగా! మనమేమో. అరెరే ఎంత చక్కగా బొమ్మలు గీస్తున్నారో, ఎంత ముచ్చటగా రంగుల ద్దుతున్నారో' అని పెద్ద పెద్ద కలరింగ్ బాక్సులు కొని తెచ్చేస్తాం. వాళ్లేమో అన్నింటినీ కలగాపులగం చేస్తారు. అంతటితో ఆగుతారా? ఎంత ఖర్చు పెట్టి కొన్నవైనా వాళ్లకి కొద్దిరోజుల్లోనే బోర్ కొట్టే స్తాయి. వాటిని విరిచేయ డం, పడేయడం సరేసరి. ఇక్కడ రంగు లేకపోయినా మళ్లీ బాక్సు అంతా కొనాల్సిందే ఆ పాత వాటిని వేయడానికి మళ్లీ ఓ డబ్బా వెతకాలి. ఎందు కొచ్చిన శ్రమ ఇదంతా? పైగా డబ్బులూ వృథా వీటన్నింటికీ 'మినీ'నే ఉపాయం. ఏం లేదండీ..కలర్ పెన్సిళ్లు, క్రేయాన్స్ చిట్టి సైజుల్లో దొరుకుతాయి. వాటిని తెచ్చేయండి. ఇవైతే చక్కగా డబ్బాల్లోనూ వస్తాయి. పనయ్యాక వాళ్లే దానిలో సర్దుకుంటారు. ఖర్చూ తక్కువే కాబట్టి, పోగొట్టినా, బోర్ కొట్టాయన్నా కొనడానికి మనకీ ఇబ్బంది అనిపించదు ఏమంటారు?



# ఉప్పు ఏది వాడుతున్నారు?

ఎంత గొప్ప వంట చేసినా చిటికెడు ఉప్పు వేయకపోతే దాన్ని రుచి చూడలేం. అయితే, మనం ఒకప్పుడు కల్లుప్పునీ, ఈ మధ్యకాలంలో అయొడైజ్డ్ సాల్ట్‌నీ ఎక్కువ వాడుతున్నాం. కానీ, ఇందులోనూ బోలెడు రకాలున్నాయని తెలుసా?

**రాతి ఉప్పు:** హిమాలయన్ పిక్ సాల్ట్.. లేత గులాబీ రంగులో కనిపించే ఇందులో ఐరన్ ఆక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. అందుకే దీనికా ఛాయ వచ్చింది. సాధారణ ఉప్పులో కంటే ఇందులో సోడియం తక్కువ. ఉప్పు తక్కువ వాడాలనుకునేవారు దీన్ని ఎంచుకుంటే మంచిది. సూపులు, సలాడ్లలో ఎక్కువగా వినియోగిస్తారు.



**కోషెర్ సాల్ట్ :** ముతకగా ఉండే ఈ ఉప్పుతో ఆహార పదార్థాలు నిల్వ చేస్తారు. కాక్‌టెయిల్ గ్లాసుల చుట్టూ పూయడానికీ వాడతారు. వేపుళ్లూ, గ్రిల్ వంటకా లకు ముందు చికెన్, కూరగాయలు వంటివాటిని మారినేట్ చేసేందుకూ దీన్ని ఎక్కువగా వినియోగిస్తారు.

**సెల్టిక్ సాల్ట్ :** లేత బూడిద రంగులో ఉండే ఈ ఉప్పులో తేమ ఎక్కువ. సాధారణ ఉప్పుతో పోల్చితే దీనిలో ఖనిజాల గాఢత సోడియం పాళ్లు తక్కువే. రుచినీ పెంచుతుంది. నల్లఉప్పు: దీనిలో ఇనుము, ఇతర ఖనిజాలు ఉండటం వల్ల దీనికా పేరు వచ్చింది. చాట్, పానీపూరి పదార్థాలతయారీలో ఎక్కువగా వాడతారు. సీ సాల్ట్ : ఇందులో ఖనిజాల మోతాదు ఎక్కువ. దీన్ని సాస్‌లు, మసాలా, గ్రేవీ కూరల్లో ఎక్కువగా వాడతారు. టాపింగ్, డ్రెస్సింగ్‌ల్లోనూ వినియోగిస్తారు. □

# టి 20 సిరీస్ న్యూజిలాండ్ కైవసం



**ఢిల్లీ:** శ్రీలంకతో జరిగిన రెండో టీ20 సరీస్‌ను ఆతిథ్య న్యూజిలాండ్ 2-0తో కైవసం చేసుకుంది. మౌఇంట్ మాంగనూయే వేదికగా సోమవారం జరిగిన రెండో టీ20లో శ్రీలంకపై 45 పరుగుల తేడాతో న్యూజిలాండ్ గెలుపొందింది. ఫలితంగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను కివీస్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో దక్కించుకుంద. మ్యాచ్ ఆరంభంలో టాస్ గెలిచిన శ్రీలంక న్యూజిలాండ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. టిమ్ రాబిన్సన్ (41), మార్క్ చాప్మన్ (42), మిచెల్ హే(41 నాటౌట్) ఓ మోస్తరు స్కోర్లు చేయడంతో న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో రచిన్ రవీంద్ర 1, గ్లెన్ ఫిలిప్స్ 23, డారిల్ మిచెల్ 18 పరుగులు చేసి ఔటయ్యారు. ఆఖర్లో మిచెల్ హే మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో న్యూజిలాండ్ గౌరవప్రదమైన స్కోర్ చేసింది. లంక బౌలర్లలో వనిందు హసరంగ 2 వికెట్లు పడగొట్టగా, నువాన్ తుషార, మతీశ పతిరణ తలో వికెట్ దక్కించుకున్నారు. 187 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంక 19.1 ఓవర్లలో 141 పరుగులకు ఆలౌటైంది. జేకబ్ డఫీ (4-0-15-4) 4 వికెట్లు తీసి లంక పతనాన్ని శాశించాడు. మ్యాట్ హెన్రీ, మిచెల్ సాంట్నర్ తలో 2, మైఖేల్ బ్రేస్ వెల్, జకరీఫోల్క్స్ చెరో వికెట్ దక్కించుకున్నారు. లంక ఇన్నింగ్స్‌లో కుసాల్ పెరీరా (48) టాప్ స్కోరర్గా నిలువగా, పథుమ్ నిస్సంక (37), చరిత్ అసలంక (20), కుసాల్ మెండిస్ (10) రెండంకెల స్కోర్లు చేశారు. కమిందు మెండిస్ (7), అవిష్క ఫెర్నాండో (5), వనిందు హసరంగ (1), మహీశ్ తీక్షణ (0), బినుర ఫెర్నాండో(3), మతీశ పతిరణ (0) విఫలమయ్యారు. ఇరు జట్ల మధ్య నామమాత్రపు మూడో టీ20 నెల్సన్ వేదికగా వచ్చే ఏడాది జనవరి2న జరుగనుంది.

# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో.. ఫైనల్‌కు దక్షిణాఫ్రికా



**ఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మూడవ ఎడిషన్ ఫైనల్ రేసు ఉత్కంఠగా సాగింది. దక్షిణాఫ్రికా 2 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించింది. తేడాతో విజయం సాధించి తొలిసారి టైటిల్ మ్యాచ్‌కు టిక్కెట్‌ను బుక్ చేసుకుంది. సెంచూరియన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లోనాలుగో రోజు, కగిసో రబడ, మార్కో జాన్సన్ 9వ వికెట్‌కుఅజేయంగా 51 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో దక్షిణాఫ్రికా ఓడిపోయే మ్యాచ్‌లో విజయం సాధించింది. గెలిచిన మ్యాచ్‌లో ఓడిపోయిన పాకిస్థాన్ సిరీస్‌ను కోల్పోయింది. ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో కగిసో రబడ, మార్కో జాన్సన్‌ల అద్భుత భాగస్వామ్యం దక్షిణాఫ్రికాకు విజయాన్ని అందించింది. ఈ విజయంతో ఆఫ్రికా జట్టు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో చోటు దక్కించుకుంది. ఈ ఫైనల్ టిక్కెట్ కోసం మూడు జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. తాజాగా దక్షిణాఫ్రికా జట్టు ఫైనల్ రేసులో దూసుకెళ్లింది. థెంబా బావుమా నేతృత్వంలోని జట్టు పాకిస్థాన్‌పై సాగిన మ్యాచ్‌లో కేవలం 2 వికెట్ల తేడాతో ఓడించి అనూహ్యంగా ఫైనల్స్‌లో ప్రవేశించింది. కాగా రెండు జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో ఒకే ఒక్క మ్యాచ్ గెలిచినా, ఆఫ్రికా జట్టు డబ్ల్యూటిసి ఫైనల్స్‌కు చేరుతుంది. అందుకు తగ్గట్టు గానేతొలిటెస్టు మ్యాచ్‌లో పాక్‌ను ఓడించిన దక్షిణాఫ్రికా జట్టు ఫైనల్స్‌కు చేరుకోవడంలో సఫలమైంది. రెండో ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్‌ను 237 పరుగులకు ఆలౌట్ చేసిన దక్షిణాఫ్రికాకు 148 పరుగుల విజయ లక్ష్యం ఉంది. దక్షిణాఫ్రికా సులభంగా గెలుస్తుందని అందరూ భావించారు. కానీ పాకిస్థాన్ పేసర్లు అబ్బాస్, ఖుర్రం షాజాద్ 19 పరుగులకే 3 వికెట్లు పడగొట్టి ఆఫ్రికాకు ఆరంభంలోనే షాక్ ఇచ్చారు. నాలుగో రోజు ఈ జోడీ 27 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. అబ్బాస్ ధాటికి దక్షిణాఫ్రికా తర్వాతి 11 బంతుల్లో 3 వికెట్లు కోల్పోయింది. వరుస బంతుల్లో డేవిడ్ బెడింగ్‌హామ్, కార్బిన్ బోష్‌లను అవుట్ చేయడం ద్వారా అబ్బాస్ మొదటిసారిగా ఒక టెస్టులో 6 వికెట్లు తీశాడు. దీంతో దక్షిణాఫ్రికా కేవలం 99 పరుగులకే 8 వికెట్లు కోల్పోయింది. ఇక్కడి నుంచి మార్కో జాన్సన్‌కగిసో రబడ చిరస్మరణీయ భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు చారిత్రాత్మక విజయాన్ని అందించారు.





# ప్రో కబడ్డీ ఛాంపియన్ హర్యానా

**ఢిల్లీ:** ప్రో కబడ్డీ లీగ్ (పికెఎల్)-2024, సీజన్ 11 ఫైనల్‌లో తొలి టైటిల్‌ను హర్యానా గెలుకుంది. ఫైనల్‌లో 32-23 తేడాతో హరియాణా స్టీలర్స్ పట్నా పైరేట్స్‌ను ఓడించి టైటిల్‌ను గెలుచుకుంది. హర్యానా రైడర్స్ ను కట్టడి చేయడంలో పాట్నా పైరేట్స్ విఫలమైంది. మొదటినుంచి వాళ్ల ఎత్తులకు పై ఎత్తులు వెయ్యలేకపోయింది. అంతకు ముందు హర్యానా స్టీలర్స్ 28-25తో యుపీ యోధాస్‌పై గెలిచి ఫైనల్‌కు అర్హత సాధించగా, పాట్నా పైరేట్స్ 28-32 తేడాతో దబాంగ్ ఢిల్లీ కెసిని ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. ప్రో కబడ్డీ చివరి సీజన్‌లో హర్యానా స్టీలర్స్ ఫైనల్‌కు అర్హత సాధించింది 28-25తో పుణెరి పల్టాన్‌తో ఓడిపోయి టైటిల్‌ను గెలుచుకోవడంలో విఫలమైంది. కేవలం మూడు పాయింట్ల తేడాతో ఫైనల్ మ్యాచ్లో ఓడిపోయి టైటిల్ మిస్ చేసుకుని హర్యానా. కానీ ఇప్పుడు గతంలో చేసిన తప్పిదాలు రిపీట్ కాకుండా జాగ్రత్తపడ్డ హర్యానా ఈ సారి పాట్నాను చిత్తు చేసింది. సమ్మిట్ క్లాష్‌లో రైడర్ శివమ్ తొమ్మిది పాయింట్లు సాధించడంతో ప్రో కబడ్డీ లీగ్ 11 ఎడిషన్ గ్రాండ్ ఫినాలేలో హర్యానా విజయం కైవసం చేసుకుంది. ఆజట్టులో శివమ్ 9పాయింట్లు, మహ్మద్ రెజా7 పాయింట్లు, వినయ్ 6 పాయింట్లతో పాయింట్లు సాధించి దుమ్ము లేపారు. మూడుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన పాట్నా పైరేట్స్ ఈ టోర్నీలో నాలుగో టైటిల్‌ను గెలుచుకోలేకపోవడం విశేషం. ఈసారి గెలిచి నాలుగవ టైటిల్ ఎగరేసుకుపోవాలని చివరి వరకు ప్రయత్నం చేసింది పాట్నా. కానీ వాళ్ళ ప్లాన్ ఎక్కడ కూడా వర్క్ అవుట్ కాలేదు. గత సీజన్లో రన్నరప్‌గా నిలిచిన హర్యానా స్టీలర్స్ ఈసారి కప్ గెలవడం గమనార్హం. ఈ ఫైనల్స్‌లో శివం పటారెతో పాటు మహమ్మద్ రేజా సాధులు, వినయ్ అద్భుతంగా తమ ఆట తీరును కనబరిచారు. ఈ నేపథ్యంలోనే మొదటిసారి హర్యానా ప్రో కబడ్డీ టైటిల్ గెలుచుకోవడం జరిగింది.

# భారత్ 155 పరుగులకే ఆలౌట్

## ఆస్ట్రేలియాదే నాలుగో టెస్ట్

### ఆఖరి టెస్టు 3 నుండి సిడ్నీలో





**ఢిల్లీ:** వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరేందుకు అత్యంత కీలకమైన బోర్డర్ గావస్కర్ ట్రోఫీ బాక్సింగ్ డే నాలుగో టెస్టులో టీమిండియా ఘోర పరాజయం పాలైంది. నాల్గవ రోజు టీమిండియాను ఫాలో అన్ ప్రమాదం నుండి కాపాడడనే అందరి ప్రశంసలు పొందిన తెలుగు ప్లేయర్ నితీశ్ కుమార్‌రెడ్డి ఐదో రోజు ఘోరంగా విఫలమయ్యాడు. మెల్‌బోర్న్ టెస్టులో చివరి రోజైన సోమవారం 340 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా చివరకు 155 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది. ఆఖరి వరకు డ్రా కోసం భారత్ ప్రయత్నించినప్పటికి, ఆసీస్ బౌలర్లు అద్భుతంగా రాణించడంతో ఓటమి చవిచూడక తప్పలేదు. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియా 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. లక్ష్య చేధనలో ఆరంభంలోనే టీమిండియా బ్యాటర్లకు ఆస్ట్రేలియా బౌలర్లు బిగ్ షాకిచ్చారు. ఆసీస్ బౌలర్ల వ్యూహంతో 33 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి టీమిండియా కష్టాల్లో పడింది. ఈ సమయంలో యశస్వీ జైశ్వాల్, రిషబ్ పంత్ అద్భుతమైన ఇన్నింగ్సు ఆడారు. వీరిద్దరూ ఆసీస్ బౌలర్లను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ క్రీజులో నిలబడ్డారు. తొలి సెషన్‌లో 3 వికెట్లు కోల్పోయిన భారత్, రెండో సెషన్‌లో మాత్రం జైస్వాల్, పంత్ విరోచిత పోరాటంవల్ల ఒక్క వికెట్ కూడా కోల్పోలేదు. కానీ మూడో సెషన్లో మాత్రం ఆసీస్ బౌలర్లు తిరిగి పంజా విసిరారు. అప్పటి వరకు కుదురుగా ఆడిన పంత్, ఆసీస్ పార్ట్‌టైమ్ బౌలర్ ట్రావిస్ హెడ్ బౌలింగ్‌లో భారీషాట్‌కు ప్రయత్నించి తన వికెట్‌ను కోల్పోయాడు. ఆ తర్వాత నుండి భారత వికెట్ల పతనం మొదలైంది. జడేజా, నితీశ్‌రెడ్డి వచ్చిన వారు వచ్చినట్లు గానే పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఓ వైపు వికెట్లు పడతున్నప్పటికి జైశ్వాల్ తన విరోచిత ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. వాషింగ్టన్ సుందర్‌తో కలిసి మ్యాచ్‌ను డ్రాగా ముగించేందుకు ప్రయత్నించాడు. కానీ వివాదస్పద రీతిలో జైశ్వాల్ ఔట్ అవ్వాల్సి వచ్చింది. దీంతో భారత్ ఓటమి లాంఛనమైంది. భారత బ్యాటర్లలో జైశ్వాల్ 208 బంతుల్లో 84 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా, 104 బంతుల్లో 30 పరుగులు చేసి రిషబ్ పంత్ పర్వాలేదనిపించాడు. మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. కెప్టెన్ రోహిత్ శర్మ 9 పరుగులు, విరాట్ కోహ్లీ 5 పరుగులు, రవీంద్ర జడేజా 2 పరుగులు, నితీష్ కుమార్‌రెడ్డి 1 పరుగు, వాసింగ్టన్ సుందర్ 5 పరుగులు, ఆకాశ్ దీప్ 7 పరుగులు చేసి సింగిల్ డిజిట్‌కే పరిమితం కాగా, కెఎల్ రాహుల్, జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లు ఒక్క పరుగు కూడా చేయకుండా ఔటయ్యారు. ఇక ఆసీస్ బౌలర్లలో స్కాట్ బోలాండ్ 3 వికెట్లు, కమ్మిన్స్ 3 వికెట్లు పడగొట్టగా, స్టార్క్, హెడ్ చెరో వికెట్ సాధించారు. కాగా అంతకు ముందు ఆస్ట్రేలియా తమ రెండో ఇన్నింగ్స్‌లో 234 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్‌లో లభించిన ఆధిక్యాన్ని జోడించి భారత్ ముందు 340 పరుగుల టార్గెట్‌ను కంగారులు ఉంచారు. ఆ లక్ష్యాన్ని చేధించడంలో భారత్ చతికలపడింది. ఇక ఇరు జట్ల మధ్య ఆఖరి టెస్టు జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా వేదికగా ప్రారంభం కానుంది.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు..

# భారత్‌కు ఒక్కటే దారి

### ఆఖరి సిడ్నీ టెస్ట్‌లో కచ్చితంగా గెలవాలి

**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగిన పోరులో ఓటమి పాలు కావడంతోవరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు చేరే విషయంలో టీమిండియా అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఆస్ట్రేలియాకు తాజా విజయంతో ఫైనల్ చేరే అవకాశాలు మరింత మెరుగయ్యాయి. ప్రస్తుతం ఆసీస్ 61.46 పాయింట్ పర్సెంటేజీతో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇక డబ్ల్యూటీసీ ఈ సైకిల్‌లో భారత్ ఆడాల్సింది ఇంకో మ్యాచ్ మాత్రమే మిగిలి ఉంది. టీమ్‌ఇండియా ప్రస్తుతం 52.78 శాతంతో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇక ఈ సిరీస్‌లో ఆఖరి టెస్టులో గెలిచినా, టీమ్‌ఇండియా ఫైనల్‌కు చేరాలంటే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాలి. కొత్త సంవత్సరంలో ఆస్ట్రేలియా శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనలో శ్రీలంకతో ఆసీస్ రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా 0



-2 తో ఓడితే, భారత్‌కు డబ్ల్యూటీసీ ఫైన్స్‌కు వెళ్లేందుకు ఛాన్స్ ఉంటుంది. అప్పుడు భారత్ ఖాతాలో 55.26 పర్సెంటేజీ ఉంటుంది. ఆస్ట్రేలియా 53.51 శాతానికి పడిపోతుంది. అలాగే శ్రీలంక 53.85 శాతం వద్దే నిలిచిపోతుంది. అయితే ఆస్ట్రేలియాపై భారత్ ఆఖరి టెస్టులో గెలిస్తేనే ఈ సమీకరణాలు ముందుకొస్తాయి. ఒకవేళ శ్రీలంకతో టెస్టు సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు డ్రా అయితే, అప్పుడు మెరుగైన స్థానంలో ఉన్న జట్టు టాప్ 2 లోకి చేరుతుంది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో చివరి టెస్టులో భారత్ కచ్చితంగా గెలవడంతో పాటు, శ్రీలంకతో సిరీస్‌లో ఆస్ట్రేలియా ఒక్క మ్యాచ్‌లో విజయం సాధించినా, టీమ్‌ఇండియా అవకాశాలు గల్లంతే. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో చివరి టెస్టులో భారత్ ఓడినా, మ్యాచ్‌ను డ్రా గా ముగించినా అధికారికంగా ఫైనల్ రేసు నుంచి టీమ్‌ఇండియా నిష్క్రమిస్తుంది. డబ్ల్యూటీసీ-2023-25 ఫైనల్ బెర్త్‌ను ఇప్పటికే దక్షిణాఫ్రికా ఖరారు చేసుకుంది. మరో బెర్త్ కోసం ఆస్ట్రేలియా, భారతన మధ్య పోటీ నెలకొంది.

# సెనోర్స్ ఫార్మాస్యూటికల్స్ లిస్టింగ్ ఓకే

**ముంబై, డిసెంబరు 30:** 2024 ముగియటానికి ఇంకా ఒక్క రోజు మాత్రమే సమయం ఉంది. అయితే ఇప్పటికి దలాల్ స్ట్రీట్ నష్టాలను అస్సలు లెక్కచేయకుండా ఐపీవోలు వరుసగా వస్తూ రద్దీని పెంచే స్తున్నాయి. ఈ క్రమంలో చాలా ఐపీవోలు మొదటి రోజే తమ పెట్టుబడి దారులకు ఊహించని లాభాలను తెచ్చిపెడుతూ బెట్టింగ్ వేసి వారి భవితవ్యాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయి. సెనోర్స్ ఫార్మా స్యూటికల్స్ కంపెనీ ఐపీవో మెయిన్ కేటగిరీలోవచ్చిన కంపెనీ ఐపీవో సోమవారం ఎన్ఎస్ఈ, బీఎస్ఈలలో ఏకకాలంలో అడుగు పెట్టింది. ఈ క్రమంలో కంపెనీ తన ఇన్వెస్టర్లకు అడుగుపెడటంతోనే భారీ లాభాలను తెచ్చి పెట్టింది. ఈ క్రమంలో షేర్లు బీఎస్ఈలో ఒక్కోటి 52 శాతం ప్రీమియం ధర రూ.593.70 వద్ద జాబితా చేయబడ్డాయి. ఇదే క్రమంలో ఎన్ఎస్ఈలో స్టాక్ 53 శాతం ప్రీమియం ధర రూ.600 వద్ద గ్రాండ్ లిస్టింగ్ నమోదు చేసింది. అయితే లిస్టింగ్ తర్వాత కొద్ది నిమిషాల్లోనే స్టాక్ ఎన్ఎస్ఈలో 1.08శాతం క్షీణతను చూడగా, బీఎస్ఈలో 3 శాతానికిపైగా పతనమైంది. ప్రధానంగా ఇన్వెస్టర్లు లాభాలస్వీకరణకు మొగ్గుచూపటమే దీనికి కారణంగా తెలుస్తోంది. సెనోర్స్ ఫార్మా కంపెనీ ఐపీవో మెయిన్ కేటగిరీలో వస్తున్న ఐపీవోషేర్లు ఏకకాలంలో ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో లిస్టింగ్ కానున్నాయి. కంపెనీ తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.582.11 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. ఇందులో రూ.500 కోట్లకు ఫ్రెష్ ఈక్విటీ షేర్లను ఇష్యూ చేస్తుండగా.. మిగిలిన రూ.82.11 కోట్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో సమీకరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఐపీవో బెట్టింగ్ వేయాలనుకునే ఇన్వెస్టర్ల కోసం డిసెంబర్ 20 నుంచి డిసెంబర్ 24 వరకు అందుబాటులో ఉందని కంపెనీ వెల్లడించింది. ఐపీవో కోసం తమ ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.372 నుంచి రూ.391గా నిర్ణయించింది. కంపెనీ తన లాట్ పరిమాణాన్ని 38 షేర్లుగా నిర్ణయించింది. ఎవరైనా ఇన్వెస్టర్ కంపెనీ ఐపీవోలో లాట్ కొనుగోలు చేయటం కోసం ప్రస్తుతం రూ.14,858 వెచ్చించాల్సి ఉంటుందని కంపెనీ వెల్లడించింది. కంపెనీ ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.260.63 కోట్లను సమీకరించింది. బిడ్డింగ్ చివరి రోజున కంపెనీ ఐపీవో 93.69 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. అందుబాటులో ఉన్న ఎన్ఎస్ఈ డేటా ప్రకారం, ఐపీవోలో విక్రయానికి 85,34,681 షేర్లను అందుబాటులో ఉంచగా మొత్తం 79,95,96,646 షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి.

# వచ్చే యేడాది బిగ్ ఐపిఒల సందడి


**ముంబై, డిసెంబరు 30:** స్టాక్ మార్కెట్లో ఈ యేడాది అనేక పబ్లిక్‌ఇష్యూలు సందడి చేశాయి. యేడాది మొదలుకొని.. క్యాలెండర్ సంవత్సరం చివరి వారం వరకు చిన్నా, పెద్దా ఐపీఓలు వస్తూనే ఉన్నాయి. ఇలా ఐపీఓల ద్వారా కంపెనీలు సమీకరించిన మొత్తం రూ.1.62 లక్షల కోట్ల పైనే. వీటికి క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్స్, రైట్స్ ఇష్యూలు అదనం. ఇవన్నీ కలుపుకొంటే ఈ ఏడాది ఈక్విటీ మార్కెట్ల నుంచి కంపెనీలు సమీకరించిన మొత్తం అక్షరాల రూ.3 లక్షల కోట్లు దాటింది. ఈ ఒరవడి వచ్చేయేడాదీ కొనసాగొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. పేరు మోసిన కంపెనీలు ఈజాబితాలో ఉన్నాయి. 2024లో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్, స్విగ్గీ, ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ, ఓలా





ఎలక్ట్రిక్ కంపెనీని మార్కెట్ నుంచి నిధులు సమీకరించాయి. దాదాపు 90కంపెనీలు పబ్లిక్‌ఇష్యూకు వచ్చాయి. ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ హ్యుందాయ్ మోటార్స్ రూ.27,870 కోట్ల ఐపీఓ ఈ యేడాది అతి పెద్ద పబ్లిక్ ఇష్యూగా నిలిచింది. 2022లో వచ్చిన ఎల్సీ ఐపీఓను (రూ.20,557 కోట్లు) దాటి పెద్ద ఐపీఓ రికార్డును నెలకొల్పింది. వచ్చే యేడాది ఈ రికార్డ్ చేసే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 205లో పేరు మోసిన కంపెనీలు ఐపీఓకు రానున్నాయి. అందులో దక్షిణకొరియాకు చెందిన ఎలక్ట్రానిక్స్ ఇండియా విభాగం ఒకటి, 15బిలియన్‌డాలర్ల మార్కెట్ విల్లుతో ఐపిఓకు రానున్నట్లు సమాచారం. ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ సైతం వచ్చేఏడాది ఐపీఓకు వచ్చే అనుణం. ఇందులో భాగంగా తన హోల్డింగ్ కంపెనీని సింగపూర్ నుంచి భారత్‌కు తరలించేందుకు ఏర్పాట్లు ప్రారంభించింది. ఇప్పటికే లిస్టయిన హెచ్ఐఎఫ్సీ బ్యాంక్, హీరో మోటోకార్ప్, రిలయన్స్, టాటా మోటార్స్,మణుప్పురం జెడ్‌ఫైనాన్స్, ముత్తూట్ ఫైనాన్స్, బ్రిగేడ్ ఎంటర్ ప్రైస్,కెనరాబ్యాంక్, గ్రీన్స్‌కాటన్‌కు చెందిన అనుబంధ సంస్థలు 2025లో ఐపీఓకు రానున్నాయి. గ్రీన్స్‌కాటన్‌కంపెనీ తన ఎలక్ట్రిక్‌వాహన విభాగం గ్రీవ్స్‌ఎలక్ట్రిక్‌మొబిలిటీని ఐపీఓకు తీసుకొచ్చేందుకు బోర్డు ఆమోదం ప్రకటించింది. తన ఎన్బీఎఫ్సీ విభాగం హెచ్‌బీ ఫైనాన్షియల్ సర్వీసెన్స్‌ను జాబితా బోర్డు ఓకే చెప్పింది.

# విల్మర్‌తో జాయింట్ వెంచర్‌కు అదానీ గుడ్‌బై





**ముంబై, డిసెంబరు 30:** సింగపూర్‌కు చెందిన విల్మర్ ఇంటర్నేషనల్ భాగస్వామ్యంతో ఏర్పాటుచేసిన జైంట్ వెంచర్ అదానీ విల్మర్ లిమిటెడ్ నుంచి అదానీ గ్రూప్ నిష్క్రమించనుంది. ఈ మేరకు కంపెనీలో తమ పూర్తి వాటాలను విక్రయించిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ సోమవారం ఓ ప్రకటనలో నమోదు చేసింది. అదానీవిల్మర్ లిమిటెడ్‌లోని మీకున్న వాటాలో 31.06 శాతం విల్మర్ ఇంటర్నేషనల్‌కు విక్రయించిన కంపెనీ విడుదల చేసింది. మిగిలిన 13 శాతం వాటాను కనీస పబ్లిక్ షేర్ హోల్డింగ్ అవసరాల కోసం బహిరంగ మార్కెట్ అమ్మాలని నిర్ణయించింది. అయితే, ఎంత ధరకు వీటిని విక్రయిస్తారన్న విషయాన్ని కంపెనీ వెల్లడించలేదు. కానీ, ఈ సెల్ విలువ 2 బిలియన్ డాలర్లుగా ఉండొచ్చని అంచనాలు వెలువడుతున్నాయి. 2025మార్చి 31కి ముందే ఈ విక్రయం పూర్తి కాబోలు అదానీ విల్మర్ లిమిటెడ్ నుంచి బయటకు వస్తున్నట్లు అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ విడుదల చేసింది. ఆ జాయింట్ వెంచర్ నుంచి తాము నామినేట్ చేసిన డైరెక్టర్లు కూడా పదవి నుంచి వైదొలగడానికి అవకాశం కల్పించారు. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న విల్మర్ ఇంటర్నేషనల్‌తో కలిసి అదానీ గ్రూప్ అదానీ విల్మర్ లిమిటెడ్ పేరుతో జైంట్ వెంచర్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. దీంట్లో ఇరు సంస్థలకు 43.97శాతం వాటాలు ఉన్నాయి. వీటి విక్రయం కోసం దాదాపు ఏడాదికి పైగా చర్చలు జరిపినట్లు సమాచారం. పోరుల నుంచి ఇంధనం వరకు కీలక రంగాల్లో విస్తరించిన అదానీగ్రూప్, ఇకపై ఎఫ్ఎంసిజినుంచి వైదొలిగి కేవలం ఇన్‌ఫ్రా వంటి రంగాలపై దృష్టికేంద్రీకరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 30:** స్టాక్ మార్కెట్ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాన్ని నష్టాలతో ప్రారంభించాయి.అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాల నేపథ్యంలో బ్యాకింగ్, షేర్లు అమ్మకాలు ఒత్తిడికి గురవుతున్నాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ ఓ దశలో 78,077,13 పాయింట్ల వద్ద కనిష్టాన్ని తాకిన సూచి, చివరికి 450.94 పాయింట్ల నష్టంతో 78,248.13 వద్ద ముగిసింది. నిఫ్టీ 168.50పాయింట్ల నష్టంతో 23,664.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 4 పైసలు క్షీణించి 85.52గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు నష్టపోయాయి. జొమాటో, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్యారెల్ 73.98 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2625 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.





# నిరాశపరచిన కరోరా ఇండియా

**ముంబై, డిసెంబరు 30:** కరారో ఇండియా కంపెనీ మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపీవో షేర్లు ఎన్ఎస్ఈలో ఇష్యూ ధర కంటే 7.52 శాతం తక్కువగా రూ.651 వద్ద మార్కెట్లో జాబితా అయ్యాయి. ఇదే క్రమంలో బీఎస్ఈలో కంపెనీ షేర్లు సోమవారం 6.25 శాతం తగ్గుదలతో రూ.660 వద్ద అరంగేట్రం చేశాయి. అయితే లిస్టింగ్ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు కంపెనీ షేర్లు ఒక్కోటి ఎన్ఎస్ఈలో రూ.645 వద్ద తమ ప్రయాణాన్ని కొనసాగించాయి. దీంతో కంపెనీ ఐపీవోపై బెట్టింగ్ వేసిన పెట్టుబడిదారులు బోరున ఏడుస్తున్నారు. మెయిన్ కేటగిరీలో వచ్చిన కరారో ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.1250 కోట్లను సమీకరించే లక్ష్యంతో వచ్చింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో వచ్చిన ఐపీవో ఇందుకోసం ఇన్వెస్టర్లకు 1.78 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచిన సంగతి తెలిసిందే. ఐపీవో ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్లకు డిసెంబర్ 20 నుంచి డిసెంబర్ 24 వరకు అందుబాటులో ఉంచబడింది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.668 రూ.704గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 21 షేర్లుగా ఉంచటంతో రిటైల్ ఇన్వెస్టర్లు ఇందులో పాల్గొనటం కోసం కనీసం రూ.14,784 వెచ్చించాల్సి వచ్చింది. రిటైల్ ఇన్వెస్టర్ల కేటగిరీ 71, నాన్‌ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 60, క్వాలిఫైడ్ ఇన్వెస్టర్ల విభాగం 2.2 రెట్లు సబ్‌స్క్రిప్షన్ నమోదు చేసింది. కంపెనీ ఆర్థిక పరిస్థితి? గత కొన్నేళ్లుగా కరారో ఇండియా పర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉంది. 2024 ఆర్థిక సంవత్సరంలో కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం 4.44 శాతం పెరిగి రూ.1,770.45 కోట్లకు చేరుకుంది. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం రూ.1,695.12 కోట్లుగా ఉంది. కంపెనీ నికర లాభం 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.48.46 కోట్ల నుండి 202324 ఆర్థిక సంవత్సరంలో రూ.62.56 కోట్లకు పెరిగింది. కంపెనీ వ్యాపారం.. 1997లో స్థాపించబడిన కరారో ఇండియా వాస్తవానికి కరారో ఎస్పీఏకి అనుబంధ సంస్థ. కరారో గ్రూప్‌లోని ఇతర సంస్థల నుండి లైసెన్స్ పొందిన ఐపీ హక్కులను ఉపయోగించి కంపెనీ తన కార్యకలాపాలను ప్రారంభించింది. ఒరిజినల్ ఎక్విప్మెంట్ తయారీదారుగా ఉన్న కంపెనీ కస్టమర్‌ల కోసం సంక్లిష్ట ఇంజినీరింగ్ ఉత్పత్తులు, పరిష్కారాల్లో ప్రత్యేకత కలిగి ఉంది.





# వాణిజ్యం

## బీమా క్లెయిమ్స్.. పరిష్కరించినవి 71శాతమే: ఐఆర్‌డిఎఐ

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** దేశంలో ఆరోగ్య బీమా పాలసీలు (ఆరోగ్య బీమా) విక్రయించే సంస్థలు 2023-24 ఆర్థిక సంవత్సరంలో విలువ పరంగా 71.3శాతం క్లెయిమ్‌లు మాత్రమే పరిష్కరించబడ్డాయి. మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.1.2 లక్షల కోట్ల విలువైన క్లెయిమ్‌లు ఫైల్ అయ్యాయని భారత బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ తన నివేదికలో విడుదల చేసింది. అందులో రూ.1.1 లక్షల కోట్లకు సమానమైన 3 కోట్ల కొత్త క్లెయిమ్‌లు కాగా, ముందు సంవత్సరాలకు



సంబంధించినవి రూ.6,290 కోట్లు ఉన్నాయి. మొత్తం క్లెయిముల్లో రూ.83,493 కోట్ల విలువైన 2.7కోట్ల క్లెయిమ్‌లను ఆయా బీమాసంస్థలు పరిష్కరించినట్లు ఐఆర్డీఏఐ వెల్లడించింది. సంఖ్యాపరంగా 82 శాతం పరిష్కారం కాగా, విలువపరంగా 71.3 శాతం మేర చెల్లింపులు జరిగినట్లు పాలసీ కాంట్రాక్ట్‌ని టర్మ్స్ అండ్ కండిషన్స్ పరిధిలోకి రాని కారణంగా రూ.15,100 కోట్ల విలువైన హెల్త్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను బీమా సంస్థలు నిలిపివేశాయి. మరో రూ.1093 కోట్ల విలువైన 3.6 లక్షల పాలసీలను తిరస్కరించారు. రూ.7,584 కోట్ల విలువైన (6.4 శాతం)క్లెయిమ్‌లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంల రూపంలో రూ.1.1లక్షల కోట్లను ప్రీమియం రూపంలో ఆయా బీమా కంపెనీలు వసూలు చేశాయని ప్రకటించింది. అత్యధికంగా రూ.40,993 కోట్లను ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు వసూలు చేయగా, ప్రైవేటు కంపెనీలు రూ.34,503 కోట్లు వసూలు చేశాయి. స్టాండ్లోన్ ఇన్సూరెన్స్ కంపెనీలు రూ.32,180 కోట్లు ప్రీమియం రూపంలో పొందాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో హెల్త్‌ఇన్సూరెన్స్‌కు సంబంధించి 34 వేల ఇన్సూరెన్స్ అంబుడ్స్‌మన్‌కు ఫిర్యాదులు వచ్చినట్లు ఐఆర్డీఏఐ నివేదిక.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.